23-11Pg1exHMNWJQEBPRCKL.qxd:23-11Pg1exHMNWJQEBPRCKL.qxd 1/1/02 7:24 AM Page 1

గత వారంరోజుల పొలిటికల్ న్యూస్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
23-11-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 295 పేజీలు: 14 వెల: 6.50

ట్రంప్ ఎలక్ట్రిక్ గిటార్ల వ్యాపారం! 5లో

ఎరువుల ఫ్యాక్టరీలో గ్యాస్ లీక్: ముగ్గురు మృతి

శుక్రవారం విజయవాడలో లబ్ధిదారుకు గ్యాస్ సిలెండరు అందిస్తున్న మంత్రి నాదెండ్ల, ఎంఎల్‌సి గద్దె రామ్మోహనరావు

3 వారాల్లో 50 లక్షల సిలిండర్లు పంపిణీ

మంత్రి నాదెండ్ల మనోహర్

విజయవాడ, నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి: దీపం2. పథకంపై లబ్ధిదారుల మనోగతాన్ని తెలుసుకుంటున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాలు, ఆహారం, వినియోగదారుల వ్యవహారాల శాఖమంత్రి నాదెండ్లమనోహర్ తెలిపారు. >>2

వెల్ది,హెల్ది,హ్యాపీ ఎపి

ఇక అదే మన నినాదం

ప్రధాని వికసిత్ భారత్ తరహాలో మనది '2047-స్వర్ణాంధ్ర'

వైఎస్సార్సీ హయాంలో రాష్ట్ర ప్రతిష్ట పూర్తిగా దెబ్బతింది: సిఎం చంద్రబాబు



విజయవాడ నవంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను బ్యాలెన్స్ చేస్తూ కార్యక్రమాలు చేపడుతున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారని రాష్ట్రాన్ని నిలబెట్టే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని చెప్పారు. భద్రత లేకుంటే రాష్ట్రంలో పెట్టుబడులకు ఎవరూ ముందుకు రారన్నారు. శాసనసభలో స్వర్ణాంధ్ర-2047 డ్యాక్యుమెంట్‌పై చర్చ సందర్భంగా సీఎం మాట్లాడారు. వెల్ది, హెల్ది, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ నినాదంతో దీన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వ అక్రమాలపై లోతుల్లోకి వెళ్లే కొద్దీ ఆశ్చర్యకర విషయాలు తెలుస్తున్నాయి. చరిత్రలో ఏ రాజకీయ నాయకుడూ ఇన్ని తప్పులు చేయరు. వ్యవస్థలు విధ్వంసమయ్యాయి. అధికార యంత్రాంగం మొత్తం నిర్వీర్యమైంది. అప్పులు పరాకాష్ఠకు చేరాయి. తప్పుడు ప్రచారాన్నే ఆధారంగా చేసుకుని పనిచేశారు. వాస్తవాలు చెప్పినా వాటిని పక్కన పెట్టి అసత్యాలను పదేపదే చెప్పి ప్రజలను మభ్యపెట్టాలని చూశారు. >>2

బస్తర్‌లో భారీ ఎన్‌కౌంటర్

ముగ్గురు మహిళలు సహా 10 మంది మావోయిస్టులు హతం

భారీగా ఆయుధాలు స్వాధీనం

చర్ల, ప్రభాతవార్త: గత ఏడాది కాలంగా బస్తర్ దండకారణ్యం రణరంగాన్ని తలపిస్తుంది. నిత్యం అటవి ప్రాంతంలో భద్రాతా బలగాలకు మావోయిస్టులకు తుపాకీ పొరు నడుస్తుంది. నువ్వా నేనా అని ఇరువురి మధ్య సాగుతున్న ఆధిపత్య పొరులో పచ్చిని చెట్లకు నెత్తుటి దారలు కారుతున్నాయి. పకృతి ఒడిలో కారుతున్న రక్తపు మరకలకు అడవి తల్లి ఘోషిస్తుంది. చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బస్తర్ దండకారణ్యంలో ఏడాది కాలంగా మావోయిస్టులకు భద్రతా బలగాలకు మధ్య సాగుతున్న పొరులో ఎందరో మావోయిస్టులు మృత్యువాత పడ్డారు. చత్తీస్‌గఢ్ దండకారణ్యాన్ని సెఫ్ జోన్ గా చేసుకొని సామాంతర పాలన సాగిస్తున్న మావోయిస్టు ఉద్యమానికి క్రమంగా బీటలు వారుతున్నాయి. కేంద్రంలో రాష్ట్రంలో అధికారం చేపట్టిన బిజేపి ప్రభుత్వం మావోయిస్టు ఉద్యమాన్ని అంతమొందించేందుకు కంకణం కట్టుకుంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా రెండేళ్లలో మావోయిస్టు ఉద్యమాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తామన్నారు. ఆపరేషన్ కాగార్ లో భాగంగా మావోయిస్టు ఉద్యమంపై ఉక్కుపాదం మోపుతుంది. వరస ఎన్ కౌంటర్లతో దండకారణ్యంలో దద్దరిల్లుతుంది. తాజా బీజాపూర్ జిల్లా కొంటా బెజ్జి పోలీస్ స్టేషన్ పరిధిలోని బందర్ పథర్ కుర్రాజ్ గూడ అటవి ప్రాంతంలో మావోయిస్టులు అలజడి ఉందని నిఘా వర్గాల సమాచారం మేరకు బస్తర్ ఐజి సుందర్ రాజ్ సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ అదేశాలతో డిఆర్జీ సిఆర్పీఎఫ్ బలగాలు సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ చేపటాయి. ఈ క్రమంలో మావోయిస్టు తారసపడటంతో ఇరువురి మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో పది మంది మావోయిస్టులు మృతిచెందారు. మృతిచెందిన వారిలో ముగ్గురు మహిళా మావోయిస్టులు ఉన్నారు. వీరందరూ కొంటా కిస్టారం ఏరియా కమిటీ కి చెందిన సభ్యులుగా పోలీసులు గుర్తించారు. మృతుల విరాలు బెజ్జి పోలీస్ స్టేషన్‌లోని బందర్ >>2

మహారాష్ట్ర, జార్ఖండ్ భవిష్యత్తు తేలేది నేడే

న్యూఢిల్లీ, నవంబరు 22: హోరాహోరీ ప్రచారం మధ్యజరిగిన రెండు రాష్ట్రాల ఎన్నికల పోలింగ్‌లో విజేతలెవరన్నది శనివారం తేలిపోనున్నది. మహారాష్ట్రలోని 288 నియోజకవర్గాలు, జార్ఖండ్‌లోని 81 నియోజకవర్గాలకు జరిగిన పోలింగ్ ప్రక్రియ ముగిసి శనివారం ఓట్లలెక్కింపు జరగనున్నది. ఉదయం ఎనిమిది గంటలనుంచి ప్రారంభం అవుతున్న ఓట్లలెక్కింపుకోసం ఎన్నికల అధికారులు అటు మహారాష్ట్రలోను ఇటు జార్ఖండ్‌లోనూ విస్తృత ఏర్పాట్లుచేసారు. ఎన్డీయే కూటమి, ఇటు ఎంవిఎ కూటమికి ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిలిచాయి. జెఎంఎం రాష్ట్రీయ జనతాదళ్ కాంగ్రెస్ పార్టీల కూటమితో పోటీ చేసిన జార్ఖండ్‌లో సోరెన్ >>2

అసెంబ్లీ నిరవధిక వాయిదా

సభలో కాగ్ నివేదిక విడుదల

విజయవాడ,నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి: కాగ్ నివేదికలోని కీలకంశాలను ఏపీ ప్రభుత్వం విడుదల చేసింది. ఈ అంశంపై ఏపీ అసెంబ్లీలోను ప్రస్తావనకు వచ్చింది. సభ్యులందరికి ఆర్థిక శాఖ కాగ్ నివేదిక పత్రాలను అందజేసింది. 2022-2023తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక అంశాలు, బడ్జెట్ నిర్వహణ, పద్దులపై కాగ్ నివేదిక తెలిపింది. 2022- 23 ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ రాబడులు గణనీయంగా తగ్గాయన్న కాగ్ స్పష్టం చేసింది. ఇదే సంవత్సరానికి రెవెన్యూ వ్యయం 26.45 శాతం మేర పెరిగిందని పేర్కొంది. రెవెన్యూ లోటు 2022తో పోలిస్తే రూ.8611 నుంచి రూ.43,487 కోట్లతో 405.02 శాతం పెరిగిందని కాగ్ వెల్లడించింది. తప్పనిసరి వ్యయం రూ.15,451 కోట్లు, స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు రూ.14,208 కోట్లు, రూ 8315 కోట్ల సబ్సిడీలు పెరగటం రెవెన్యూ లోటు భారీగా పెరగడానికి ప్రధాన కారణం అని కాగ్ తెలిపింది. 2021-22తో పోలిస్తే ద్రవ్య లోటు రూ.25,013 నుంచి 109 శాతం పెరిగి రూ.52,508 కోట్లుకు చేరిందని కాగ్ వెల్లడించింది. రాబడివ్యయాల మధ్య భారీ వ్యత్యాసం ఉన్నట్టు కాగ్ గుర్తించింది. రాబడికి మించి చేసిన ఖర్చుల కారణంగా రెవెన్యూ లోటు భారీగా పెరిగిందని తెలిపింది. 2022 23 ఏడాదికి మూలధన వ్యయం కింద >>2

23-11pg2exHMNWJQE.qxd:23-11pg2exHMNWJQE.qxd 1/1/02 7:11 AM Page 1

శుక్రవారం గుజరాత్ అసెంబ్లీలో లెజిస్లేటివ్ డ్రాఫ్టింగ్ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

3 వారాల్లో 50 లక్షల సిలిండర్లు పంపిణి

>> దీపం2.0పై కావాలనే కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన దీపం2 పథకం ద్వారా లబ్ధిపొందిన వారి సంఖ్య మూడు వారాల్లోనే 50 లక్షల మైలురాయిని చేరుకోవడం గర్వకారణమని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. శుక్రవారం విజయవాడ, కృష్ణలంకలోని కోత మిషన్ రోడ్డు ప్రాంతంలో జరిగిన దీపం2 ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్, విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, పౌర సరఫరాల కార్పొరేషన్ వీసీ, ఎండీ జి.వీరపాండ్యన్, జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా, విజయవాడ ఆర్‌డీవో కె.చైతన్య తదితరులు పాల్గొని లబ్ధిదారు ఎం.కోటేశ్వరమ్మ, కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. గ్యాస్ స్టవ్‌పై టీ కాచి, రుచి చూశారు. మాలాంటి కుటుంబాలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తే.. ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.2,476.50 ప్రయోజనం లభిస్తుంది. ఇలాంటి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల వల్ల పిల్లల్ని బాగా చదివించుకోగలుగుతున్నామని చెబుతూ ఆమె ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా కోటీ 55 లక్షల వంట గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని. దీపావళి పండుగ రోజు ప్రతి మహిళ కళ్లల్లో సంతోషం నింపే విధంగా అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందించే దీపం2 పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో లాంఛనంగా ప్రారంభించారని.. పథకం విజయవంతంగా అమలవుతోందని పేర్కొన్నారు. ఇంత పెద్ద కార్యక్రమానికి సంబంధించి ఇప్పటివరకు కేవలం 521 ఫిర్యాదులు మాత్రమే అందడం కార్యక్రమం అమల్లో పారదర్శకత, నిజాయితీకి నిదర్శనమని పేర్కొన్నారు.

శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ కట్టెల పొయ్యితో వంట చేస్తూ మహిళలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఆనాడు దీపం పథకాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని మున్ముందు కూడా విజయవంతంగా అమలుచేసేందుకు కూటమి నేతలు పరస్పర సహకారంతో పనిచేయడం జరుగుతుందన్నారు. ఏదైనా సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థ పనిచేస్తోందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తెలిపారు. కార్యక్రమంలో డీఎస్‌వో ఎ.పాపారావు, తహసీల్దార్ ఎం.వెంకటరామయ్య, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

'చేతులు కలిపిన' పవన్, బొత్స!

విజయవాడ,నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి: శాసనసభ ప్రాంగణంలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కారెక్కేందుకు వస్తుండగా అది చూసిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఎదురుగా వెళ్లి పవన్ని పలకరించేదుకు ప్రయత్నించారు.

ఆ సమయంలో వైఎస్సార్సీపీ నేతలు పెద్దిరెడ్డి, ఇతర ఎమ్మెల్సీలు పక్కకు వెళ్లిపోయారు. పవన్ కల్యాణ్‌కు బొత్స సత్యనారాయణ నమస్కారం పెట్టారు. బొత్స స్పందనను చూసిన పవన్ కల్యాణ్ ఆయనకు ఎదురెళ్లి ఆలింగనం చేసుకున్నారు. బొత్స భుజంపై తట్టి మర్యాదపూర్వకంగా కరచాలనం చేసి నమస్కారం పెట్టారు. జరుగుతున్న పరిణామాల్ని దూరం నుంచి చూస్తూ వైఎస్సార్సీపీ నేతలు అయోమయంలో పడ్డారు. వాళ్లిద్దరినీ చూసిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖం తిప్పుకుని వెళ్లిపోయారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ వీడియో ట్రెండ్ అవుతోంది.

ఇది చూసిన నెటిజన్లు బొత్స వైఎస్సార్సీపీని వీడి జనసేనలో చేరుతున్నారని ప్రచారం చేస్తున్నారు.

వెల్డీ,హెల్డీ,హ్యాపీ ఎపి

>> ఇది చాలా దురదృష్టకరమైన రాజకీయం, బరితెగించి తప్పులు చేసి వాటిని ఒప్పులుగా చిత్రీకరించారు. ఇలాంటి విచిత్ర పరిస్థితిని నా 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎప్పుడూ చూడలేదు. ఎన్నికల్లో ప్రజలు విస్పష్ట తీర్పు ఇచ్చారు. 93 శాతం స్ట్రయిక్ రేటుతో కూటమికి అధికారం కట్టబెట్టారు. 1995లో నేను తొలిసారి సీఎం అయినప్పుడు ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. ప్రజలకు చెప్తే సహకరించారు. అనివార్య పరిస్థితుల్లో అప్పట్లో రూ.2కి అందించే కిలో బియ్యం ధర పెంచాల్సి వచ్చింది.1999లో విజన్ -2020 తీసుకొచ్చాం. నాలెడ్జ్ ఎనానమీకి హైదరాబాద్ చిరునామాగా మారింది. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలంటే భద్రత ఉండాలి. ప్రజలు కూడా దీన్ని అర్థం చేస్కుకోవాలని. వారికి చెప్పాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంది. ప్రజలను చైతన్యం చేయాలి. 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్య వచ్చి వందేళ్లు అవుతుంది. ప్రధాని మోదీ వికసిత్ భారత్ పిలుపునిచ్చారు. మనం స్వర్ణాంధ్ర -2047నినాదంతో ముందుకెళ్లాలి. ఎమ్మెల్యేలపై గురుతర బాధ్యత ఉంది. నియోజకవర్గ పరిధిలోనూ విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలి. 2047నాటికి మీ నియోజకవర్గం ఎలా ఉండాలని కోరుకుంటున్నారో అందులో పొందుపర్చాలి. ప్రజలకు సేవ చేస్తే ఏ నియోజకవర్గమైనా గెలిపిస్తారు అని చంద్రబాబు అన్నారు. అదానీ కుంభకోణంపై ఏపీ శాసనసభలో గరంగరంగా జరిగింది. అసత్యాలను జగన్ పదేపదే చెప్పి ప్రజలను మోసం చేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ఏపీ బ్రాండ్‌ను జగన్ దెబ్బతీశారని ఏకిపారేశారు. చరిత్రలో ఏ రాజకీయ నేత చేయనన్ని తప్పులు జగన్ చేశారని విమర్శలు చేశారు. గతంలో వ్యవస్థలు, అధికార యంత్రాంగం నిర్వీర్యమైందని ఆరోపించారు. షార్ట్, మీడియం, లాంగ్ టర్మ్ లక్ష్యాలతో ముందుకెళ్తున్నామని ఉద్ఘాటించారు. వైసీపీ ప్రభుత్వం అమరావతిని విధ్వంసం చేసిందని ధ్వజమెత్తారు. పోలవరం డయాఫ్రమ్ వాల్‌ను గోదావరిలో కలిపారని చెప్పారు. భద్రత లేక ఏపీకి పెట్టుబడులు రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవాలను పక్కనబెట్టి వాళ్లు నమ్మిన అవాస్తవాలను ప్రచారం చేశారని ఫైర్ అయ్యారు. బరితెగించి తప్పులు చేసి.. ఆ తప్పులను ఒప్పులుగా చిత్రీకరించారని అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్2047 కోసం పది సూత్రాలతో విజన్ రూపొందించామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ మేరకు 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆయన సభలో ప్రవేశపెట్టారు. పది సూత్రాలపైనే ఎకానమీ, సర్వీసెస్, భవిష్యత్తు ఆధారపడుతుందన్న సీఎం పేదరిక నిర్మూలన, సమ్మిళిత వృద్ధిరేటు, ఉపాధి కల్పన, నైపుణ్య శిక్షణ, మానవ వనరుల వృద్ధి, నీటి వనరుల వృద్ధితో పాటు అగ్రి టెక్, ఉత్తమ లాజిస్టిక్స్, పునరుత్పాదక ఇంధన వనరుల పెంపు లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. డీప్ టెక్, స్వచ్ఛ ఆంధ్ర, ఉత్పత్తి పెంపుపై దృష్టి పెట్టామన్న సీఎం నిర్దిష్ట కాలపరిమితిలో పేదరిక నిర్మూలనకు చర్యలు చేపడతామని చెప్పారు.2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వంద సంవత్సరాలు అవుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. అందుకే ఎన్డీయే కూటమి ప్రజలు గెలవాలనే ఎన్నికలకు వెళ్లిందన్నారు. ఏపీ చరిత్రలో ఎప్పుడూ ఇవ్వని తీర్పును ప్రజలు ఎన్డీయే కూటమికి ఇచ్చారని తెలిపారు. అందుకే సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. గతంలోనే విజన్ 2020 అని తయారు చేసి పాలనలో అమలు చేశామని గుర్తు చేశారు.గడచిన ఐదేళ్లలో వైసీపీ చేసిన విధ్వంసం, అవినీతిని ఇప్పటికే చర్చించామని, ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ఠ, బ్రాండ్ను దెబ్బతీసేలా ప్రవర్తించారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని ప్రస్తావించడానికి కూడా ఇబ్బందికరమైన పరిస్థితిని కల్పించారని దుయ్యబట్టారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ అంశాన్ని జాగ్రత్తగా గమనిస్తోందని, మరింత సమాచారం తీసుకుని తగిన విధంగా స్పందిస్తామని చెప్పారు. మరొకరు ఇలాంటి తప్పులు చేయకుండా అమెరికా కోర్టులో వేసిన ఛార్జిషీటును అధ్యయనం చేసి ఎలాంటి చర్యలు చేపట్టాలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. తన అవినీతి ఖ్యాతిని జగన్ విశ్వవిఖ్యాతం చేసుకున్నారని తెదేపా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి విమర్శించారు. శాసనసభ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. రూ.60వేల కోట్లు దోచుకొని జగన్ ఈడీ కేసుల్లో ఉన్నారన్నారు. 12 ఏళ్లుగా కేసును నడుపుకొంటూ వెళ్తున్నారని చెప్పారు. వాటిని ఎలా పొడిగించాలో తెలిసిన వ్యక్తి జగన్ అని మండిపడ్డారు. అటువంటి వ్యక్తికి రూ.1750 కోట్లు లంచం తీసుకోవడం ఓ లెక్కా అని ఎద్దేవా చేశారు. ఓ తెలుగు వాడు నిర్వహిస్తున్న గంగవరం పోర్టును అక్రమంగా అదానీకి కట్టబెట్టారు. జగన్ చేసిన నేరాలు, అక్రమాలపై విచారణ చేయాలని కోరుతున్నాం అని బుచ్చయ్య చౌదరి అన్నారు. జగన్ 15 ఏళ్ల క్రితమే రూ.లక్ష కోట్లు సంపాదించారని భాజపా ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి విమర్శించాఉ. ఇప్పుడు ఆయన సంపాదన ఎంతుందో తెలియదన్నారు. ప్రజాధనం దోపిడీ కోసం అంగళ్లు పెట్టాడని ఎద్దేవా చేశారు. జగన్‌ను సభకు పిలిపించి అక్రమాలపై విచారణ చేయించాలని డిమాండ్ చేశారు.

శుక్రవారం హైదరబాద్‌లో లోక్‌మంథన్ కార్యక్రమాన్ని జ్యోతివెలిగించి ప్రారంభిస్తున్న ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్. చిత్రంలో రాష్ట్రపతి ముర్ము, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తదితరులు

పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా: మంత్రి కందుల దుర్గేష్

విజయవాడ, నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి: పర్యాటక రంగానికి పరిశ్రమ హోదాను ప్రభుత్వం కల్పించిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. శాసనసభలో రాష్ట్రంలో పర్యాటక విధానం,అభివృద్ధి అంశాలపై మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న విస్తారమైన సాంస్కృతిక వారసత్వాన్ని దృష్టిలో పెట్టుకొని, పర్యాటక రంగం ద్వారా ఆర్థిక పురోభివృద్ధిని, ఉపాధి కల్పనను, సాంస్కృతిక మార్పిడిని పెంపొందించే విధంగా 2024-2029 నూతన ఆంధ్రప్రదేశ్ టూరిజం పాలసీ ప్రవేశపెట్టడం జరిగింది.ప్రపంచంలోనే అద్భుతమైన పర్యాటక ప్రదేశంగా ఆంధ్రప్రదేశ్ ను తయారు చేయాలని, ఏ ఒక్క పర్యాటక రంగానికి సంబంధించిన కార్యక్రమాలకు పరిమితం కాకుండా అధ్యాత్మిక, కోస్తాతీర పర్యావరణం, అడ్వెంచర్, వెల్ నెస్ ఎక్స్ పీరియన్స్‌ను దృష్టిలో పెట్టుకొని వాటి ద్వారా ఒక వైపు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తూ మరోవైపు స్థానిక జనసమూహాలను బలోపేతం చేయాలన్న విజన్ తో పర్యాటక పాలసీని రూపొందించాం. విజన్ ఎలిమెంట్స్ పరిశీలిస్తే.. ముఖ్యంగా ఆలోచించేది భారతదేశం, ప్రపంచ పర్యాటకులకు ఆంధ్రప్రదేశ్ ను ప్రత్యేక పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దాలని ఆలోచన చేస్తున్నాం. 20 శాతం పైబడి గ్రాస్ వ్యాల్యూ యాడెడ్ ను కంట్రిబ్యూట్ చేయాలన్నది ఆలోచన. పర్యాటక రంగం ద్వారా 20 శాతం పైబడి ఉపాధి అవకాశాలను ఆంధ్రప్రదేశ్ లో కల్పించాలని ఆలోచన చేస్తున్నాం. దీర్ఘకాలికంగా పర్యాటక రంగం అభివృద్ధి చెందాలి తద్వారా బాధ్యతాయుతమైన పర్యాటకాన్ని తయారు చేయాలి, సుస్థిరమైన

అభివృద్ధిని సాధించాలన్నది ప్రభుత్వ ధ్యేయం. అన్ని రకాలుగా ఇన్ ఫ్రా స్ట్రక్చర్ ను ఏర్పాటు చేసి తద్వారా కనెక్టివిటీ పెంపొందించాలన్నది ఆలోచన చేస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ ను ఆర్థిక పురోభివృద్ధి సాధించే విధంగా, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా, సాంస్కృతిక వైభవాన్ని కొనసాగించే విధంగా, సుస్థిరమైన అభివృద్ధి సాధించే విధంగా పర్యాటకాన్ని తయారు చేయాలన్న ఉద్దేశంతో టూరిజం పాలసీని తయారు చేయడం జరిగింది.స్తుతం 4.6 శాతం ఉన్న జీవీఏను 28 శాతానికి పెంచాలన్నది ఆలోచన. పర్యాటక రంగం ద్వారా కలుగుతున్న12 శాతం ఉపాధిని 15 శాతానికి పెంచాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నాం. విదేశాల నుండి భారతదేశానికి విదేశీ పర్యాటకులు అత్యధికంగా వచ్చే టాప్ 10 రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ను ఒకటిగా తయారుచేయాలన్న ఆలోచన చేస్తున్నాం. పర్యాటక రంగంలో ఒక పర్యాటకుడు పెట్టే ఖర్చును 1,700 నుండి 25,000 ఖర్చు చేసే విధంగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నాం. ఒక పర్యాటక ప్రాంతంలో పర్యాటకుడు ఐదు రోజులు ఉండే విధంగా టూరిజం సర్క్యూట్ లను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. మొత్తం హోటళ్లలో ఉన్న రూమ్ ల సంఖ్యను 3500 నుండి 10,000 కు పెంచాలని ఆలోచిస్తున్నాం. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్ నర్ షిప్ విధానంలో ముందుకు వెళ్తూ తద్వారా వచ్చే పెట్టుబడులను రూ.25000 కోట్ల వరకు పెంపొందించాలని ఆలోచిస్తున్నాం. ఇందులో వ్యూహాత్మకమైన ఫిల్లర్స్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అందులో డైవర్సిఫికేషన్ అండ్ డెస్టినేషన్ డెవలప్ మెంట్ ప్రధానమైనవి. ఏపీలో 90 శాతం టెంపుల్ టూరిజం మీదే ఆధారపడి ఉంది.

అసెంబ్లీ నిరవధిక వాయిదా

>> రూ.7244 కోట్లు మాత్రమే వ్యయం చేశారని వివరించింది. ్లని కాగ్ పేర్కొంది. సబ్సిడీల్లో 88 శాతం మేర విద్యుత్ రాయితీలే ఉన్నాయని కాగ్ పేర్కొంది.. 2023 మార్చి 31 నాటికి ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా 1.28 లక్షల కోట్ల బడ్జెట్ లో చూపని రుణాలు తీసుకున్నట్టు వెల్లడించింది. కన్సాలిడేటెడ్ ఫండ్ కు ఇది జమ కాకపోయినా బడ్జెట్ ద్వారానే తిరిగి చెల్లించేలా నిర్ణయాలు తీసుకున్నట్టు స్పష్టం చేసింది. వివిధ కార్పోరేషన్ల నుంచి రూ. 20, 872 కోట్ల రుణాల కోసం ప్రభుత్వం గ్యారంటీలు ఇచ్చిందని కాగ్ తెలిపింది. హామీలపై ప్రభుత్వానికి కమిషన్ గా రూ.2015 కోట్లు రావాల్సి ఉన్నా అదేమీ వసూలు కాలేదని తెలిపింది. జీఎస్ డీపీలో ప్రభుత్వ రుణం 27.05 శాతానికి పెరిగిందని నివేదికలో కాగ్ పేర్కొంది.. సమీప భవిష్యత్ లో ఇది రుణస్థిరీకరణ సాధ్యం కాదని సూచిస్తున్నట్టు కాగ్ వెల్లడించింది. బడ్జెటేతర రుణాలతో కలిపి ప్రభుత్వం అప్పు జీఎస్డీపీలో 41.89 శాతంగా ఉందని కాగ్ స్పష్టం చేసింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఇది తీవ్ర భారాన్నిసూచిస్తోందని వెల్లడించింది. తొలిసారి శాసనసభలో కాంప్రహెన్సివ్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ సిస్టం (సీఎఫ్ఎంఎస్)పై కాగ్ నివేదికను ఇచ్చింది. 2018 నుంచి సీఎఫ్ఎంఎస్ ద్వారా ఆర్థిక లావాదేవీలు జరుగుతున్నట్టు స్పష్టం చేసింది. 2019 2021 మధ్య కాలానికి గానూ సీఎఫ్ఎంఎస్ నిర్వహణపై కాగ్ నివేదిక రూపొందించింది. సీఎఫ్ఎంఎస్ భద్రతా వ్యవస్థ, సమాచార గోప్యతపై రాష్ట్ర ఆర్థిక శాఖ, సీఎఫ్ఎంఎస్‌ను నిర్వహించే ఏపీ సీఎఫ్ఎస్ఎస్ సంస్థ కాగ్ కు ఎలాంటి పత్రాలు సమర్పించలేదని వెల్లడించింది. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ భద్రతపై ఆడిట్ చేసేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని కాగ్ నివేదికల్లో వెల్లడించింది. సీఎఫ్ఎంఎస్ ద్వారా చేసే బిల్లుల చెల్లింపుల్లో నకిలీలను పరిశీలించే ఏర్పాటు లేకపోవటం వల్ల అధిక చెల్లింపులు జరిగాయని కాగ్ తెలిపింది. 2018 నుంచి 2021 వరకూ 1,41,917 బిల్లుల కు సంబంధించి 968 కోట్ల రూపాయల అధిక చెల్లింపులు జరిగాయని పేర్కొంది. ఇది బలహీనమైన ప్రాసెసింగ్ నియంత్రణను బయటపెట్టిందని స్పష్టం చేసింది. అధికంగా చేసిన చెల్లింపులను తిరిగి వసూలు చేయాల్సిందిగా సిఫార్సు చేసినట్టు కాగ్ తెలిపింది.

2018 ఏప్రిల్ నుంచి 2021 సెప్టెంబరు మధ్య 193 ఖజానా అధికారుల పరిధిలో 218 కోట్ల రూపాయలు అధికంగా పెన్షన్ సొమ్ము డ్రా చేసినట్టు కాగ్ వెల్లడించింది. దీనికి కారణమైన అధికారులపై చర్యలకు సిఫార్సు చేసింది. ఆర్థిక శాఖలోని రుణ నిర్వహణా విభాగం ప్రమేయం లేకుండానే 1.44 లక్షల పీడీ ఖాతాలను సృష్టించినట్టు వెల్లడించింది. 2019 మార్చి నుంచి 2021 మార్చి వరకూ పీడీ ఖాతాల్లోని 71,568 కోట్లు మురిగిపోయాయని తేల్చింది. బిల్లులు ఆమోదించి, రద్దు చేసే విధానాలు సహేతుకంగా లేవని కాగ్ తెలిపింది. నిధులు ఉన్నా పేమెంట్ గేట్ వే వద్ద బిల్లులు నిలిపివేయటం పారదర్శకత లోపాన్ని సూచిస్తోందని పేర్కొంది. ఆర్థిక నిబంధనల ఉల్లంఘన కారణంగా సీఎఫ్ఎంఎస్ ప్రధాన లక్ష్యమైన పారదర్శకతను ఇది నీరుగార్చిందని వెల్లడించింది. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థలో లోపభూయిష్ట ప్రక్రియల కారణంగా ఇది ప్రభుత్వ ఆర్థిక క్రమశిక్షణలో అనుకున్న ఫలితాలను అందించటంలో విఫలమైందని పేర్కొంది. కాగ్ నివేదికను వెల్లడించిన అనంతరం శాసనసభ సమావేశాలను నిరవధికంగా వాయిదా వేసినట్టు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. దీంతో ఈ నెల 11వదీదీ నుంచి జరుగుతున్న 16వ శాసనసభ రెండవ సమావేశాలు ముగిసాయి.

బస్తర్‌లో భారీ ఎన్‌కౌంటర్

>> పదర్ కుర్రాజ్ గూడ అటవి ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టు వివరాలను ఐజి సుందర్ రాజ్ సుక్మా జిల్లా కిరణ్ చవాన్ వెల్లడించారు.

మృతిచెందిన వారిలో దుధి మాసా (డివిసిఎం) సభ్యుడు మాద్వి మాసా (డివిసిఎం) సభ్యుడు దోరో కోసి (ఏరియా కమిటీ సభ్యుడు) కుంజమ్ బమన్ కాటం కోసా (పిఎల్ జిఏ 8 వ బెటాలియన్ సభ్యుడు) దుధి హంగే (దూధి మాసా భార్య) గుర్తించారు.మరో నలుగురు మావోయిస్టు మృత దేహాలను గుర్తించాల్సి ఉందన్నారు. ఎన్ కౌంటర్ అనంతరం ఆప్రాంతంలో గాలించిన భద్రతా బలగాలకు ఒక ఏకే 47 ఎస్ ఎల్ ఆర్ ఇన్సాస్ తో పాటు భారీగా ఆయుధాలు మందుగుండు సామాగ్రి లభ్యమైనట్లు తెలిపారు.

మహారాష్ట్ర,జార్ఖండ్ భవిష్యత్తు తేలేది నేడే

>>మళ్లీ పాలనపగ్గాలు చేపడతారని చెపుతుంటే ఎన్డీయే కూటమిదే ఈసారి జార్ఖండ్ పగ్గాలని బిజెపినేతలు ధంకా బజాయిస్తున్నారు. అందరి కళ్లు ఇపుడు వాయనాడు లోక్‌సభ స్థానానికి జరిగిన పోలింగ్‌పైనే ఉన్నాయి. ఈస్థానంలో ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా పోటీచేయడంతో ఇపుడు ఆమె ఫలితాలపైనే ఎంతో ఉత్కంఠగా నియోజకవర్గప్రజలేకాదు ఇక దేశం మొత్తం ఆసక్తితోచూస్తోంది. ఇక మహారాష్ట్రలో ఎన్నికలు ఈసారి రాజకీయ పార్టీల్లో చీలిక వర్గాలమధ్య జరుగుతున్న పోటీగానే చెప్పవచ్చు. మహామహులందరూ ఈ పోటీలో ఉన్నారు. సీఎం పీఠంపై ఎవరికి వారు తమకే ఖాయం అని చెప్పుకుంటున్నా ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయోనన్న గుబులు అందరిలోనూ నెలకొంది. ముఖ్యంగా అటు ఎన్సీపీ చీలిక వర్గాలు, ఇటు శివసేన చీలిక వర్గాల్లోనే ఈ ఆదుర్దా ఎక్కువ కనిపిస్తోంది. అదేవిధంగా హర్యానా ఓటమినుంచి గుణపాఠం నేర్చుకున్న కాంగ్రెస్ పార్టీ ఈసారి మహారాష్ట్ర లోను, అటు జార్ఖండ్‌కూటమితోను అధికారం లోకి రావాలని గట్టి పట్టుదలతో ఉంది.

వారం - వర్జ్యం

తేది : 23-11-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
అష్టమి రా.7.58
మఖ రా.7.26
వర్జ్యం : తె.4.23-6.10
2) ఉ.6.18-8.03
దు.ఉ.6.25-7.58
రాహుకాలం - ఉ.9.00-10.30

వార్తాఫలం

మేషం : రుణాలు చేస్తారు. అనుకోని ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. వివాదాలకు దూరంగా ఉండండి.

వృషభం :ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. కొత్త వస్తువులు కొనుగోలు చేస్తారు.

మిథునం: కుటుంబ సమస్యలు ఎదురై అధిగమిస్తారు. రుణబాధలు తప్పవు. ఆధ్యాత్మిక చింతన.

కర్కాటకం : కొత్త మిత్రుల కలయిక. ఆర్థిక లాభాలు పొందుతారు. విలాస వస్తువులు కొనుగోలు చేస్తారు.

సింహం: ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. కుటుంబ సమస్యలు.

కన్య : సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు పొందుతారు. సోదరుల నుండి శుభవార్తలు అందుకొంటారు.

తుల :అనుకోని సంఘటనలు ఎదురవుతాయి. ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

వృశ్చికం: బంధువుల నుండి ఆసక్తికరమైన వార్తలు అందుకొంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

ధనుస్సు: బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. శుభకార్యాలలో పాల్గొంటారు.

మకరం: అనారోగ్య సూచనలు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

కుంభం: ప్రయాణాలలో నూతన పరిచయాలు. దైవదర్శనాలు. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.

మీనం : బంధువుల నుండి శుభవార్తలు అందుకొంటారు. ప్రయాణాలు లాభిస్తాయి. స్వల్ప అనారోగ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 179523
2nd Prize Rs.7000/- 29340
3rd Prize Rs.3500/-
04815 07996 10265 10922 31396
41398 42480 60412 61263 90429
4th Prize Rs.200/-
0073 0167 0619 2367 3561
3787 4443 4760 6874 7751
5th Prize Rs.100/-
0520 1559 1744 4197 6922
7121 8127 8690 8746 9405
6th Prize Rs.50/-
0014 1592 3283 5048 6126 8812
0054 1863 3286 5110 6256 8816
0112 1985 3341 5225 6353 9068
0129 2087 3458 5318 6579 9098
0268 2148 3724 5473 6613 9193
0273 2259 3891 5507 6876 9194
0378 2302 3945 5562 7161 9245
0415 2503 3997 5594 7329 9429
0531 2532 4031 5615 7414 9482
0626 2542 4256 5619 7431 9519
0776 2561 4287 5774 7795 9537
0789 2717 4389 5850 8429 9556
0891 2839 4426 5918 8498 9750
0998 2875 4482 5925 8501 9812
1223 2915 4515 5926 8507 9859
1341 2918 4710 6102 8617
1412 3096 4911 6105 8708

SINGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 038524
2nd Prize Rs.7000/- 00471
3rd Prize Rs.3500/-
28032 28754 56435 59468 62234
64956 68398 80887 89736 97384
4th Prize Rs.200/-
0193 0617 0685 3344 4091
6620 7479 7499 7631 9659
5th Prize Rs.100/-
1334 2252 4332 4597 5402
6652 8070 8307 8679 9898
6th Prize Rs.50/-
0026 1937 4397 5193 6826 8494
0056 1967 4454 5213 6851 8563
0204 2140 4524 5341 6883 8793
0215 2198 4553 5388 7074 8809
0526 2413 4556 5583 7093 8984
0699 2472 4559 5670 7176 9014
0789 2585 4688 5851 7207 9037
0880 2914 4721 6015 7212 9187
1101 2934 4723 6036 7214 9191
1221 3034 4729 6194 7576 9381
1276 3338 4865 6206 7630 9496
1318 3468 4873 6247 7662 9685
1367 3496 4958 6259 7718 9784
1619 3559 4985 6358 7767 9922
1660 3617 4996 6482 8150 9979
1783 3620 5069 6529 8245
1926 4040 5076 6778 8391

KUIL SERIES Dr No:21
1st Prize Rs.100000/- 749989
2nd Prize Rs.7000/- 45245
3rd Prize Rs.3500/-
08521 08529 10820 24063 30544
38220 47950 61765 85143 98933
4th Prize Rs.200/-
1529 1686 1818 2341 4173
4375 5647 5711 5737 6727
5th Prize Rs.100/-
0014 0699 2625 4027 6373
6851 6916 7242 8241 9432
6th Prize Rs.50/-
0395 2147 3629 5608 7089 8864
0425 2159 3767 5620 7213 9082
0505 2348 3841 5684 7399 9106
0524 2547 3858 5834 7631 9302
0954 2578 4064 5920 7689 9422
1040 2873 4126 5963 7713 9489
1159 2879 4141 6036 7881 9531
1218 2887 4245 6088 7914 9697
1333 2903 4423 6121 7991 9738
1460 2994 4450 6151 8063 9761
1565 3181 4700 6378 8193 9762
1623 3250 5029 6460 8507 9764
1661 3432 5075 6578 8538 9845
1874 3481 5188 6606 8569 9863
1906 3496 5358 6852 8648 9923
2040 3527 5406 6873 8673
2112 3561 5434 7068 8791

ROSA SERIES Dr No:21
1st Prize Rs.100000/- 276600
2nd Prize Rs.7000/- 93278
3rd Prize Rs.3500/-
04689 09473 30318 60073 62297
68884 72193 88864 97292 98990
4th Prize Rs.200/-
0460 0920 1

23-11Pg3exHMNWJQERL.qxd:23-11Pg3exHMNWJQERL.qxd 1/1/02 7:21 AM Page 1

ఇక ప్రజల ఆస్తులకు పూర్తి రక్షణ.,

కబ్జాదారులకు ఖబడ్దార్

మంత్రి అనగాని సత్యప్రసాద్

- భూ దురాక్రమణ చట్టాన్ని ఆమోదించిన అసెంబ్లీ

విజయవాడ నవంబర్ 22 ప్రభాతవార్త ప్రతినిధి:భూదురాక్రమణ బిల్లు 2024ను శుక్రవారం నాడు శాసనమండలి ఆమోదించింది. గురువారం నాడే ఈ బిల్లును శాసనసభ కూడా ఆమోదించింది. దీంతో త్వరలోనే రాష్ట్రపతి ఆమోదం పొందిన వెంటనే ఈ బిల్లు చట్టంగా మారనుంది. ఈ బిల్లును శాసనమండలిలో ప్రవేశపెడుతూ ఇక ప్రజల ఆస్తుకు పూర్తి రక్షణ లభిస్తుందని రాష్ట్ర రెవిన్యే రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఏపీలో భూదురాక్రమణ తీవ్రమైన సమస్యగా మారిందని దీంతో భూ యజమానులు చాలా కష్టనష్టాలు పాలవుతున్నారని వారికి రక్షణ కల్పించేందుకే ఈ చట్టాన్ని తీసుకొచ్చినట్లు చెప్పారు. ఇక నుండి భూ కబ్జాలు చేయాలంటే భూదురాక్రమణదారులు భయపడిపోతారని అన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ నేతలు, కబ్జా చేయటమే దినచర్యగా మార్చుకునిరాష్ట్రంలో వేలాది ఎకరాలు కబ్జాలు చేశారన్నారు. నకిలీ పత్రాలతో బెదిరింపులు, భూదురాక్రమణలు, వైసీపీ నాయకుల దౌర్జన్యాలు, దాడులు, బలవంతపు రిజిస్ట్రేషన్ వంటి అక్రమాలను ఈ చట్టం అరికట్టనుందన్నారు. ప్రజలు చెమట్చోడి సంపాదించుకున్న ఆస్తికి ఈ చట్టం రక్షణ కల్పిస్తుందన్నారు. ఈ చట్టం అటు పట్టణ ప్రాంతాలతోపాటు ఇటు గ్రామీణ ప్రాంతాలకు కూడా వర్తిస్తుందని, అంటే రాష్ట్రం మొత్తానికి వర్తిస్తుందని చెప్పారు. ఈ చట్టం కింద నేరం నిరూపించబడితే 10 నుండి 14 ఏళ్ల పాటు జైలు శిక్ష తో పాటు కబ్జా చేసిన భూమి యొక్క మార్కెట్ విలువకు సమానంగా అపరాధ రుసుం విధించడం జరుగుతుందన్నారు. భూమిని దురక్రామణ చేయాలని ప్రయత్నించినా కానీ, భూ దురాక్రామణ చేసే వారికి ఆర్థిక సహాయం చేసినా కానీ నేరంగా పరిగణిస్తారని చెప్పారు. భూదురాక్రమణలపై ఫిర్యాదులు స్వీకరించేందుకు కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటుచేస్తామని చెప్పారు.

భూదురాక్రమణ కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేస్తామన్నారు. భూదురాక్రమణ కేసులను విచారణ ప్రారంభమైన ఆరునెలల్లోగా పరిష్కరిస్తామని మంత్రి అనగాని తెలిపారు.

గుజరాత్ చట్టం తరహాలోనే కఠిన శిక్షలను పొందుపరుస్తూ ఈ చట్టాన్ని రూపొందించినట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

వైఎస్సార్సీ హయాంలో రూ.331 కోట్ల ఉపాధి హామీ నిధుల మళ్లింపు

డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

విజయవాడ నవంబర్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.4500కోట్లతో 30 వేల పనులు చేపట్టినట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. సంక్రాంతి లోపు వీటిని పూర్తి చేస్తామన్నారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యులుఅడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. గతంలో వైకాపా హయాంలో ఉపాధి పథకం నిధుల మళ్లింపు, జాబ్ కార్డుల్లో జరిగిన అవకతవకలపై విచారణ చేస్తున్నట్లు చెప్పారు. సాగు పనులను ఉపాధి హామీకి అనుసంధానంపై పరిశీలిస్తామని చెప్పారు. ఉపాధి హామీ కొంద కాలువల్లో పూడిక, గుర్రపుడెక్క తొలగింపు పనులు చేయవచ్చన్నారు. శ్మశానాల ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టవచ్చని పేర్కొన్నారు. గతంలో రూ.331 కోట్ల ఉపాధి హామీ నిధుల మళ్లింపుపై విచారణ చేస్తున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేసిందని విమర్శించారు. ఎన్ఆర్ఈజీఎస్ పై సభ్యులు అడిగిన ప్రశ్నకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమాధానం ఇచ్చారు. ఎన్ఆర్ఈజీఎస్ అనేది డిమాండ్ ఆధారిత పథకమని తెలిపారు. నైపుణ్యం లేని మ్యానువల్ పనిని చేయడానికి వయోజనులకు 100 రోజులు పనిని కల్పిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆమోదంతో ఈ పనులు చేపడుతున్నామని అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్‌లో కొత్తగా పనికోసం నమోదు చేసుకున్న వారికి జాబ్ కార్డులు 15 రోజుల్లోగా ఇవ్వడం జరుగుతుందని వివరించారు. అయిదు కిలోమీటర్లలోపు పనిని కలిపిస్తున్నామని అన్నారు. జగన్ అవినీతి అంతర్జాతీయ స్థాయికి చేరుకుందని ఆరోపించారు. అసెంబ్లీలో సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. రూ. 5400 కోట్ల రూపాయలు వేజ్, మెటీరియల్ కాంపొండ్‌తో నిధులు వచ్చాయన్నారు. జగన్ ప్రభుత్వం రూ.13వేల కోట్లు దారి మళ్లించిందని. ఈ అంశంపై లోతైన విచారణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

ప్రభుత్వం ప్రతిపక్షానికి ఇవ్వాల్సిన పిఎసి చైర్మన్‌ను ఇవ్వడం లేదు

- ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

సచివాలయం,నవంబర్ 22,ప్రభాతవార్త : ఇప్పటివరకు ప్రతిపక్షానికి పిఏసి చైర్మన్ ఇచ్చారు. ఈ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా తీర్మానించింది. ఇది సరికాదని పెద్దిరెడ్డి విమర్శించారు. ప్రతిపక్ష హోదా లేని పార్టీలకు అనేకసార్లు పిఏసి చైర్మన్ ఇచ్చారు. పార్లమెంట్‌లో సైతం ప్రతిపక్ష హోదా లేని పార్టీలకు పిఏసి చైర్మన్ అనేక పర్యాయాలు ఇచ్చారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటి ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపుతుంది. అందుకు ఆనవాయితీగా ప్రతిపక్ష ఎమ్మెల్యకు ఇచ్చారు. ప్రపంచంలో ప్రజాస్వామ్య దేశాల్లో అన్నింటా ప్రతిపక్షానికే పిఏసి ఇచ్చారు. తాలిబన్లు పాలిస్తున్న ఆఫ్ఘనిస్తాన్‌లో మాత్రమే ప్రతిపక్షానికి పిఏసి లేదు. పార్లమెంట్‌లో అనేక కుంభకోణాలు పిఏసి నే వెలికి తీసింది. 2జి స్పెక్ట్రమ్ కుంభకోణం, కోల్‌గేట్ స్కామ్, కామన్‌వెల్త్ గేమ్స్ కుంభకోణం పిఏసినే బయటపెట్టింది. 1994లో కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్షహోదా లేకపోయినా కాంగ్రెస్‌కి పిఏసి చైర్మన్ ఇచ్చారు. మాకు గతంలో 151 మంది ఎమ్మెల్యేలు బలం ఉన్నా టిడిపి ఎమ్మెలే య పయావుల కేశవ్ కి పిఏసి చైర్మన్ ఇచ్చాం, సభలో ప్రతిపక్ష హోదా అడిగినా ఇవ్వలేదు. పిఏసి కి ఎన్నికలు నిర్వహించడం దురదృష్టం, అందుకే ఈ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం.

గౌతమ్ అదానీ దేశం, జగన్ ఆంధ్రప్రదేశ్ పరువు తీశారు

- పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

విజయవాడ,నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి: ని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. వైఎస్ జగన్‌కు పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ 1,750 కోట్ల రూపాయల లంచం ఇచ్చినట్లు అమెరికా ఏజెన్సీల దర్యాప్తులో స్పష్టంగా వెల్లడైందని షర్మిల తెలిపారు. ఆమె ఈ మేరకు ఏపీ పీసీసీ కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేసారు. అమెరికా ఏజెన్సీలు గౌతమ్ అదానీ, మరికొందరిపై అభియోగాలు చేశాయని అన్నారు. గౌతమ్ అదానీ భారత్‌లో కొన్ని ఒప్పందాలు చేసుకున్నారని, కొన్ని రాష్ట్రాలకు చెందిన సీఎంలకు లంచాలు ఇచ్చినట్లు వెల్లడైందని పేర్కొన్నారు. రూ.2,100 కోట్లు లంచాలు ఇచ్చినట్లు వెల్లడించారని, అందులో ఏపీ ఉన్నతాధికారికి రూ.1,750 కోట్లు లంచం ఇచ్చినట్లు పేర్కొన్నారని షర్మిల తెలిపారు. ఆధారాలు ఉన్నందున కేసులు పెట్టినట్లు అమెరికా ఏజెన్సీలు వెల్లడించాయన్నారు. గౌతమ్ అదానీపై విచారణ చేస్తే ఈ విషయం వెల్లడైందని, రూ.1,750 కోట్లు జగన్‌కు లంచం ఇచ్చినట్లు స్పష్టంగా తెలుస్తోందని అన్నారు. అమెరికా ఏజెన్సీలు బయటపెట్టే వరకు విషయం తెలియలేదన్న షర్మిల, గౌతమ్ అదానీ దేశం పరువు, జగన్ ఆంధ్రప్రదేశ్ పరువు తీశారని మండిపడ్డారు. ఒక్క ఒప్పందంలో జగన్ కు రూ.1,750 కోట్లు లంచం ముట్టిందని, రాష్ట్ర ప్రజలపై రూ.17,500 కోట్ల భారం పడిందని స్పష్టంచేశారు. ఇది ఆంధ్ర రాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టడం కాదా అని షర్మిల ప్రశ్నించారు. 20 ఏళ్ల ఒప్పందంతో రాష్ట్ర ప్రజలపై రూ.లక్ష కోట్లు భారం పడుతుందని, ఇతర రాష్ట్రాలకు రూ.1.99కే ఇస్తుంటే ఏపీలో ఎక్కువ ధరకు ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. ఇదొక్కటే కాదని అదానీతో చాలా ఒప్పందాలు చేసుకున్నారని వెల్ల డించారు. అదా నీతో ఒప్పం దాల్లో ఎంత లంచం వచ్చి ఉం డాలని ప్రశ్నిం చిన షర్మిల, కృష్ణ పట్నం పోర్టు, డేటా సెంటర్‌కు భూములు కట్టబెట్టారని అన్నారు. బీచ్ శాండ్ మైనింగ్, సబ్ మెరైన్‌లో ఎంత లంచం వచ్చి ఉంటుందని నిలదీశారు.

రాష్ట్రంలో రైళ్ల నిర్వహణ,వాణిజ్య విభాగం అధికారుల బదలీలు!

గుంతకల్లు రైల్వే డిసిఎంగా నియమితులైన శ్రీకాంత్‌రెడ్డి

గుంతకల్లు రైల్వే, నవంబరు 22,ప్రభాతవార్త రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే ఆపరేటింగ్, కమర్షియల్ విభాగాల అధికారులను బదిలీలు చేస్తూ శుక్రవారం సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గుంతకల్లు కమర్షియల్ విభాగంలో డిసిఎంగా,సీనియర్ స్కేల్ గ్రేడ్‌లో పనిచేస్తున్న ఐఆర్‌టిఎస్ అధికారి జి సోమశేఖర్ నాయుడును విజయవాడ డివిజన్ డిఓఎంగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో నైరుతి రైల్వే బెంగళూరు డివిజన్‌లో డిఓఎంగా పనిచేస్తున్న యస్ శ్రీకాంత్‌రెడ్డిని గుంతకల్లు డిసిఎంగా నియమించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వనపర్తి నివాసి అయిన శ్రీకాంత్‌రెడ్డి విద్యా భ్యాసం వనపర్తి,నాగర్ కర్నూల్‌లలో జరిగింది.

టిడిపి, వైఎస్సార్సీని ప్రజలు గమనిస్తున్నారు..

పోలీసులు వేధించినా ధైర్యంతో నిలిచిన టిడిపి కార్యకర్తలు: మంత్రి లోకేష్

విజయవాడ,నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి: తెలుగుదేశం శ్రేణుల ధైర్యాన్నీ వైఎస్సార్సీపీ శ్రేణుల పిరికితనాన్ని ప్రజలు గమనిస్తున్నారని మంత్రి నారా లోకేశ్ అన్నారు. గత ఐదేళ్ల తెలుగుదేశం శ్రేణుల్ని పోలీసులు అక్రమ కేసులతో ఎంత వేధించినా కార్యకర్తలు ధైర్యంగా నిలబడ్డారని తెలిపారు. వైఎస్సార్సీపీ కార్యకర్తలు పెట్టిన అసభ్యకర పోస్టులపై ఇప్పుడు పోలీసులు చిన్న నోటీసు ఇస్తున్నా రాజకీయ సన్యాసం అంటూ వైఎస్సార్సీపీ నేతలు పిరికితనం చాటుతున్నారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ నాడు తెలుగుదేశం శ్రేణులు తప్పుచేయలేదు కాబట్టే అక్రమ కేసుల్ని ధైర్యంగా ఎదుర్కొంటూ పోరాటం చేశారని వెల్లడించారు. వైఎస్సార్సీపీ శ్రేణులు తప్పు చేసి అడ్డంగా దొరికారు కాబట్టే సారీలు, రాజకీయ సన్యాసాలు అంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదలదని లోకేశ్ స్పష్టం చేశారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్ చాట్ చేశారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులపై ప్రభుత్వం సీరియస్ గా ఉందని పేర్కొన్నారు. జగన్ తన అభ్యర్థులు కమిటీల ఓటింగ్ కు వస్తున్నారా అని ఎమ్మెల్యేలను ఆరా తీశారు. బలం లేనప్పుడు పోటీ ఎందుకు పెట్టాలని ప్రశ్నించారు. ఓటింగ్ కు రావాలా వద్దా అనే మీమాంసలో ఎందుకు పడాలన్నారు. ఇక ఆయా నియోజకవర్గాల్లో వచ్చిన ఓట్లపై ఎమ్మెల్యేలతో లోకేశ్ చర్చించారు. ప్రజలు ఎక్కువ ఓట్లు వేసి గెలిపించారంటే వారి ఆశలు కూడా ఎక్కువగానే ఉన్నాయనే విషయం మర్చిపోకూడదని స్పష్టం చేశారు. జాగ్రత్తగా పని చేయమని బాధ్యతనిస్తూ ఎక్కువ ఓట్లతో మనల్ని ప్రజలు గెలిపించారన్నారు. ఎమ్మెల్యేల వినతులపై లోకేశ్ స్వయంగా స్టేటస్ రిపోర్ట్ ఇచ్చారు. ఎమ్మెల్యేలు తనకు ఇచ్చిన ప్రతీ వినతిపత్రంలో ఎన్ని పరిష్కారమయ్యాయి, అలాగే కాని వాటికి గలా కారణాలు వివరిస్తూ స్టేటస్ రిపోర్ట్ ఇచ్చారు. కేంద్ర మంత్రులకు వినతిపత్రం ఇస్తే వారు సమాధానం ఇస్తున్న విధానాన్ని ఇక్కడా అమలు చేస్తున్నామని వెల్లడించారు. రానున్న రోజుల్లో ఈ విధానాన్ని మరింత పటిష్టం చేస్తామన్నారు. స్కూళ్ల సమయం పెంపు పై భిన్నాభిప్రాయాలు వస్తున్నాయని ఎమ్మెల్యేలు లోకేశ్ దృష్టికి తెచ్చారు. తనకూ ఈ అంశంపై ఫీడ్ బ్యాక్ వచ్చిందన్న మంత్రి పైలట్ ప్రాజెక్టుగా మాత్రమే దీనిని అమలు చేస్తున్నామని, ఫీడ్ బ్యాక్ తగ్గట్లు నిర్ణయాన్ని మార్చుకుంటామని తెలిపారు. విద్యార్థుల్లో శారీరక, మానసిక వికాసం పెంచేలా స్పోర్ట్స్ యాక్టివిటీస్ పెంచుతామని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.

రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి చైర్ పర్సన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తేజస్వి పొడపాటి

-ప్రత్యేక అభినందనలు తెలియజేసిన సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్..

విజయవాడ, నవంబరు22, ప్రభాత వార్త ప్రతినిధి:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక మరియు సంస్కృతి సమితి చైర్ పర్సన్ గా పదవీ బాధ్యతలు తేజస్వి పొడపాటికి స్వీకరించారు. విజయవాడ పర్యాటక కార్యాలయంలో తేజస్వితో మంత్రి కందుల దుర్గేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందరనభంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చేస్తున్న ప్రయత్నంలో భాగస్వామ్యులం అవుదామని మంత్రి దుర్గేష్. పిలుపునిచ్చారు. .కళలకు, సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లు అయిన ఆంధ్రప్రదేశ్ లో సాంస్కృతిక పునరుజ్జీవం ఉద్భవించాలని ఆకాంక్షించారు.. ఐటీ రంగంలో నిష్ణాతురాలైన తేజస్వి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి చైర్ పర్సన్ గా సృజనాత్మకతను వెలికితీసి తన పదవికి సంపూర్ణ న్యాయం చేస్తుందని ధీమా వ్యక్తం చేసిన మంత్రి దుర్గేష్ జనపద కళలను బ్రతికించేందుకు తేజస్వి, గుమ్మడి గోపాలకృష్ణలు సమ్మిళితంగా కలిసి పని చేసి రాష్ట్రానికి సాంస్కృతిక పునర్ వైభవం తెచ్చేందుకు కృషి చేయాలని సూచించిన మంత్రి దుర్గేష్..కల్చర్ క్వీన్‌గా తేజస్వి బిరుదు తెచ్చుకోవాలని శాసనసభ ఉప సభాపతి రఘు రామ కృష్ణంరాజు ఆకాక్షించారు. సంస్కృతి, కళలు, సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇచ్చే వ్యక్తి మంత్రి దుర్గేష్ అన్నారు.

రైటప్: తేజస్వి చేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మంత్రి కందుల,పక్కన ఉపసభాపతి రఘురామ

ఆర్ఆర్‌బి పరీక్షలకు మరికొన్ని ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు రైల్వే,నవంబరు 22,ప్రభాతవార్త తెలుగు రాష్ట్రాల నుంచి రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు(ఆర్ ఆర్‌బి) నిర్వహించే వ్రాత పరీక్షలకు హాజరు కాబోయే అభ్యర్థుల సౌకర్యార్థం రైల్వే శాఖ ఆర్ఆర్‌బి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తిరుపతి నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 07106 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24న మధ్యాహ్నం 3.35గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.35గంటలకు నాందేడ్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో ముద్ఖేడ్, ధర్మాబాద్, నిజామాబాద్,కామారెడ్డి, కాచిగూడ, మహబూబ్‌నగర్,గద్వాల్,కర్నూలు,డోన్,అనంతపురం,ధర్మవరం,కదిరి,మదనపల్లె,పీలేరు,పాకాల స్టేషన్లలో నిలుస్తాయి. కాకినాడ-తిరుపతి-కాకినాడ కాకినాడ టౌన్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07107ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24,26,28వ తేదీల్లో కాకినాడ టౌన్ నుంచి ఉదయం 6.30గంటలకు బయలుదేరి, సాయంత్రం 6.15గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి కాకినాడ టౌన్ వెళ్లే నెంబర్ 07108 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24,26,28వ తేదీల్లో తిరుపతి నుంచి సాయంత్రం 7.45 గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 9.45గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో సామర్లకోట,రాజమండ్రి, తాడేపల్లిగూడెం,ఏలూరు, విజయవాడ,కృష్ణ కెనాల్, న్యూ గుంటూరు,తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు,బిట్రగుంట,నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్లలో నిలుస్తాయి. కాచిగూడ- కర్నూలు సిటీ-కాచిగూడ ప్రత్యేక రైళ్లు : కాచిగూడ నుంచి కర్నూలు సిటీ వెళ్లే నెంబర్ 07109ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ 24, 25,26వ తేదీల్లో కాచిగూడ 10.20 గంటలకు బయలుదేరి కర్నూలు సిటీకి మధ్యాహ్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కర్నూలు సిటీ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07110 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ 24,25,26వ తేదీల్లో కర్నూలు నుంచి మధ్యాహ్నం 3.20గంటలకు బయలు దేరి కాచిగూడకు రాత్రి 08-40 గంటలకు చేరుకుంటుంది.

రాష్ట్రంలో 29 మంది ఏఆర్ డిఎస్పీల బదలీ

విజయవాడ నవంబర్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు తీసుకుంది. పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఏఆర్ డీఎస్పీలను బదిలీ చేశారు. 29 మంది ఏఆర్ డీఎస్పీలను బదిలీ చేశారు. ఈ మేరకు డీజీపీ ద్వారకా తిరుమలరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఏఆర్ డీఎస్పీల ఇంత పెద్ద ఎత్తున బదిలీ చేయడం దాదాపు ఈ ప్రభుత్వంలో ఇదే మొదటి సారి.

తిరుమల సమాచారం

శుభలేఖ పంపండి.. శ్రీవారి ప్రసాదకానుక అందుకోండి

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల: నిత్యకల్యాణంవచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతిరోజూ కల్యాణోత్సవం వైఖానస ఆగమోక్తంగా జరిపిస్తారు. అలాంటి విశేషమైన కల్యాణ ఘట్టాన్ని జరిపించుకునే యువతీ యువకులు తమ వివాహశుభముహూర్తానికి ముందుగా తమ పెళ్లిశుభలేఖ పంపితే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు సాక్షాత్తు దేవదేవుడు పాదాలచెంత ఉంచి ఆశీస్సులందించిన ప్రసాదకానుకను పెళ్ళిరోజుకు అందుకునే వీలుకలుగుతుంది. ఇందుకు వివాహనిశ్చయమైన నెలరోజులకు ముందుగా మొదటి శుభలేఖ స్వామివారికి రిజిస్టర్ పోస్టుపంపాలి. టిటిడికి చేరిన వెంటనే కాబోయే వధూవరులకు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పాదాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వదించిన విశిష్టమైన కానుక యువతీయువకులకు అందుతుంది.

ఇందులో వధూవరులు చేతికి కట్టుకోవడానికి కంకణాలు, అక్షతలు(ఇవి పెళ్ళిరోజు తలంబ్రాలలో కలిపేందుకు వీలుగా)వివాహ వైశిష్ట్యాన్ని తెలిపే పుస్తకం, కుంకుమ, మహాప్రసాదం ,పద్మావతిశ్రీనివాసుల ఆశీర్వచనాలతో బహుమతి పంపుతారు. పెళ్ళి ఇంట స్వయంగా వేంకటేశ్వరస్వామి వచ్చిన అనుభూతి కలిగే ఆనందం మాటల్లో చెప్పలేనిది. మొదటి వివాహశుభలేఖను యువతీయువకులు "ది లార్డ్ వేంకటేశ్వరస్వామి, ది ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, టిటిడి అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్,కెటిరోడ్డు, తిరుపతి 517501 చిరునామాకు కొరియర్,స్పీడ్‌పోస్టు చేయాలి. శుభలేఖమీద ఉన్న చిరునామాకు స్వామివారి కానుక అందుతుంది. ఇది పూర్తిగా ఉచితం.

అందరికీ మంచి జరగాలని ప్రార్థించాం

తెలంగాణ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి: దేశంలోనే తెలంగాణారాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధిదిశగా అడుగులు వేస్తోందని, ప్రజలు కూడా సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి తెలిపారు. తెలంగాణా ఎంఎల్‌సి రగోతంరెడ్డితో కలసి శుక్రవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనంచేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించారు.

విద్యాదీశతీర్థస్వామి ఆశీస్సులందుకున్న టిటిడి ఇఒ దంపతులు

తిరుమల,నవంబర్ 22ప్రభాత వార్తప్రతినిధి: తిరుమల లోని వ్యాసరాజవఠంలో వేంచేసిన మఠాధిపతి విద్యాదీశతీర్థస్వామిని శుక్రవారం సాయంత్రం టిటిడి ఇఒ జె.శ్యామలరావు దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్వామివారికి సాంప్రదాయంగా పండ్లు,పూలు అందించి స్వామి వారి ఆశీస్సు లందు కున్నారు. సనాతన హిందూ సాంప్రదాయాన్ని, ధర్మాన్ని పరిరక్షిం చాలని సూచించారు.

పేరుకుపోయిన లక్షమెట్రిక్ టన్నుల చెత్త తొలగిస్తాం

- డంపింగ్‌యార్డు తనిఖీల్లో టిటిడి ఇఒ,అదనపు ఇఒ శ్యామలరావు ,చౌదరి

తిరుమల,నవంబర్ 22ప్రభాత వార్తప్రతినిధి: తిరుమలక్షేత్రంలో రోజువారీగా ప్రోగుచేసే చెత్తను తొలగించడంలో జాప్యాన్ని సరిదిద్ది తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. తిరుమలలో ప్రోగ యిన చెత్తను గత 30సంవత్స రాలుగా గోగర్భమ్‌డ్యామ్ సమీపంలో నిల్వచేయడం వల్ల పేరుకుపోయిందన్నారు. ఈచెత్తను రానున్న మూడునాలుగు నెలల్లో పూర్తిగా తొలగిస్తామన్నారు. గత 30 సంవత్సరాలుగా గోగర్భమ్‌డ్యామ్ సమీపంలో డంపుచేసి పేరుకుపోయిన లక్షమెట్రిక్ టన్నుల చెత్తను తొలగించాలని గత సోమవారం టిటిడి నూతన ధర్మకర్తలమండలి సమావేశంలో ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆదేశించారు. ఛైర్మన్ ఆదేశాలతో టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సిఇ సత్యనారాయణ, ఇఇ సుధాకర్, రవాణా జిఎం శేషారెడ్డి, డిప్యూటీ సిఎఫ్ శ్రీనివాస్‌తో కలసి శుక్రవారం ఉదయం డంపుయార్డును తనిఖీ చేశారు. ఇక్కడ పూర్తిగా భారీగా పేరుకుపోయిన చెత్తను పరిశీలించారు. చెత్తపేరుకుపోవడంతో దుర్వాసన వస్తున్నా పూర్తిగా రాకుండా చర్యలు తీసుకున్నారు. పేరుకుపోయిన చెత్తను సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని, తిరుమల డంపింగ్ యార్డులోని చెత్తను తరలించేందుకు తిరుపతి నగరపాలకసంస్థ అధికారులతో చర్చించినట్లు ఇఒ తెలిపారు. నగరపాలకసంస్థ అధికారులు ఇప్పటికే డంపింగ్‌యార్డును సందర్శించారన్నారు. మూడునాలుగునెలల్లో ఈ చెత్తను పూర్తిగా తొలగిస్తామన్నారు. భవిష్యత్‌లో ప్రోగయ్యే చెత్తను శాస్త్రీయంగా డంపుచేసే విధానం అమలుచేస్తామని ఇఒ వివరించారు. తడిచెత్త వేలటన్నులు ఉందని, దీన్ని ఐఐసిఎల్ సంస్థ బయోగ్యాస్‌ప్లాంట్ అందుబాటులోకి వస్తే తడిచెత్త తగ్గుతుందన్నారు. ఇప్పటికే తడిచెత్తద్వారా 20వేల టన్నుల కంపోస్టు తయారుచేశామన్నారు. పేరుకుపోయిన చెత్తను తోలగించడమే ముందున్న ప్రాధాన్యతగా చర్యలు వేగవంతం చేశామని చెప్పారు.

భక్తులకు మరింత సౌకర్యవంతంగా లాకర్లు

- కేంద్రీయ లాకర్ కేటాయింపు కౌంటర్లు ప్రారంభం

తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి: ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు వసతి (గదులు)దొరకని సందర్భంలో యాత్రికుల వసతి సముదాయాల్లో లాకర్లు సదుపాయం అందుకోవచ్చని టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. ఇందుకోసం తిరుమలలో ఐదువేలమంది యాత్రికులకు లాకర్లు అందుబాటులో ఉన్నాయన్నారు. త్వరలోనే యాత్రికుల వసతి సముదాయం-5 నిర్మాణం పూర్తిచేసి భక్తులకు వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. తిరుమలలో పిఎసి 3లో నూతనంగా ఏర్పాటుచేసిన కేంద్రీయ లాకర్ కేటాయింపు కౌంటర్లను

23-11pg6exHMNWJQEP.qxdo/p:23-11pg6exHMNWJQEP.qxd 1/1/02 7:22 AM Page 1

2036 ఇండియాలో ఒలింపిక్ పోటీలు

కేంద్ర క్రీడల శాఖ సహాయ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సే

శ్రీకాళహస్తీశ్వరాలయంలో మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సే

శ్రీకాళహస్తి,నవంబర్ 22 ప్రభాతవార్త భారత దేశంలో 2036లో ప్రపంచం గర్వించదగేటట్లు ఒలింపిక్ క్రీడలను నిర్వహిస్తామని కేంద్ర క్రీడల సహాయ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సే వివరించారు. మంత్రి శుక్రవారం పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రధాని మంత్రి నరేంద్రమోదీజీ ప్రపంచ దేశాలు క్రీడల అభివృద్ధి పరుగులు తీస్తుందని గుర్తించి భారత దేశంకు గుర్తింపు తీసుకురావటానికి యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు.నేడు ప్రపంచ దేశాల్లో భారత దేశ క్రీడాకారులు రాణిస్తున్నారన్నారు. వారికి అన్ని రకాల ప్రోత్సహాకాలను అందిస్తుందని వివరించారు. రక్షా నిఖిల్ ఖడ్సే రక్షా నిఖిల్ ఖడ్సే

ప్రతి చోట కేంద్రం నిధులతో క్రీడా మైదాన్‌లు: భారత దేశంలోని యువ క్రీడాకారులకు వారి వారి అభిరుచి శ్రద్దను బట్టి ప్రోత్సహించుటకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఏ రాష్ట్రం నుంచి అయినా ప్రతిపాదనలు వస్తే నిధులు అందిస్తున్నామని మంత్రి ఓ ప్రశ్నకు సమాధానం చెప్పారు.ఆంధ్ర రాష్ట్రానికి క్రీడలకు సంబంధించి నిధులు మంజూరు చేయటంలో ప్రాధాన్యత కల్పిస్తున్నామని మంత్రి వివరించారు. ప్రతి మండల కేంద్రంలో క్రీడా మైదానం పథకంలో మినీ ఆడిటోరియంలో నిర్మించుకొని యువ క్రీడాకారులకు చేయూత నివ్వవచ్చునని వివరించారు.క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించటంలో రాష్ట్రం ముందంజలో ఉందన్నారు.అంతేకాక క్రీడాకారులను ప్రోత్సహించటంలో రాష్ట్రం చొరవ అభినందనీయం అన్నారు.మనదేశానికి సంబంధించిన క్రికెట్ టీం భారత దేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ దేశాల్లో చాటుతుండటం మనకు గర్వకారణం అన్నారు.అలాగే అన్ని క్రీడలను ప్రోత్సహించుటకు కేంద్ర ప్రభుత్వం సిద్దంగా ఉ ందని రాష్ట్రాలు ఉపయోగించుకోవాలని మంత్రి ఖడ్సే పిలుపు నిచ్చారు. క్రీడాకారులను ప్రోత్సహించుటకు వారికి చదువుతో పాటు క్రీడల్లో ఆసక్తి ఉంటే ప్రోత్సహిస్తున్నామని ఉద్యోగవకాశాల్లో ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు మంత్రి వివరించారు.

ఒలింపిక్స్ నిర్వహణ ఓ చరిత్ర: భారత దేశంలో 2036 ఒలింపిక్ క్రీడలను నిర్వహించటం ఓ చరిత్ర అని మంత్రి అభిప్రాయపడ్డారు. ఇది కేవలం ప్రధాని నరేంద్రమోదీజీ కృషి అన్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లును ఇప్పటికే చేపట్టామన్నారు. ప్రపంచ దేశాల్లో ఇప్పటి వరకు జరిగిన ఒలింపిక్స్‌కు పోటీగా ప్రపంచ దేశాలు మెచ్చుకునే రీతిలో నిర్వహించుటకు ప్రణాళికలు రూపొందించుకొని అమలు చేస్తున్నామని రక్షా నిఖిల్ ఖడ్సే వివరించారు. ఆమెతో పాటు ఆంధ్ర ప్రదేశ్ శాప్ చైర్మెన్ రవి నాయుడు ఉన్నారు.

మంత్రికి ఘనస్వాగతం: శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చిన కేంద్ర మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సేకు తెలుగుదేశం నాయకులు,ఇఓ టి.బాపిరెడ్డిల సారధ్యంలో ఘనస్వాగతం పలికారు. దక్షిణ గోపురం వద్ద వేదపండితులతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల దర్శనం అనంతరం ఆమెకు గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఏర్పాట్లును పిఆర్ఓ రవి,ప్రోటోకాల్ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, ఎఇఓ లోకేషరెడ్డిలు టెంపుల్ ఇనెస్పెక్టర్ హరియాదవ్ పర్యవేక్షించారు.

దుర్గమ్మ సేవలో ప్రభుత్వ విప్

ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాస్ దంపతులకు దుర్గమ్మ జ్ఞాపక అందిస్తున్న దృశ్యం

ఇంద్రకీలాద్రి, నవంబర్ 22, ప్రభాత'వార్త' : దుర్గమ్మను శుక్రవారం ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు సతీసమేతంగా దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

- వేదోక్తంగా కార్తీకమాస పూజలు: దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా శుక్రవారం కార్తీకమాస పూజలు నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మీగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ బిల్వార్చన సేవను ఈనెల 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

- 29న శ్రీ మల్లేశ్వరునికి అన్నాభిషేకం: దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు ఈనెల 29వ తేదీ మాస శివరాత్రి సందర్భంగా సాయంత్రం 4 గంటలకు 25కెజిల అన్నంతో అన్నాభిషేకం నిర్వహిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. అదేరోజు సాయంత్రం ప్రదోష హారతుల అనంతరం భక్తులకు శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ప్రాంగణంలో 500 మంది భక్తులకు అన్నదానం నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 1వ తేదీ ఉదయం 10 గంటలకు కార్తీకమాస ఉత్సవాలకు పూర్ణాహుతితో స్వస్తి పలుకుతామన్నారు.

- దుర్గమ్మవారికి సంగీత నీరాజనం: దుర్గమ్మ వారికి శుక్రవారం తిరుపతికి శ్రీ మన సంస్కృతి కళాసంస్థ కు ఆచార్యులు కె. రెడ్డప్ప నేతృత్వంలో శిష్యబృందం నాగమణి, రుక్మిణి, రాజశేఖర్, మోగితేశ్వరి, కుష్బిత, గీత, ప్రమీల, ఉమాదేవి, జశ్విన్, ప్రభావతి,

లు భజారే భజరే, తెల్లారి నాదే దుర్గమ్మ, అందరికీ అభయమిచ్చు బంగారు మాయమ్మ, చక్కని తల్లికి చాంగుభళా, బ్రహ్మమురారి అర్చిత లింగం, అందాల అమ్మకు, అదిగో అల్లదిగో , పిడికిట తలంబ్రాల పెండ్లికూతురు వంటి కీర్తనలతో నీరజనమర్పించి భక్తుల మన్ననలందుకున్నారు.

మళ్లీ మొదటికొచ్చిన రాజీవ్‌నగర్ అక్రమ పట్టాల బాగోతం

శ్రీకాళహస్తి తహసీల్దార్ లక్ష్మీనారాయణ

శ్రీకాళహస్తి,నవంబర్ 22 ప్రభాతవార్త శ్రీకాళహస్తి రాజీవ్‌నగర్ లో అక్రమ ఆక్రమణల విచారణ మళ్ళీ మొదటి కొచ్చింది.శ్రీకాళహస్తి తహశీల్దార్ లక్ష్మీనారాయణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇక్కడ బినామి పట్టాలకు సంబంధించి 2009లో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి గెలిచిన తరువాత రాజీవ్ నగర్‌లో భారీగా అక్రమాలు జరిగాయని విచారణ కు ఆదేశించారు. అప్పటిలో జిల్లా అధికారుల పర్యవేక్షణలో జరిపిన విచారణలో అనర్హులకు పట్టాలు జారి చేసినట్లు గుర్తించి జిల్లా కలెక్టర్‌కు నివేదికలిచ్చారు. తరువాత అతీగతి లేదు. 2019 తరువాత వైకాపా ప్రభుత్వ హయాంలో ఒక సారి విచారణ జరిపారు.అప్పటిలో మున్సిపాలిటిలో పని చేస్తున్న ఓ చిరుద్యోగి ఇంట్లో వందలాది పట్టాలు బయట పడటం విచారణలు,పోలీసులు కేసులు చేసారు. దాంతో ఆ విచారణ అటకెక్కింది. అక్రమాల దుమ్ముదులుపుతామన్న పోలీసు, రెవెన్యూ అధికారులు బదలి అయ్యారు.

కొత్త ప్రభుత్వంలో ఎంఎల్ఏ ఆదేశాలతో . . . ఎన్నికల తరువాత శాసనసభ్యుడుగా బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత మరో సారి విచారణలు జరిపారు. ఇంటింటికి వెళ్ళి సర్వే జరిపారు. ఎవరు అసలు పట్టాదారులు, ఎవరు లబ్దిదారులు, ఎవరున్నారు అనే అంశాలపై సమగ్ర సర్వే జరిపారు. వేలాది పట్టాలు బోగస్ ఉన్నాయని కొందరు నాయకులు విచ్చల విడిగా విక్రయించారని ఇందులో కొందరు మీడియా పాత్ర కూడా ఉన్నట్లు నిగ్గుతేల్చారు.ఈ విచారణ ఏమైందో ఏమో కాని మళ్ళీ ఇప్పుడు తహశీల్దార్ విచారణ జరుపుతామని ప్రకటించారు.అధికారులు,పాలకుతీరు పాత కాలంలో సామెతలా'రెడ్డొచ్చే మొదలెట్టు అన్నట్లు' మారింది.

ఎన్ని సార్లు విచారణలు? శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో రాజీవ్‌నగర్ శాటిలైట్ సిటిని ఏర్పాటు చేసారని ఇక్కడ సుమారు7వేల మంది నిరుపేదలకు 2007లో పట్టాలు ఇస్తే వాటిలో సుమారు 2700 అనర్హులకు ఇచ్చినట్లు 2012లో బయట పడిందన్నారు.వాటి మీద చర్యలు తీసుకోవాలని తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి పలుమార్లు జిల్లా రెవెన్యూ అధికారులకు సూచించారన్నారు. కానీ అమలు చేయక పోవటంతో 2019 నుంచి 2024 వరకు అధికారి చేపట్టిన పాలకులు,వారి అనుచరులు విచ్చల విడిగా ఇక్కడ వ్యాపారం సాగించారని పేదల పట్టాలను అక్రమించుకొని జేబులు నింపుకున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.

అయితే రాజీవ్‌నగర్‌లో అక్రమ ఆక్రమణలు, కట్టడాలను ఈ ఏడాది జూన్ మాసంలో తొలగింపు కార్యక్రమాలు చేపట్టారు. రోడ్డు పక్కన ఉన్న కట్టడాలను తొలగించారు.సెప్టెంబర్‌లో 54 బృందాలు రాజీవ్‌నగర్‌లోని 6300 ఇళ్ల స్థలాలు ఉన్నాయని సుమారు 2వేల మంది పట్టాలు పొంది, పునాదులు వేసిన వారి ఆచూకి తెలియదని నిర్ధారించారు.



రాజీవ్‌నగర్, ఇన్‌సెట్‌లో తహశీల్దార్

30లోపల అవకాశం: శ్రీకాళహస్తి రాజీవ్‌నగర్‌లో పట్టాల వివాదానికి సంబంధించి ప్రస్తుత తహశీల్దార్ లక్ష్మీనారాయణ గతంలో ప్రభుత్వం నిబంధనల మేరకు పట్టాలు పొంది కొందరు విక్రయించుకున్నారు. కొన్ని ఆక్రమణలకు గురైంది. ఇక పలు కారణాల చేత ఇళ్ల నిర్మాణాలను చేపట్టలేక పోయారు. అ లాంటి బాధితులు ఈ నెల 30లోపల వివరాలు సమర్పించాలని ఆదేశించారు. లేని పక్షంలో రెవెన్యూ అధికారులు అనర్హతగా భావించి ఆ పట్టాలను రద్దు చేస్తామని ప్రకటించారు. ఈ వివరాలు అందించుటకు శ్రీకాళహస్తి రెవెన్యూ కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ లక్ష్మీనారాయణ ప్రకటించారు. మరి ఈ విచారణ ఎంత వరకు వస్తుందో వేచి చూడాలి!

సత్యసాయి విశ్వవిద్యాలయ పరిశోధనలు అమోఘం

- యూఎస్ నేషనల్ సైన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ సేతు రామన్ పంచనాథన్

పుట్టపర్తి టౌన్ నవంబర్ 22 ప్రభాతవార్త శ్రీ సత్యసాయి విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు పరిశోధనలతో పాటు సేవలు నేర్పించడంలో అధ్యాపకులు ప్రదర్శిస్తున్న తీరు అమోఘమని యూఎస్ నేషనల్ సైన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ సేతురామన్ పంచనాథన్ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి బాబా 99వ జయంతి వేడుకలలో భాగంగా శుక్రవారం ప్రశాంతి నిలయంలోని పూర్ణచంద్ర ఆడిటోరియంలో శ్రీ సత్యసాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైయర్ లర్నింగ్ 43వ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. దీనికి మునుపు హైయర్ లర్నింగ్ విద్యార్థులు ట్రస్ట్ సభ్యులను, అధ్యాపక బృందాన్ని ప్రత్యేక కవాతు ద్వారా వేదిక వద్దకు తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సేతు రామన్ పంచనాథన్ మాట్లాడుతూ సత్యసాయి విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు చేస్తున్న పరిశోధనలు ప్రపంచస్థాయి గుర్తింపుని తెచ్చిపెడుతున్నాయన్నారు. అదే స్థాయిలో విద్యార్థులు చేస్తున్న సేవలు అమోఘం అన్నారు. సత్య సాయి బాబా మానవతా విలువలతో కూడిన విద్యను విద్యాసంస్థలను స్థాపించి వాటి ద్వారా ఉత్తమ విలువలను కలిగిన విద్యార్థులను ప్రపంచానికి అందజేస్తున్నారన్నారు. సత్య సాయి బాబా ఆశయాలను సేవలను కొనసాగిస్తూ విద్య, వైద్య, ఆధ్యాత్మిక విభాగాల ద్వారా ట్రస్ట్ చేపడుతున్న సేవలు అబ్బురపరిచేవి అని కొనియాడారు. సత్యసాయిబాబా ఆశయ సాధన కోసం విద్యార్థులు సైతం చేస్తున్న కృషి తదుపరి తరాలకు ఆదర్శనీయమన్నారు. సత్యసాయి విశ్వవిద్యాలయంలో 463 మంది విద్యార్థులు డిగ్రీలలో ప్రవేశం పొందగా వారిలో 22 మంది బంగారు పథకాలు 14 మంది పిహెచ్‌డిలను శ్రీ సత్య సాయి విశ్వవిద్యాలయ చాన్సులర్ చక్రవర్తి తో పాటు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాఘవేంద్రప్రసాద్ అందజేశారు. అనంతరం గతంలో భగవాన్ సత్యసాయి బాబా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన మాటలను వీక్షణ పరికరాల ద్వారా వినిపించారు. వైస్ ఛాన్సలర్ రాఘవేంద్రప్రసాద్ విశ్వవిద్యాలయం యొక్క పురోగతిని ప్రదర్శిస్తూ వార్షిక నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, ట్రస్ట్ సభ్యులు ఎస్.ఎస్.నాగానంద్, టీ.కే.కే.భగవత్, డాక్టర్ మోహన్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రర్, డీన్, అధ్యాపక బృందం, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థినికి పట్టాలను అందజేస్తున్న ఛాన్సలర్ చక్రవర్తి

ప్రభాస్ ఎవరో నాకు ఇప్పటికీ తెలియదు

ఆ ప్రచారంలో ఏ మాత్రం వాస్తవం లేదు: షర్మిల

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబరు22: ప్రభాస్ ఎవరో తనకు ఇప్పటికీ తెలియదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల స్పష్టం చేశారు. ఏపీ మాజీ సీఎం జగన్‌కు పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ 1,750 కోట్ల రూపాయల లంచం ఇచ్చినట్లు అమెరికా ఏజెన్సీల దర్యాప్తులో వెల్లడైన నేపథ్యంలో శుక్రవారం ఆమె హైదరాబాద్‌లో మీడియాతో మట్లాడారు. జగన్ తన సొంత ప్రయోజనాల కోసం తల్లి, చెల్లి పేర్లను కూడా వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. తనపై బాలకృష్ణ ఇంటి ఐడి నుంచి దుష్ప్రచారం జరిగినట్లు ఓ వీడియో చూపించిన జగన్‌మోహన్‌రెడ్డి, సిస్టమ్ ఐపీ అడ్రస్ నుంచి తప్పుడు ప్రచారం జరిగిందని నమ్మితే, ఐదేళ్లు సీఎంగా ఉండి ఏమీ చేశారని జగన్ ను ఉద్దేశిస్తూ ప్రశ్నించారు.బాలకృష్ణ మీద ఎందుకు విచారణ చేపట్టలేదని షర్మిల నిలదీశారు. ఇప్పుడు చెల్లెలిపై ప్రేమ ఉన్నట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారంపై చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ సీపీకి ఫిర్యాదు చేసిన వెంటనే ఎందుకు స్పందించలేదని వ్యాఖ్యానించారు. ఫిర్యాదు చేసినప్పుడు కూడా ప్రభాస్ ఎవరో తెలియదని చెప్పానని గుర్తుచేశారు. ప్రభాస్ కు తనకు సంబంధం ఉందని జరిగిన ప్రచారంలో ఏ మాత్రం వాస్తవం లేదని, పిల్లలపై ఒట్టేసి చెబుతున్నానని పేర్కొన్నారు. ప్రభాస్‌ను తాను నేరుగా ఎప్పుడూ చూడలేదని అన్నారు. నేను ప్రభాస్ అనే వ్యక్తిని ఇప్పటి వరకూ చూడలేదు. నా బిడ్డలపై ప్రమాణం చేసి చెబుతున్నా. ఆయన ఎవరో నాకు ఇప్పటికీ తెలియదు. ఆయనతో నాకు ఎలాంటి సంబంధం లేదు. జగన్‌కు ఇవ్వన్నీ తెలిసి కూడా తనకు వ్యక్తిత్వం లేనట్లు ప్రచారం చేయించారని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభాస్‌తో సంబంధం ఉన్నట్లు గత ఐదేళ్లుగా జగన్ తన సైతాన్ సైన్యంతో సామాజిక మాధ్యమాల్లో విమర్శలు చేయించింది నిజం కాదా ? అని వ్యాఖ్యానించారు. మీకు చెల్లెలిపై ప్రేమ ఉందా? అసలు మీకు సిగ్గు ఉందా? అంటూ జగన్ ఉద్దేశిస్తూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మళ్లీ తన వీడియోనే ప్లే చేసి, జగన్‌కు మైలేజీ వచ్చేటట్లు వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. జగన్ తన స్వార్థం కోసం అమ్మపై కేసు పెడతారని, నాన్న పేరు సీబీఐ ఛార్జ్‌షీట్‌లో పెడతారని అన్నారు. జగన్‌మోహన్ రెడ్డి మోదీకి దత్తపుత్రుడని ఆరోపించారు. మీకు మీరే సాటి అంటూ తీవ్ర స్థాయిలో జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

మార్కింగ్ ఇవ్వకుంటే పనులు ఎలా చేసేది

-మినీ గోకులాల లబ్ధిదారుల గగ్గోలు

సోమల, నవంబర్ 22 ప్రభాతవార్త : మినీ గోకులాలు మంజూరు అయ్యి 20 రోజులు గడిస్తున సంబంధిత అధికారులు ఇంతవరకు మార్కింగ్ ఇవ్వకపోవడంపై రైతులు అధికారుల ఎదుట తమ గోడును వెళ్ళబోసుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం మినీ గోకులాలు మంజూరు అయిన లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ ఏడి శ్రీనివాసరావు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు గోకులాల్ మంజూరు అయిన ప్రతి ఒక్కరికి మార్కింగ్ ఇచ్చి పనులు త్వరత గతన పూర్తయ్యేలా చూడాలని కోరారు. మండలానికి 50 గోకులాలు మంజూరైన 20 గోకులాలకు ఇంతవరకు మార్కింగ్ ఇవ్వకపోవడంపై రైతులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ త్వరితగతన నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశాలు ఇస్తున్న కిందిస్థాయి సిబ్బంది పట్టించుకోకపోవడంతో వారు కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఏడి శ్రీనివాసరావు జోకర్యం చేసుకొని లబ్ధిదారులందరికీ న్యాయం చేస్తామన్నారు.

సంస్కృత వర్సిటీలో... డ్రగ్స్‌ప్యాకెట్లు లభ్యం!

- ఒడిశాకు చెందిన విద్యార్థి ప్రధాన సూత్రధారిగా గుర్తింపు

తిరుపతి విద్య, నవంబర్ 22 ప్రభాతవార్త: తిరుపతి జాతీయ సంస్కృత వర్సిటీలో డ్రగ్స్ కలకలం రేపాయి.వర్సిటీలో యూజీ చదువుతూ హాస్టల్ లో ఉంటున్న ఒడిస్సాకు చెందిన శతపథి అనే విద్యార్థి ప్రధాన సూత్రధారిగా గుర్తించారు. ఇటీవల తన స్వగ్రామం ఒరిస్సా నుంచి గంజాయి ప్యాకెట్లు తీసుకవచ్చి అదే వర్సిటీలో చదువుతున్న విజయవాడకు చెందిన ఆంజనేయులు అనే విద్యార్థి ద్వారా సుమారు 16 ప్యాకెట్ల గంజాయి తోటి విద్యార్థులకు విక్రయించినట్లు సుమాచారం. ఈవిషయంపై వర్సిటీ వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, రిజిస్ట్రార్ రమశ్రీ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ సంస్కృత వర్సిటీల్లో గతంలో ఎన్నడూ డ్రగ్స్, గంజాయి ప్రస్తావన వినబడిన దాశాలాలు లేవన్నారు. ప్రస్తుతం యూజీ పరీక్షలు జరుగుతన్న నేపథ్యంలో హాస్టల్ విద్యార్థులు కొందరు పరీక్షలకు గైర్హాజరవడం జరిగిందన్నారు. పరీక్షలకు హాజరుకాని విద్యార్థులను గుర్తించే క్రమంలో హాస్టల్స్ లో చీఫ్ వార్డన్ తనిఖీ చేపట్టారని చెప్పారు.

వరుస దొంగతనాల కేసులను ఛేదించిన పోలీసులు

- 110 గ్రాముల బంగారం, 90 గ్రాముల వెండి, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం - డీఎస్పీ సీహెచ్‌వి సుబ్రహ్మణ్యం

కందుకూరు (నెల్లూరు), నవంబర్ 22, ప్రభాతవార్త కందుకూరు నియోజకవర్గ పరిధిలోని వలేటివారిపాలెం మండలంలో ఇటీవల జరిగిన వరుస దొంగతనాల కేసును కందుకూరు పోలీసులు చేధించారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ సీహెచ్‌వి సుబ్రహ్మణ్యం విలేకర్ల సమావేశంలో పూర్తి వివరాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలేటివారిపాలెం మండలం అయ్యవారిపల్లి గ్రామంలో ఈనెల 7న మద్దులూరి ప్రభాకర్ ఇంటికి తాళం వేసిన సందర్భంలో తలుపు పగలగొట్టి బీరువాలో ఉన్న సుమారు 83 గ్రాముల బంగారం దొంగతనం చేసి వాహనంపై గుంటూరుకు చెందిన పాత నేరస్తులు చిల్లర సురేష్, కావలి బాలకృష్ణారెడ్డి నగర్‌కు చెందిన సయ్యద్ ఫయాజ్ వెళ్లారని అన్నారు. వీరు పాత నేరస్తులని పేర్కొన్నారు. అదే విధంగా జులై నెలలో వలేటివారిపాలెం మండల పరిధిలోని బడేవారిపాలెం గ్రామంలో పొడపాటి రమణమ్మ ఇంటికి తాళం వేసి ఉండగా తలుపులు పగలగొట్టి దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. ఈ దొంగతనాలను ఛాలెంజ్‌గా తీసుకున్న జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశానుసారం గుడ్లూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.మంగారావు వేలేటివారిపాలెం మండల ఎస్సై మదిరి నాయుడు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది శుక్రవారం ఇరువురు నిందితులు పామూరు రోడ్డు కూడలి వద్ద సంచరిస్తూ ఉండగా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేశారని తెలిపారు. భాగంగా దొంగలించబడిన 110 గ్రాముల బంగారు 900 గ్రాముల వెండి, ఒక ద్విచక్ర వాహనం స్వాధీన పరుచుకున్నట్లు న్యాయస్థానం ముందు హాజరు పరిచినట్లు డీఎస్పీ తెలిపారు.

రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ(పీఏసీ) కొత్త ఛైర్మన్ గా జనసేన ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు

విజయవాడ,నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ(పీఏసీ) కొత్త ఛైర్మన్ గా జనసేన ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ఎన్నికయ్యారు. పీఏసీ సభ్యులుగా శ్రీరామ్ రాజ్ గోపాల్, బీవీ జయనాగేశ్వరరెడ్డి, ఆరిమిల్లి రాధాకృష్ణ, అశోక్ రెడ్డి, బూర్ల రామాంజనేయులు, నక్కా ఆనంద్ బాబు, కోళ్ల లలితకుమారి, విష్ణుకుమార్ రాజు ఎన్నికయ్యారు. ఏపీ అసెంబ్లీ లాబీలో పీఏసీ సభ్యత్వానికి శుక్రవారం ఓటింగ్ జరగిందిజ బ్యాలెట్ పద్ధతిలో సభ జరిగే సమయంలోనే పోలింగ్ ప్రక్రియ జరుగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నారా, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో సహా మంత్రులు,ఎంఎల్ఏలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాధారణ పద్దుల కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరుగుతుంది. అయితే ఈ పర్యాయం తొలిసారిగా పీఏసీ సభ్యులకు ఎన్నిక జరుగుతోంది. మొత్తం 12 మంది సభ్యుల పదవులకు ఎన్నిక జరిగింది.బలం లేకపోయినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బరిలోకి దిగింది. ఆ పార్టీ తరఫున పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నామినేషన్ వేశారు. దీంతో ఎన్నిక అనివార్యంగా మారింది. తెలుగుదేశం తరఫున శ్రీరాం రాజగోపాల్, బీవీ జయ నాగేశ్వరరెడ్డి, అరిమిల్లి రాధా కృష్ణ, అశోక్ రెడ్డి, బూర్ల రామాంజనేయులు, నక్కా ఆనంద్ బాబు, కోళ్ల లలితకుమారి నామినేషన్‌లు వేశారు. అలాగే జనసేన పార్టీ తరఫున పీఏసీ సభ్యత్వానికి పులపర్తి ఆంజనేయులు నామినేషన్ వేశారు. కాగా పీఏసీ చైర్మన్ పదవి జనసేన నుంచి భీమవరం ఎమ్మెల్యే పులపర్తి ఆంజనేయులుకు దక్కే అవకాశం ఉంది. ఇప్పటికే కూటమి నేతలు ఆంజనేయులును అంతర్గతంగా ఖరారు చేశారు. ఆయన 3 సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. మరోవైపు బీజేపీ తరఫున పీఏసీ సభ్యత్వానికి విష్ణు కుమార్ రాజు నామినేషన్ వేశారు. అసెంబ్లీ ఆర్థిక కమిటీల్లో (పీఏసీ) సభ్యుల ఎన్నికకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఒక్కొక్కరుగా ఎమ్మెల్యేలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఏ ఎమ్మెల్యే ఎవరికి ఏ సంఖ్య క్రమంలో ఓటు వేయాలో ఎన్డీఏ కూటమి విప్‌లకు బాధ్యత అప్పగించింది. ప్రజాఎ ద్దులు(పీఏసీ) అంచనాలు(ఎస్టిమేట్స్), ప్రభుత్వ రంగ సంస్థల(పీయూసీ) కమిటీలకు పోలింగ్ జరుగుతోంది. అసెంబ్లీ కమిటీ హాలు లో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ జరుగింది. ఎమ్మెల్యేలు ప్రాధాన్య ఓట్ల విధానంలో బ్యాలెట్ పత్రాలపై వారి ఓట్లు నమోదు చేయనున్నారు. అసెంబ్లీ ఆర్థిక కమిటీల్లో ఏదైనా పార్టీ నుంచి ఒక సభ్యుడు ఎన్నికవ్వాలంటే ఆ పార్టీకి శాసనసభలో ఉండాల్సిన కనీస సంఖ్యాబలం 18. సంఖ్యాబలంతో మూడు కమిటీలకు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలు నామినేషన్లు దాఖలు చేశారు.

ప్రభుత్వ సిబ్బంది ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు

23-11Pg5exN.qxd:23-11Pg5exN.qxd 1/1/02 6:12 AM Page 1

మహా 'సిఎం' ఎవరు?

ఎవరికివారే తామే అంటున్న కూటమి నేతలు

ముంబయి, నవంబరు 22: ఓట్లలెక్కింపు దగ్గరకు వచ్చిన తరుణంలో ఇపుడు మహారాష్ట్రలో ఎవరు ముఖ్యమంత్రి అవుతారన్నది చర్చనీయాంశంగా మారింది. పార్టీల సమాహారంగా మారిన రెండువైపులా ఎవరికివారే తమకే అవకాశం అని చెప్పేసుకుంటున్నారు. అటు మహాయుతిపరంగా చూస్తే ఇద్దరు ముఖ్యమంత్రులు ఇప్పటికే పదవుల్లో కొనసాగారు.మరో డిప్యూటిసిఎం ఈసారి ఎలాగైనా తనకే రావాలన్న లక్ష్యంతోఉన్నారు. ఇక కాంగ్రెస్ ఆధ్వర్యంలోని మహావికాస్ అగాఢి పరంగాచూస్తే ఎవరు ముఖ్యమంత్రి అవుతారన్నది అంతుబట్టకుండా ఉంది. గతంలో ఎంవిఎ కూటమికి శివసేన ఠాకరే తరపున ఉద్ధవ్ ఠాకరే నేతృత్వం వహించిన సంగతి తెలిసిందే. 288 మంది సభ్యులున్న అసెంబ్లీకి పోలింగ్ ఒకే విడతగా ముగిసి సంగతి తెలిసందే. అటు ఎంవిఎ, ఇటు మహాయుతి ఎవరికివారే తమదే గెలుపు అని జోస్యంచెప్పుకుంటున్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే కాంగ్రెస్ చీఫ్ నానాపాటోల్ మాట్లాడుతూ మహారాష్ట్రలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎంవిఎ ప్రభుత్వం ఏర్పడుతుందని చెప్పారు. పోలింగ్ తీరును చూస్తేనే కాంగ్రెస్ గెలుపు ఖాయం అని స్పష్టం అయిందని చెప్పుకొచ్చారు. అదే మిత్రపక్షం శివసేనలో కీలకనేత

సంజయ్‌రౌత్‌మాట్లాడుతూ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరన్నది మిత్రులందరూ కలిసి ఖాయం చేస్తారని ఎంవిఎ మెజార్టీ సాధించిన తర్వాత జరిగే సమావేశంలో నిర్ణయిస్తామన్నారు. రాజ్యసభ ఎంపి కూడా అయిన సంజయ్‌రౌత్‌మాట్లాడుతూ కాంగ్రెస్ హైకమాండ్ ఒకవేళ సిఎం అభ్యర్థి నానా పాటోల్ అని చెప్పి ఉండవచ్చని అందుకే ఆయన అలా మాట్లాడి ఉండవచ్చన్నారు. మెజార్టీ ఎగ్జిట్‌పోల్స్ మహాయుతి అధికారం చేపడుతుందని చెప్పినా ఇపుడు ఆ కూటమిలో ముఖ్యమంత్రి ఎవరవుతారన్నది సందేహమే. బిజెపి హైకమాండ్ చేతుల్లోనే నిర్ణయం ఉంటుంది.శివసేనను చీల్చి ప్రత్యేక కూటమిగా ఏర్పడి బిజెపికి మద్దతు ఇవ్వడంతో ముఖ్యమంత్రిగా పనిచేసారు. అయినా కూడా ట్రాక్ మారకూడదన్న లక్ష్యంతో బిజెపి అంతకుముందు సీఎంగా పనిచేసిన దేవేంద్ర ఫడ్నవిస్‌నే డిప్యూ టి సిఎంగా ఉండాలని కోరడంతో అనివారనయంగా ఒప్పుకోవాల్సి వచ్చింది. అయితే షిండే ఎన ప్రతినిధి సంజయ్ శిర్సత్ మాట్లాడుతూ అసెంబ్లీఎన్నికల్లో ఏక్‌నాథ్‌షిండే ముఖ్యమంత్రి అవుతారన్న లక్ష్యంతోనే ప్రచారంచేసినట్లు చెప్పారు. ఓటర్లు షిండేకే మొగ్గుచూపించారని అందువల్ల మహారాష్ట్ర సీఎంగా షిండే సరైన వ్యక్తి అని ఆయన అన్నారు. ఇక బిజెపినేత ప్రవీన్ డారేకార్ మాట్లాడుతూ డిప్యూట సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ ఈసారి మహారాష్ట్ర సీఎం కావడం ఖాయం అని అన్నారు. ఎన్సీ ఈపీ నేత అమోల్ మితకారి మాత్రం తమ పార్టీ అధినేత డిప్యూటి సిఎం అజిత్‌పవార్ సీఎం అయ్యేందుకు అన్ని అర్హతలున్న నాయకుడని అన్నారు. ఎన్నికల ఫలితాలు ఎలా వచ్చినా మా ఎన్సీపీ కింగ్ మేకర్‌గా నిలుస్తుందని మిత్‌కారి అన్నారు. అయితే ఫడ్నవిస్ మాట్లాడుతూ మహాయుతిలోని అన్ని పార్టీలు సమిష్టిగా కూర్చుని సీఎం అభ్యర్థిని నిర్ణయిస్తారన్నారు.ఎంవిఎలో ఉన్న చీలికల దృష్ట్యా డారేకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎంపి ప్రణీతి షిండే ఆమె తండ్రి సుశీల్‌కుమార్ షిండే ఉద్ధవ్‌ఠాకరే నామినీకి వ్యతిరేకంగా స్వతంత్ర అభ్యర్థిని బలపరిచిన అంశాన్ని గుర్తుచేసారు. సోలాపూర్ జిల్లాలోనే ఒక అభ్యర్థికి ఈ పరిస్థితి ఎదురయిందన్నారు. ఇలాంటి అంతర్గత వైషమ్యాలు ఎంవిఎను ఇప్పటికీ ఎప్పటికీ వదలవని అందువల్లనే బిజెపికి మరింత సులువవుతుందని అన్నారు.అంతర్గతంగా చర్చలు లేకుండా సీఎం అభ్యర్థిని ఎలానిర్ణయిస్తారన్నారు. నానా పాటోల్‌కు సీఎంకావాలన్న అభిలాష ఎక్కువ ఉండవచ్చని,అయితే ఆయన కలలు ముంగేరీ లాల్‌కే హసీన్ సప్నే వంటివేనన్నారు. అయితే ఎగ్జిట్ పోల్స్ తుదినిర్ణయంకానేకాదని అత్యధికంగా మహాయుతి విజయం ఖాయమని చెప్పారన్నారు.

నాటి కాంగ్రెస్ విధానాలే నేటి అశాంతికి మూలం

కాంగ్రెస్‌నేతల విమర్శలపై జెపి నడ్డా ధ్వజం

న్యూఢిల్లీ, నవంబరు 22: మణిపూర్‌లో నేటి అలర్లకు ప్రధాన కారణం కాంగ్రెస్ ధోరణులేనని, అక్రమ చొరబాటుదారులనుప్రోత్సహించింది కాంగ్రెస్ పార్టీయేనని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా ఆరెఒపించారు. మణిపూర్ అశాంతిని కాంగ్రెస్ రాజకీయంగా లబ్ది పొందాలనుకుంటున్నదని, మల్లిఖార్జున్ ఖర్గే రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలని కోరడం చూస్తుంటే ఆనాడు ప్రోత్సహించిన విధానాలనుమళ్లీ పునరుద్ధరించాలన్నట్లుగా ఉందని అన్నారు. మణిపూర్‌పరంగా కేంద్రం విఫలం అయిందని ఖర్గే చెప్పడం విడ్డూరంగా ఉందని ఆనాడు కాంగ్రెస్ హయాంలోనే స్థానిక సమస్యలను నిర్లక్ష్యంచేయడం వల్లనే ఇపుడు ఈపరిస్థితి వచ్చిందని అన్నారు. మణిపూర్ సమస్యను సంచలనంచేసేందుకు కాంగ్రెస్ పార్టీపదేపదే విఫల యత్నంచేసిందని చెప్పిన నడ్డా ముందుమణిపూర్‌లో శాంతిస్థాపన లక్ష్యంగానే పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. విదేశీ మిలిటెంట్లకు భారత్‌లో చొరబాట్లు ప్రోత్సహించిన కాంగ్రెస్ ఇపుడు మణిపూర్‌పై మొసలి కన్నీరు కారుస్తోందన్నారు. ఆనాటి హోంమంత్రి పి.చిదంబరం అప్పటి మిలిటెంట్ ఏజెన్సీలతో సంతకాలు చేసిన సంగతిని మరిచిపోవద్దని నడ్డా ధ్వజమెత్తారు. ఆదేశంలో అరెస్టులు తప్పించుకునేందుకు మిలిటెంట్లు అందరూ భారత్‌లో చొరబడుతున్నారని, ఆనాడు కాంగ్రెస్ వారిని ప్రోత్సహించిందని, ఇపుడు తమ ప్రభుత్వం వాటిని కట్టడిచేస్తున్నట్లు వెల్లడిచేసింది. కాంగ్రెస్ చేసిన తప్పిదాలను ఇపుడు తమ ప్రభుత్వం సరిచేస్తోందని, మొత్తం ప్రభుత్వ యంత్రాంగం మణిపూర్‌లో శాంతిని తీసుకువచ్చేందుకు కృషిచేస్తోందని అన్నారు. ఎన్ఐఎ దర్యాప్తు ముమ్మరం అవుతున్నదని దేశంలోనే అత్యంత సమర్థవంతమైన ఏజెన్సీ ఎన్ఐఎ అని ఆయన కితాబునిచ్చారు. ఇలాంటి కల్లబొల్లి కబుర్లతోప్రజల్లోకి వెళ్లడం మానుకోవాలని ఆయన అన్నారు. యుపిఎ హయాంలో అనాలోచిన విధానాలే నేటి అశాంతికి కారణం అయ్యాయన్నారు. ఈశాన్యప్రాంతం గడచిన పదేళ్లలోనే ఆర్థికవ్యవస్థపరంగాను, భద్రత, హెల్త్‌కేర్, విద్య పరంగా ఎంతో వృద్ధిని సాధించిందని మోడీ ప్రభుత్వ హయాంలోనే ఇది సాధ్యం అయిందన్నారు.

మణిపూర్‌కు మరో పదివేల కేంద్ర బలగాలు

ఇంపాల్, నవంబరు 22: మణిపూర్‌లో రగులుతున్న జాతుల మధ్యవైరం కట్టడికోసం కేంద్రం మరో పదివేలమంది సైనికులను పంపిస్తున్నట్లు ప్రకటించింది. మొత్తం కేంద్ర దళాలు 288 కంపెనీలవరకూ ఉన్నట్లు తేలింది. ప్రస్తుతం ఉన్న దళాలకు తోడు 90 కంపెనీల సిబ్బందిని పంపించామని, మొత్తం 10,800 మందివరకూ కేంద్ర బలగాలున్నాయని, మణిపూర్‌లో మొత్తం 288 కంపెనీలు మోహరించినట్లు మణిపూర్ భద్రతా సలహాదారు కుల్దీప్ సింగ్ విలేకరులకు తెలిపారు. పౌరుల ఆస్తులు, వారి ప్రాణ రక్షణ కోసమే మేం బలగాలను పంపిస్తున్నట్లు తెలిపారు. వీరందరినీ సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాలకు తరలిస్తున్నట్లుచెప్పారు. మణిపూర్‌లో జాతులవైరం తీవ్రంగా ఉన్న ప్రాంతాలు మొత్తం కవర్‌చేస్తామని, పరిస్థితిని తక్షణమే అదుపులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో ఉన్నట్లు భద్రతా సలహాదారు చెప్పారు.

ఎంవిఎ నేతలందరూ కలిస్తే ఒక్కరోజులోనే సీఎం అభ్యర్థి నిర్ణయం: పైలట్

న్యూఢిల్లీ, నవంబరు 22: ఎంవిఎ కూటమిలో ఉన్న పార్టీల నేతలందరూ సమిష్టి ఆలోచనలతో ఉంటే ఒక్కరోజులోనే తమ కూటమి సిఎం అభ్యర్థి నిర్ణయం అవుతుందని మహారాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఎఐసిసి ప్రధాన కార్యదర్శి సచిన్‌పైలట్ అన్నారు. కూటమి భాగస్వామ్య పార్టీలన్నీ కలిసి సమిష్టిగా కూర్చుని సీఎం అభ్యర్థిని నిర్ణయిస్తారని, ఓట్లలెక్కింపుముగిసిన తర్వాత ఫలితాల ఆధారంగానే తమ కూటమి భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందన్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో పార్టీ ఆయన్ను మరాఠ్వాడా ప్రాంతానికి ఇన్‌ఛార్జిగా నియమించింది. మహారాష్ట్ర, జార్ఖండ్‌లలో విస్తృతంగా ఆయన ప్రచారం నిర్వహించారు. హర్యానా ఓటమి తర్వాత పార్టీ పాఠాలునేర్చుకుని మరింతగా ప్రజల్లోకి వెళ్లిందని, మహారాష్ట్ర, జార్ఖండ్‌ల పరంగా చూస్తే అక్కడిపరిస్థితి వేరు అని ఆయన

చెపు తున్నారు. ఓటర్లలో మహారాష్ట్రలో మార్పు రావాలని కోరుకుంటున్నారని, డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వారి ఆకాంక్షలమేరకు నడవడంలేదని తెలుసుకున్నారన్నారు. అందువల్లనే ఎంవిఎకు మొగ్గుచూపించారన్నారు. మహారాష్ట్రలో ప్రభుత్వ మార్పిడి తథ్యమని పైలట్ స్పష్టం చేసారు. 55 బహిరంగసభలు నిర్వహించామని, వాటిలో రెండు డజన్లకుపైగా మహారాష్ట్రలోనే ఉన్నాయన్నారు. జార్ఖండ్‌లో సిట్టింగ్ సీఎంను జైలుకు పంపించాలనినిర్ణయించారని, చివరకు న్యాయం జరిగిందని సుప్రీంకోర్టు ఊరట కల్పించిందన్నారు. బిజెపికి జార్ఖండ్‌లో ఛాన్స్ లేనేలేదన్నారు. రెండురాష్ట్రాల్లో కూడా ఇండియా కూటమినేతలు అధికారంలోకి వస్తారన్నారు. రెండు రాష్ట్రాల్లోను ఇండియా కూటమి గెలిచిన పక్షంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాన్ని స్థిరంగా ఉంచాలా, అస్థిరపరచాలా అన్నది మాచేతుల్లో లేదని వారి కూటమిలో ఉన్న వివాదాలే అందుకు దారితీసినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. అనేక అంశాల్లో ఎన్డీయేమిత్రులు ఏకాభిప్రాయంతో లేరని, పార్లమెంటులో ప్రవేశపెట్టిన కొన్ని బిల్లులు అందుకే విత్‌డ్రా అయ్యాయన్నారు. గడచిన పదేళ్లలోకూడా ఇదేపరిస్థితి ఉందని అందువల్లనే ప్రజలు విసుగుచెంది మార్పును కోరుకుంటున్నారన్నారు.

జల్,విద్యుత్,వైద్యం, వయోవృద్ధులకు నెలసరి వెయ్యి..ఆప్ వచ్చే ఎన్నికలకు హామీలు

న్యూఢిల్లీ, నవంబరు 22: ఢిల్లీ అసెంబ్లీఎన్నికలు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరుగనున్న సందర్భంలో ఆప్ పార్టీ ఇప్పటినుంచే కసరత్తులు ప్రారంభించింది. ఉచితాలపై చర్చా ప్రచారాన్ని ప్రారంభించింది. కేజ్రీవాల్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు పెరుగుతున్నప్పటికీ ఎన్నికలకు మాత్రం సమాయత్తం అవుతోంది. బిజెపి పరంగా ఉచితాలపై చర్చకు సవాల్‌చేసింది. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇచ్చిన ఉచితాలు ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం ఇచ్చిన ఉచితాలపై చర్చకు సవాల్‌చేస్తున్నది. కేజ్రీవాల్ మాట్లాడుతూ తమ పార్టీ జిల్లాస్థాయిలోను, బూత్‌స్థాయిలో కార్యకర్తలకు కూడా ఈ ప్రచారంతో ఓటర్లకు చేరువ అవుతుందని 65వేలకుపైగా బూత స్థాయిలో సమావేశాలునిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈసారి ఎన్నికల్లో ప్రజలకు ఉచిత విద్యుత్, మంచినీరు, విద్య, మొహల్లా క్లినిక్‌ల్లో ఉచిత వైద్యం, మహిళలకు బస్సు ప్రయాణం వయోవృద్ధులకు 1000 రూపాయలు ఆర్థికసాయం వంటివి ఉన్నాయి. గడచిన పదేళ్లలో ఢిల్లీ ఓటర్లకు బిజెపి ఏంచేసిందో గుర్తుచేసుకోవాలని ఇంటింటికీ ప్రచారంచేయాలని కేజ్రీవాల్ ప్రణాళిక వేసారు. అలాగే బిజెపి సుమారుగా 20 రాష్ట్రాల్లో అధికారంలో ఉందని మనం అమలుచేసిన ఉచితాలను ఏ ఒక్క రాష్ట్రంలోకూడా అమలుచేయలేదని కేజ్రీవాల్ వివరించారు. ఎందుకంటే బిజెపికి అమలుచేసే ఉద్దేశ్యమే లేదని అందువల్లనే అమలుచేయడం లేదని ఇపుడు మనం ఈ అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, హర్‌దీప్‌పురి కల్లబొల్లి హామీలు ఇస్తున్నారని, గడచిన ఎన్నికల్లో పూర్వాంచల్ ప్రజలకు ఇలాంటి హామీలే ఇచ్చారని అన్నారు. అనధికార కాలనీలకు రిజిస్ట్రేషన్లుచేస్తామని ప్రకటించారని, కనీసం ఒక్కటి కూడా ఐదేళ్లలో పూర్తి చేయలేదని అన్నారు.

ముందస్తు వ్యూహంతోనే ఎన్నికలకు వెళుతున్నామని 11 మంది అభ్యర్థులను అందుకే ముందుగా ప్రకటించామని కేజ్రీవాల్ గుర్తుచేసారు. ఇప్పటినుంచే ఆప్‌నుంచి బిజెపికి బిజెపి, కాంగ్రెస్‌లనుంచి ఆప్‌లోకి వలసలు ప్రారంభం కావడం ఆప్ ఎన్నికల రాజకీయాలను ప్రారంభించిందని ఈ వలసలు స్పష్టం చేస్తున్నాయి.

జాతీయ అత్యవసరపరిస్థితి విధించాలి

ఒకరిపై ఒకరు విమర్శలకు ఇది సమయం కాదు: ఢిల్లీ కాలుష్యంపై రాహుల్‌గాంధీ

న్యూఢిల్లీ, నవంబరు 22: దేశ రాజధాని ఢిల్లీ వాయుకాలుష్యం తీవ్రస్థాయికి చేరడంపై కాంగ్రెస్ ఎంపి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆందోళన వ్యక్తంచేసారు. వాయుకాలుష్యం పెరగడంపై అటు బిజెపి నేతృత్వంలోని కేంద్రం, ఢిల్లీలో ఆప్‌ప్రభుత్వం ఒకరిపై ఒకరు విమ ర్శలు చేసుకుంటున్నవేళ ఈ సంక్షోభం పరిష్కరించేందుకు అందరూ ఐక్యంగా స్పందించాలని రాహుల్‌గాంధీ పిలుపునిచ్చారు. ఢిల్లీలో కాలుష్య పరిస్థితులను జాతీయ అత్యవసరపరిస్థితిగా ఆయన పేర్కొన్నారు. ఇండియాగేట్‌వద్ద పర్యావరణవేత్త ఝూతో కలిసి మాట్లాడారు. ఉత్తర భారతంలో నమోదవుతున్న గాలి కాలుష్యంపై రాజకీయ విమర్శలు నిందలు వేసుకోడానికి ఇది సమయం కాదన్నారు. కాలుష్యనివారణకు తక్షణ సామూహిక చర్యలు అవసరమని పేర్కొన్నారు. కాలుష్యం కారణంగా తన కళ్లుకూడా మండుతున్నాయంటూ వ్యక్తిగత అనుభం వివరించారు.

వాయుకాలుష్యానికి సామాన్య ప్రజలే ఎక్కువ ప్రభావితులవుతున్నారని తెలిపారు. అత్యంత బలహీనవర్గాలు, పేదలపైనే వాయుకాలుష్యం వినా శకరమైన ప్రభావంచూపుతోందని, ఈ విషపూరితమైన గాలిని తప్పించుకోలేక అనేక కుటుంబాలు ఇబ్బందిపడుతున్నాయన్నారు. చిన్నారులు అనారోగ్యం పాలవుతున్నారని, ఉత్తరభారత్‌లో ఉన్నప రిస్థితులతో పర్యాటకం పడిపోయిందని, ప్రపంచంలో భారత్ ఖ్యాతి క్షీణిస్తోందని ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. కాలుష్యమేఘాలు వందల కిలోమీటర్లు విస్తరించాయని, యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వాలు, కంపెనీలు,నిపుణులు, పౌరులనుంచి జాతీయయస్థాయిలో సమిష్టి స్పందన అవసరమని రాజకీయ నిందలు కాదని, విషపూరితంగా మారుతున్న వాతావరణాన్ని పరిశుభ్రంచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్లమెంటు సమావేశాల్లో కూలంకషంగా చర్చించి పరిష్కార మార్గాలను గుర్తించాలనిసహచర ఎంపిలకుసూచించారు. వాయుకాలుష్యరూపంలోముంచుకొస్తున్న ముప్పును అరికట్టడానికి కలిసి కట్టుగావర్చించి నిర్ణయాలు తీసుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు.

ఇండో-అమెరికా సంబంధాలు పటిష్టం

అదానీ కేసు వల్ల తలెత్తిన సంక్షోభాన్ని అధిగమిస్తాం: వైట్‌హౌస్

వాషింగ్టన్, నవంబరు 22: ప్రముఖ పారిశ్రామికవేత్త, బిలియనీర్ గౌతమ్ అదానీపై అమెరికాలో కేసు నమోదవడం సంచలనంగా మారింది. సౌర విద్యుదుత్పత్తి సరఫరా ఒప్పందాలు చేసుకునేందుకు భారత్‌లో రూ. 2,029 కోట్ల లంచాలు ఇచ్చారని, ఆ సొమ్ము కోసం తప్పుడు సమాచారం ఇచ్చి అమెరికాలో నిధులు సేకరించారని అదానీ సహా 8 మందిపై కేసు నమోదైంది. దీనిపై తాజాగా అమెరికా అధ్యక్ష భవనం స్పందించింది. ఈ సంక్షోభాన్ని ఇరు దేశాలు అధిగమించగలవని విశ్వాసం వ్యక్తం చేసింది. శ్వేతసౌధం మీడియా కార్యదర్శి కరీన్ జీన్ పియర్ తన రోజువారీ మీడియా సమావేశంలో అదానీ గ్రూప్ వ్యవహారం గురించి స్పందించారు. 'అదానీపై కేసు నమోదైన విషయం మా దృష్టికి వచ్చింది.

ఈ ఆరోపణలపై సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్, న్యాయ శాఖనే సరైన సమాచారం ఇవ్వగలదు. భారత్-అమెరికా మధ్య సంబంధాలు ఎప్పటిలాగే బలంగా ఉన్నాయి. అనేక అంశాలపై పరస్పర సహకారం అందించుకుంటున్నాం. మిగతా సమస్యల మాదిరిగానే ప్రస్తుత సంక్షోభారాన్ని కూడా ఇరు దేశాలు అధిగమించగలవు. ఇరు దేశాల మధ్య బంధం బలమైన పునాదిపై నిలబడింది' అని కరీన్ విశ్వాసం వ్యక్తం చేశారు. లంచాల సొమ్ము కోసం తప్పుడు సమాచారమిచ్చి అమెరికాలో నిధులు సేకరించారని.. అదానీ గ్రూప్ ఛైర్మన్ అదానీతోపాటు సాగర్ అదానీ, వినీత్ ఎస్.జైన్, అజూర్ పవర్ సిఇఒ రంజిత్ గుప్తా ఈ లంచాల పథకానికి సూత్రధారులని పేర్కొంది. ఫారిన్ కరప్ట్ ప్రాక్టీసెస్ చట్టం (ఎఫ్‌సిపిఎ) కింద వీరికి సహకరించిన మరో ఐదుగురిపైనా కేసులు నమోదు చేసింది. ఈ కేసులో గౌతమ్ అదానీతో పాటు సాగర్ అదానీపైనా బుధవారం అమెరికాలో అరెస్టు వారంట్లు జారీ అయినట్లు కొన్ని వార్తా సంస్థలు వెల్లడించాయి. 20 యేళ్లలో 2 బిలియన్ డాలర్ల పొందేలా అధిక ధరకు సౌర విద్యుత్‌ను కొనుగోలు చేసేలా వీరంతా ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 'ఉన్నతస్థాయి' వర్గాలకు లంచాలు ఇచ్చినట్లు నివేదికలో ఆరోపణలు ఉన్నాయి.

భారత్ వెళ్లే వారికి అదనపు తనిఖీల నిలిపివేత

కెనడా ప్రభుత్వం వెల్లడి

ఒట్టావో, నవంబరు 22: భారత్ వెళ్లే ప్రయాణికులకు విమానాశ్రయాల్లో అదనపు తనిఖీలు చేపట్టడాన్ని విరమించుకుంది. కెనడా నుంచి భారత్ వెళ్లే వారికి అదనపు తనిఖీలు నిర్వహిస్తామని ఇటీవల ఆ దేశ మంత్రి తెలిపిన విషయం తెలిసిందే. అందుకోసం మిగతా ప్రయాణికుల్లా కాకుండా భారత్ వెళ్లే వారంతా కొన్ని గంటలు ముందుగానే విమానాశ్రయానికి చేరుకోవాలని సూచనలు కూడా చేసింది. తాజాగా ఈ నిర్ణయాన్ని విరమించుకుంటున్నట్లు ప్రకటించింది.

నవంబరు 1 నుంచి 19వ తేదీల మధ్య లో ఎయిర్ ఇండియా విమానాల్లో ప్రయాణిం చొద్దని ఖలిస్తానీ వేర్పాటువాది గుర్‌పత్వంత్ సింగ్ పన్నూ వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. భారత్‌లో సిక్కు వ్యతిరేక అల్లర్లకు 40 యేళ్లు పూర్తయిన సందర్భంగా ఎయిర్ ఇండియా విమానాలపై దాడి జరిగే అవకాశం ఉందని పన్నూ అన్నాడు. అందుకే ఆయా తేదీల్లో ఆ సంస్థ విమానాల్లో ప్రయాణిం చొద్దంటూ ఓ విడియో సందేశంలో పేర్కొన్నాడు.

ఈ నేపథ్యంలో కెనడా మంత్రి అనితా ఆనంద్ మాట్లాడుతూ 'ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా భారత్‌కు ప్రయాణించే వారికి అదనపు భద్రతా తనిఖీలను పెంచాం. ఈ చర్యలు అమలులో ఉన్నప్పుడు కొన్ని ఆలస్యాలు చోటుచేసుకోవచ్చు' అని మంత్రి వెల్లడించారు. ఇప్పుడు ఆ నిర్ణయాన్ని కెనడా ప్రభుత్వం వెనక్కి తీసుకుంది.

ఉక్రెయిన్ యుద్ధంలో ఉత్తర కొరియా సైనికులు

కిమ్‌కు రష్యా రిటర్న్ గిఫ్ట్: యాంటీ ఎయిర్ మిస్సైల్స్ సరఫరా

మాస్కో, నవంబరు 22:ఉక్రెయిన్‌తో జరుగుతోన్న యుద్ధంలో తన సైనికులను పంపి ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ రష్యాకు సహకరిస్తున్నారు. ఆయనకు రష్యా అధ్యక్షుడు పుతిన్ రిటర్న్ గిఫ్ట్ ఇచ్చారు. ఉత్తర కొరియాకు యాంటీ ఎయిర్ మిస్సైల్స్ సరఫరా చేశారని దక్షిణ కొరియాకు చెందిన ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలై వెయ్యి రోజులు దాటింది. కానీ ఇంతవరకు ముగింపు ఛాయలు కనిపించడం లేదు. ఇంకా చెప్పాలంటే.. ఉద్రిక్తలు ఎక్కువ అవుతున్నాయి. రష్యాకు సహకరించేందుకు ఉత్తర కొరియా 10 వేల మందికిపైగా సైనికులను పంపిందని అమెరికా, దక్షిణకొరియా వెల్లడించాయి. అందుకు ప్రతిగా కిమ్‌కు పుతిన్ ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందుతుందా..? అని అమెరికా దాని మిత్రదేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఈ తరుణంలో యాంటీ ఎయిర్ మిస్సైల్స్ అందినట్లు దక్షిణ కొరియా నేషనల్ సెక్యూరిటీ డైరెక్టర్ షిన్ వోన్సిక్ మీడియాకు వెల్లడించారు. అలాగే వివిధ రూపాల్లో ఆర్థిక సహాయం అందుతోందని చెప్పారు. అణ్వాయుధాలు, క్షిపణులకు సంబంధించిన అత్యాధునిక సాంకేతికతను కూడా రష్యా.. కొరియాకు బదలీ చేసే అవకాశాలు ఉన్నాయని సియోల్, వాషింగ్టన్ ఆందోళన వ్యక్తం చేశాయి. ఇదిలా ఉంటే.. ఉత్తర కొరియాకు ఇటీవల రష్యా మరి

కొన్ని గిఫ్ట్‌లు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఎలుగుబంట్లు, ఒక ఆఫ్రికన్ సింహం, బాతులు సహా వివిధ రకాల పక్షులు, జంతువులను అందించింది. కొరియా ప్రజలకు పుతిన్ ఇచ్చిన గిఫ్ట్ అంటూ ఈ చర్యను రష్యా అభివర్ణించింది. దీనికి సంబంధించి చిత్రాలు మీడియాలో చక్కర్లు కొట్టాయి. రష్యా, ఉత్తర కొరియా బంధం రోజురోజుకూ బలోపేతం అవుతోంది. శత్రుదేశం నుంచి దాడి జరిగితే ఈ రెండు దేశాలు ఒకదానికొకటి సహకరించుకునేలా రక్షణ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. జూన్‌లోనే దీనిపై సంతకాలు జరిగాయని ఉత్తర కొరియా మీడియా ఇటీవల వెల్లడించింది. ఈ యేడాది రష్యాలో కిమ్.. ఉత్తరకొరియాలో పుతిన్ పర్యటించిన సంగతి తెలిసిందే. 24 యేళ్లలో తొలిసారిగా ఉత్తర కొరియాలో రష్యా అధ్యక్షుడు పర్యటించారు. ఆ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ.. ఉత్తర కొరియాతో సైనిక-సాంకేతిక సహకారాన్ని అభివృద్ధిచేసుకొనే అంశాన్ని తోసిపుచ్చలేమన్నారు.

ట్రంప్ ఎలక్ట్రిక్ గిటార్ల వ్యాపారం!

ఒక్కొక్కటి 1250 నుంచి 1500 డాలర్లు

వాషింగ్టన్, నవంబరు 22: అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయన తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్నారు. అందులో భాగంగా ఎలక్ట్రిక్ గిటార్‌ల వ్యాపారాన్ని ప్రారంభించారు. అయితే ఆ గిటార్లలో కొన్నింటిపై ట్రంప్ సంతకం చేసినవి ఉన్నాయి. ట్రూత్ సోషల్ మీడియా వేదికగా ఆయన ఈ వ్యాపారాన్ని ప్రకటించారు. ఈ గిటార్‌కు సంబంధించిన పూర్తి వివరాలను ట్రంప్ గిటార్స్ వెబ్‌సైట్ వెల్లడించింది. మొత్తం 1,300 గిటార్లు విక్రయిస్తుండగా అందులో దాదాపు వెయ్యికిపైగా గిటార్లు సాధారణమైనవి. వాటిని 1,250 డాలర్ల నుంచి 1,500 డాలర్లకు విక్రయిస్తుంది. ట్రంప్ సంతకం చేసిన గిటార్లు సొంతం చేసుకోవాలంటే మాత్రం 10వేల డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. అయితే అవి కేవలం 275 మాత్రమే ఉండటం గమనార్హం. ఈ గిటార్‌లను ఎంతో ప్రత్యేకంగా రూపొందించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా గిటార్‌లలో అమెరికా జెండా, ఈగల్ బొమ్మలు ఆకర్షణీయంగా ఉన్నాయి. మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ అనే స్లోగన్‌ను ముత్యాలతో రాసి పొదిగినట్లు

వెబ్‌సైట్ పేర్కొంది. గిటార్‌లోని 45 నంబరు నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్‌ను సూచిస్తున్నది. ఇదిలా ఉండగా ట్రంప్ ఇటీవల తన చిత్రాన్ని ముద్రించిన యుఎస్‌డి 100 వెండి నాణేలను విక్రయించిన విషయం తెలిసిందే. దీంతోపాటు ఎన్నికల ప్రచారర్యాలీ లో భాగంగా ఆయన గాడ్ బ్లెస్ ది యూఎస్ఎ బైబిల్ అనే పుస్తకాలు, స్పీకర్ కాన్ అనే కొత్త ట్రంప్ బ్రాండెడ్ స్నీకర్లు, ట్రంప్ వాచ్ కలెక్షన్ అంటూ వజ్రాలు పొదిగిన గడియారాలను విక్రయించారు. అధ్యక్షుడిగా గెలిచిన అనంతరం మరో వ్యాపారాన్ని ప్రకటించడం గమనార్హం.

ఎరువుల ఫ్యాక్టరీలో గ్యాస్ లీక్

ఇద్దరు మహిళలు సహా ముగ్గుర

vsp vaarttha edition 23.11.2024_vsp vaarttha edition 23.11.2024.qxd 11/22/2024 10:37 PM Page 1

సూక్ష్మ నీటి పరికరాలతో
తక్కువ నీటితో ఎక్కువ సాగు

ఆనందపురం, నవంబర్, 22, ప్రభాతవార్త

సూక్ష్మ నీటిపారుదల వ్యవస్థ పరికరాల ద్వారా మొక్కలకు వాటి అవసరాలకు అనుగుణంగా నీటిని సరఫరా చేయవచ్చని ఆ పథకం ప్రాజెక్ట్ డైరెక్టర్ మన్మధరావు చెప్పారు. మండలంలోని వెల్లంకి, మజ్జిపేట గ్రామాలలో శుక్రవారం సూక్ష్మ నీటి పారుదల పథకం కింద బిందు, తుంపర సేద్యం పరికరాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా మన్మధరావు మాట్లాడుతూ ఈ విధానం ద్వారా తక్కువ నీటిని వినియోగించి ఎక్కువ విస్తీర్ణంలో పంటలను సాగు చేయవచ్చున్నారు. సాగు నీటి కొరతను రైతులు అధిగమించడానికి 90 శాతం రాయితీతో పరికరాలను ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. బోరు బావి, విద్యుత్ వ్యవసాయ మోటారు, అయిల్ ఇంజిన్ లు, సొంత భూమి కలిగిన రైతులు ఈ పథకం కింద లబ్ధి పొందడానికి రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సన్న, చిన్నకారు రైతులకు బిందు సేద్యం పరికరాలను 90 శాతం, తుంపర్ సేద్యం పరికరాలను 55 శాతం రాయితీతోనూ, ఎక్కువ మాగాణి ఉన్న రైతులకైతే 50 శాతం, 40 శాతం రాయితీతో పరికరాలను అందిస్తామని వాటిని రైతులు వినియోగించుకుని అభివృద్ధిని సాధించాలన్నారు. ఇంతవరకు బిందు, తుంపర సేద్యం పరికరాలు కోసం 208 మంది తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, ఉప సర్పంచ్ కంచరాపు శ్రీనివాసరావు, ఉద్యాన వనాలధికారి సోనీ, పథకం ఇంజనీర్ జీవన జ్యోతి, రైతు సేవా కేంద్రం వ్యవసాయ అధికారి జి. రమేష్, వార్డు మెంబర్లు అప్పలరాజు, రామలక్ష్మి పాల్గొన్నారు.

కమనీయం శివపార్వతుల కళ్యాణం..
- తరలివచ్చిన భక్తజనం

మాధవదార, నవంబర్, 22, ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో కమనీయంగా శివపార్వతుల కల్యాణం శుక్రవారం ఉదయం జరిగింది. ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ పరివేక్షణలో జరిగిన కళ్యాణంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్తీక మాసం పురస్కరించుకొని ప్రతి సంవత్సరము శివ పార్వతి కళ్యాణ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 51 వ వార్డు కార్పొరేటర్ రేయి. వెంకటరమణ, సింహాచలం దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

సంఘ విద్రోహుల ఆట కట్టిస్తాం
మల్కాపురం సిఐ విద్యాసాగర్

గాజువాక, నవంబర్, 22, ప్రభాతవార్త

పౌర జీవనానికి ఆటంకం కల్గించిన విద్రోహులను ఉపేక్షించేది లేదని,నిందుతులు ఎంతటివారైనా వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని మల్కాపురం పోలిస్టేషన్ శాంతిభద్రతల విభాగం (స్టేషన్ హౌస్ ఆఫీసర్)సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ రావు విద్యాసాగర్ హెచ్చరించారు. శుక్రవారం మల్కాపురం పోలిస్టేషన్ లో ఆయన వార్త ప్రతినిధి తో మాట్లాడుతూ రాత్రి పూట స్టేషన్ పరిధిలో గస్తీ పెంచామని అన్నారు. రానున్న సంక్రాంతి సెలవులకు లేదా ఏదైనా పనిలో భాగంగా బయట ఊరుకు వెళ్ళినప్పుడు పోలీసులకు సమాచారం అందిస్తే వారి ఇంటికి తగిన రక్షణ కల్పిస్తామని అన్నారు. అలాగే మద్యం షాప్ లలో త్రాగి చిందులేసిన ఇతరులకు హాని తలపెట్టిన చట్టపరంగా చర్యలు చేపడతామని అన్నారు. ముఖ్యం గా మహిళలు పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన,వెంట పడిన,బస్ స్టాప్ ల వద్ద ఈవ్ టీజింగ్ కి పాల్పడిన వారిపై కేసులు తప్పవని అన్నారు. ఖాళీ ప్రదేశాలలో,చీకటి ప్రదేశాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన,గంజాయి సేవించిన తాట తీస్తామని అన్నారు. పౌరులకు ఎటువంటి ఇబ్బంది కల్గిన తమను సంప్రదించాలని బాధితులకు తగిన న్యాయం చేస్తామని అన్నారు. తెలియని వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని వారి వివరాలు పోలీసులకు తెలపాలని కోరారు. రౌడీ షీటర్స్ పై నిఘా పెంచామని,వారి కదలికలు పై లుక్ వేశామని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి పరిశ్రమలలో ఉపాధి కోసం వస్తున్న వారిపై నిఘా పెట్టామని అన్నారు. పోలీసులు అన్నా, పోలిస్టేషన్ అన్నా భయం తొలగించి స్నేహపూర్వ పోలీసింగ్ తో ముందుకు పోతున్నామని సిబ్బంది సహకారంతో స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలు ప్రశాంత వాతావరణం కల్పించడమే తమ లక్ష్యం అని అన్నారు. కాగా శాంతి భద్రతల పరిరక్షణలో సి ఐ విద్యాసాగర్ పని తీరు పట్ల పౌరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బాధితులు సంతృప్తి ని వ్యక్తం చేస్తున్నారు. భాద్యతలు చేపట్టి 6నెలలు గడుస్తున్న నేర నియంత్రణలో ఎక్కడ రాజీ పడకుండా తక్షణ నియంత్రణ చర్యలు తీసుకోవడం పట్ల ఆయన అంకిత భావాన్ని తెలియజేస్తుందని పలువురు కొనియాడుతున్నారు.

కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి పాదయాత్రకు
పలువురు సంఘీభావం

గాజువాక, నవంబర్, 22, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు క్షేమం కోరుతూ జీవీఎంసీ 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి విశాఖపట్నం నుంచి భద్రాచలం వరకు చేపట్టిన పాదయాత్ర మూడోవ రోజుకు చేరుకుంది. మూడోవ రోజు శుక్రవారం నక్కపల్లి నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్ర తుని,పాయకరావుపేట మీదుగా సాయంత్రం 7గం లకు అన్నవరం చేరుకొంది. నారా చంద్రబాబు నాయుడు మాజీ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు గత వైకాపా ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురిచేస్తూ చివరకు జైలు పాలు చేసిన నేపథ్యంలో కడిగిన ముత్యం లా బయటకు వచ్చి తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి గా అధికారం చేపడితే విశాఖ నుంచి భద్రాచలం వరకు పాదయాత్ర చేసి భద్రాద్రి రాముని దర్శించుకొని మ్రొ క్కు తీర్చుకుంటానని మ్రొక్కు కున్న కాకి గోవిందరెడ్డి జీవీఎంసీ 69వ వార్డ్ తుంగ్లాం నుంచి బుధవారం పాదయాత్ర చేపట్టిన విషయం తెలిసిందే. కాగా కాకి గోవిందరెడ్డి చేపట్టిన ఈ పాదయాత్ర కు మార్గ మధ్యలో పలువురు సంఘీభావం తెలుపుతూ ఆశీర్వాదాలు అందించారు. జీవీఎంసీ 95 వ వార్డ్ కార్పొరేటర్ ముమ్మన దేవుడు,77వ వార్డ్ జనసేన నాయకులు మంత్రి రవి, గోవింద రెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున వచ్చి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కాకి గోవిందరెడ్డి మాట్లాడుతూ తెదేపా అధికారంలో ఉన్నా లేకపోయినా తాను కరుడుగట్టిన తెదేపా వాదినని తెదేపా కోసం,అధినాయకుడు నారా చంద్రబాబు నాయుడుకోసం తాను ప్రాణత్యాగానికి సిద్ధమని,ప్రజా సేవే ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఆయన వెంట పాదయాత్ర లో వరహాల రాజు,నర్సింగ్ ,కోన హరి గజిని శ్రీను,ఎ వి వి సత్యనారాయణ,ముప్పిడి చంటి తదితరులు ఉన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

మధురవాడ, నవంబర్, 22, ప్రభాతవార్త

బెస్ట్ ఫ్రెండ్స్ మెడికల్ సెంటర్ అండ్ బెస్ట్& ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ కెనరా బ్యాంకు బ్రాంచ్ 119 వ వ్యవస్థాపక దినం సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో సామాజిక ప్రజా వైద్యులు డాక్టర్ కుప్పిలి సురేష్బాబు అక్కడికి వచ్చిన వారిని వివిధ పరీక్షలు చేసి తగు జాగ్రత్తలు సూచనలు తెలిపారు. చలికాలంలో వచ్చే వ్యాధులైన మలేరియా డెంగ్యూ జ్వరము పచ్చ కామెర్లు, ఇక శ్వాస వ్యాధులైన ఆస్తమా, దగ్గు, బ్రోంకైటీస్ జలుబు, ఒళ్ళు నొప్పులు చర్మం వ్యాదులైన ఆస్తమా దగ్గు వంటి ప్రాదమిక దశలో గుర్తించి వైద్యుని సంప్రదించాని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మెడికల్ సెంటర్ డైరెక్టర్ చైర్మన్ పల్లా సూరిబాబు చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. కే సురేష్బాబు లక్ష్మణరావు, పురుషోత్తం ఆకాశ, పార్థసారధి టాటా ఏఐజి జనరల్ ఇన్సూరెన్స్ రిలేషన్షిప్ మేనేజర్ పి శివకుమార్ కెనరా బ్యాంక్ ఏజీఎం కే వినోద్ డా.సురేష్ సేవలను గుర్తించి సాలువ జ్ఞాపికతో సత్కరించారు కంటి వ్యాధులను పుష్పగిరి ఐ హాస్పిటల్ వారు చూశఆరు.

జిల్లా వైద్య అరోగ్య శాఖాధికారి ఆద్వర్యంలో
మాతృ మరణాలపై సమీక్ష

మధురవాడ, నవంబర్, 22, ప్రభాతవార్త

డాక్టర్ పి జగదీశ్వరరావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం సమావేశ మందిరం లో మాతృమరణాలపై సమీక్ష జరిగింది. ఈసమీక్షలో 2 మాతృ మరణాలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఏ ఎన్ఎం లతో చర్చించి గర్భిణీ స్త్రీ గా నమెఆదు అయినప్పటి నుంచి ప్రసవించే వరకు ప్రసవానంతర సేవలు సక్రమంగా సేవలు అందేలా చూడాలని లక్ష్మీనగర్ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో 1, స్వర్ణభారతి పట్టణ ఆరోగ్య కేంద్ర పరిది న్యూపిఠాపురం కోలనీలో 1, మెఉత్తం 2 మాతృమరణాలు సంభవించాయిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తెలిపారు. ఈసమీక్షలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. గౌరీ శంకర వారు డా. ఎస్ జీవనరాణి, డిఐఓ బి నాగేశ్వరరావు డెమెఆ , కింగ్ జార్జ్ ఆసుపత్రి గైనకాలజిస్ట్ డా. షర్మిల, డా. శ్రీదేవి, బిజిహెచ్ డాక్టర్ రేణుక కేజీహెచ్ డా. సి బి నాయుడు బ్లడ్ బ్యాంకు ఐ మనోరమ, డిపిహెచ్ఎన్ఓ త్రినాథ్ 108 సేవలు పట్టణ ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్లు పినాకిల్ ఆసుపత్రి కృష్ణ మెరట్నిటీ ఆసుపత్రి జ్యోతి నర్సింగ్ హోం డాక్టర్స్ బి నాగభూషణం ఎంపిహెచ్ఈఓ సంబందిత ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్కయ్యపాలెం పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో
సచివాలయం సందర్శన
డాక్టర్ పి జగదీశ్వరరావు

మధురవాడ, నవంబర్, 22, ప్రభాతవార్త

అక్కయ్యపాలెం పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో శ్రీనివాసనగర్ సచివాలయం ను సందర్శించి అక్కడ నమెఆద్గెన డెంగ్యూ పాజిటివ్ కేసులను సందర్శించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి జగదీశ్వరరావు అక్కడ నమెఆద్గెన డెంగ్యు పాజిటివ్, కేసులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. నివారణ మార్గాలను అక్కడ వైద్యాధికారులకు ఆరోగ్య సిబ్బందికి ఆ ప్రాంత ప్రజలకు నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని ఫ్రై డే డ్రై డే కార్యక్రమం లో పాల్గొని చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలతో వారి ఇంటి వద్ద డొమెస్టిక్ బ్రీడిరగ్ ఏరియాలు లేకుండా జాగ్రత్త పడాలని వీటి వలన దోమలు అధికంగా వృద్ధి చెందుతాయని తెలిపారు. మిగతా వైద్య ఆరోగ్య క్షేత్ర సిబ్బంది అందరూ కూడా తమ తమ ప్రాంతాలలో ఫ్రై డే డ్రై డే పాటించాలని ఆదేశించారు. కాబట్టి లార్వా అభివృద్ధి చెందకుండా ఉండాలంటే నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ఆ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సిబ్బంది కి అవగాహన కలుగచేశారు. తదుపరి పట్టణ ఆరోగ్య కేంద్రం నరసింహానగర్ శివనగర్, భవానీ గార్డెన్స్ లను ఆకస్మికంగా సందర్శించి ఓపి, ఫార్మసి ల్యాబ్ సేవలు, ఈహెచ్ఆర్, ఏబిహెచ్ఏ ఐడిఎస్ ముదలగు వాటి గురించి విపులంగా తెలిపారు. ఈకార్యక్రమంలో మలేరియా సిబ్బంది, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు, ఇతర సిబ్బంది నాగభూషణం ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

రాష్ట్ర సమాచార హక్కు కమీషన్ చిన కాకానికి ఫిర్యాదు

అగనంపూడి, నవంబర్, 22, ప్రభాతవార్త

జీవీఎంసీ జోనల్ కమిషనర్ వారిపై రాష్ట్ర సమాచార హక్కు కమీషన్ చిన కాకానికి ఫిర్యాదు. వివరాల్లోకి వెళ్తే పినమడక గ్రామ పరిధిలో ఒక ఇంటికి ఎటువంటి అధికారిక పత్రాలు లేకుండానే ఇంటి పన్ను ఏసేస్మెంట్ వేశారు. దాని వివరాలు అడిగినా నెలలు గడుస్తున్నా ఇవ్వలేదు. మెఉదటి ఆపీలు కు కూడా జోనల్ కమిషనర్ చొరవ చూపలేదు అది అలా వుంటే సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం పై కూడా ఫిర్యాదు చేసినా చేసిన తప్పు దిద్దే చర్యలు తీసుకోలేదు , దీంతో స.హ.చ. 2005సెక్షన్ హై 18(1)ను అనుసరించి రాష్ట్రా సమాచారం కమిషన్కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసింది మేడిశెట్టి శారద అని తెలిపారు.

పెద్ద ఎత్తున ఎగుమతులు కోసం అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్

విశాఖపట్నం, నవంబర్, 22, ప్రభాతవార్త

అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ ప్రోగ్రామ్లో ఉన్న భారతీయ ఎగుమతిదారులు వార్షిక బ్లాక్ ఫ్రైడే సైబర్ మండే సెల్ ఈవెంట్లో మిలియన్ల కొద్దీ మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులను ప్రపంచదానికి సిద్ధంగా ఉన్నారని అమెజాన్ ఈరోజు ప్రకటించింది. ఈసంవత్సరం కస్టమర్లకు గత సంవత్సరం కంటే ఎక్కువ రోజుల షాపింగ్ చేయడానికి అవకాశం ఉంటుంది. నవంబర్ 21న ప్రారంభమై డిసెంబర్ 2న ముగిసే ఈ సేల్ ఈవెంట్ కోసం భారతీయ ఎగుమతిదారులు అమెజాన్ గ్లోబల్ మార్కెట్ ప్లేస్ లలో 50వేల కి పైగా కొత్త ఉత్పత్తులను విడుదల చేశారు. ప్రపంచ వ్యాప్తంగా కస్టమర్ లు హెూమ్ కిచినెన తో సహా అనేక రకాల ఉత్పత్తులను కనుగొనగలరు షాపింగ్ చేయగలరు.

చికిత్స పొందుతూ ఐటిబీపి కానిస్టేబుల్ మృతి

ఆనందపురం, నవంబర్, 22, ప్రభాతవార్త

ఆనందపురం పోలీస్ స్టేషన్ సమీపంలోని సర్వీస్ రోడ్లో గత నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఐటీబీపి కానిస్టేబుల్ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. నార్త్ ఈస్ట్ 56 వ ఐటీబీపీ బెటాలియన్ లో పనిచేస్తున్న చింతపల్లి లోవరాజు (36) ఆనందపురం మండలంలోని వేములవలస లో భార్య పల్లవి, ఇద్దరు పిల్లలతో నివసిస్తున్నారు. ఆయన స్వగ్రామం తూర్పుగోదావరి జిల్లా, అమలాపురం మండలం, పేరూరు. తన కుమార్తె ఓణీ కార్యక్రమాన్ని నిర్వహించడానికి గత నెలలో సెలవు పై వేములవలస వచ్చారు. అక్టోబర్ 20 న కుమార్తె కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అదే నెల 22 న తాను గతంలో పని చేసిన పందలపాక లోని ఐటీబీపీ బెటాలియన్ కు వెళ్లి ఆనందపురం – పెందుర్తి జాతీయ రహదారి సర్వీసు రోడ్డులో స్కూటీ పై తిరిగి ఇంటికి వస్తున్నారు. ఆనందపురం పోలీసు స్టేషన్ సమీపానికి చేరుకునే సరికి వెనుక వైపు నుంచి వస్తున్న కారు బలంగా ఢీ కొట్టింది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన లోవరాజును చికిత్స కోసం నగరంలోని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ కన్ను ముసారు. కేసుని ఆనందపురం పోలీస్ లు దర్యాప్తు చేస్తున్నారు.

దోపిడీకి పాల్పడ్డ నలుగురు యువకులు అరెస్టు

విశాఖపట్నం, నవంబర్, 22, ప్రభాతవార్త

అప్పు ఘర్ వద్దగల సాగర్ తీరం వద్ద దోపిడీకి పాల్పడ్డ నలుగురు యువకులను అరెస్టు చేశామని క్రైమ్ డిసిపి లతా మాధురి తెలిపారు. శనివారం ఏపీ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాకినాడకు చెందిన ఇద్దరు యువకులపై బీరు సీసాలతో దాడి చేసి సెల్ ఫోను, నగదు, ఒక చేతి వేలుకు ఉన్న ఉంగరం దోచుకున్నారని ఆమె తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు నిందితులు నవీన్, ఎల్లాజీ, రాజు, రామరాజులను , అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. వీరిని కోర్టులో ప్రవేశపెట్టి జైలు పంపిస్తామని అన్నారు.

రఘు బిఫార్మసీ విద్యార్థుల ర్యాలీ
ఆరోగ్యం అంటే ఫార్మసీ ప్రిన్సిపాల్ జగదీష్పండా

విశాఖపట్నం, నవంబర్, 22, ప్రభాతవార్త

రఘు కళాశాల బి ఫార్మవీ విద్యార్థులు శుక్రవారం ఉదయం నగరంలో ర్యాలీ నిర్వహించారు. 63వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలను పురస్కరించుకొని ఆరోగ్యం గురించి ఆలోచించండి ఫార్మసీ గురించి ఆలోచించండి నినాదంతో విశాఖ నగర పాలక సంస్థ వద్ద నున్న రఘు క్యాంప్స్ నుంచి గాంధీ విగ్రహం వరకు విద్యార్థిని విద్యార్థులు ప్లేకార్డులు ప్రదర్శిస్తూ ప్రదర్శన చేశారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రఘు బి ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జగదీష్పండా మాట్లాడుతూ రోగుల సంరక్షణకు ఫార్మసిస్ట్లు చేసే అమూల్యమైన సహకారాన్ని గుర్తిస్తూ ఏటా అక్టోబర్లో మూడో వారాన్ని నేషనల్ ఫార్మసీ వీక్ గా జరుపుకోవడం ఆనవాయితీ అని చెప్పారు. కరోనా సమయంలో ఫార్మాసిస్ట్ల పాత్ర చాలా గొప్పదని కొనియాడారు. ఈకార్యక్రమంలో ప్రొఫెసర్లు డా.కె పూర్ణ నాగశ్రీ డా. కె పద్మజ, డా. కెరమాదేవి, డా.స్వాతి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి సంధ్యారాణి, అనితారాజ్ పాణిగ్రహి శిరీష పాండా, ఎ లక్ష్మీఉష, రత్నదీప్తి ఆర్ శ్కెలజ, కె బాలకృష్ణ, ఎం యామిని, సతీపాల్మెండల్ వాసవి జెఅపర్ణ, వై పూజ టి ప్రియాంక కె కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

రాంనగర్, ఆదిత్య మహిళ డిగ్రీకళాశాలలో
ముగిసిన గ్రంధాలయ వారోత్సవాలు

విశాఖపట్నం, నవంబర్, 22, ప్రభాతవార్త

స్థానిక రామనగర్ లో ఉన్న ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాలలో 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రంధాలయ వారోత్యవాలు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఏయూ విశ్రాంత ఆచార్యులు లైబ్రరీ సైన్స విభాగానికి చెందిన ప్రొఫెసర్ కె సోమశేఖర్ హాజరయ్యి విద్యార్థినులకు గ్రంధాలయలా పట్ల వలాటి ఆవశ్యకతను దిశ నిర్దేశం చేశారు. విద్యార్థి దశ నుంచి పుస్తక పఠనం ఎంతో ముఖ్యమని దానికి అనుగుణంగా విద్యార్థులు ఎక్కువ సమయం గ్రంధాలయాల్లో గడిపి తమ ఉన్నతికి వారిఆశయ సాధన కోసం గ్రంథాలయములోని పుస్తకాలను వినియెఆగించాలని చెప్పారు. పుస్తక పఠనము ద్వారా క్రమశిక్షణ విలువలు జ్ఞాన వివేకములు కలిగిన జీవితాన్ని అలవర్చుకోవచ్చని అన్నారు. ప్రస్తుత కృత్రిమ మేధ వలన గ్రంథాలయాలను ఉపయెఆగము మరింత సులభతరమైందని చెప్పారు. అనంతరం గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన వక్తృత్వ క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థినులు కు విజ్ఞానదాయకమైన స్ఫూర్తి వంతమైన పుస్తకాలను ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.షాహిద్ అలీ డిగ్రీ కళాశాల డైరెక్టర్ రామకృష్ణ రెడ్డి, లైబ్రేరియన్కుమారి, బి చిన్ని వైస్ ప్రిన్సిపాల్ హిమశేఖర్ తెలుగు అధ్యాపకులు సోమేశ్వరశర్మ, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాగృతి సేవా సంస్థ యాత్రికులు అక్షయ పాత్ర వంటశాల సందర్శన

ఆనందపురం, నవంబర్, 22, ప్రభాతవార్త

జాగృతి సేవా సంస్థకు చెందిన వందలాది మంది సభ్యులు భారతదేశ యాత్రలో భాగంగా శుక్రవారం ఆనందపురం మండలంలోని గంభీరంలో ఉన్న అక్షయపాత్ర ఫౌండేషన్ వంటశాలను సందర్శించారు. ఈ యాత్రలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి పారిశ్రామిక రంగంలో ఆసక్తి కలిగిన 550 మంది యువతీ యువకులతో పాటు 14 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. దేశంలోని 12 మహా నగరాలను సందర్శించి అక్కడ గల ప్రాముఖ్యతను వింతలు విశేషాలు తెలుసుకోవడానికి ఈ నెల 16న ముంబైలో జాగృతి యాత్రను ప్రారంభించారు. అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 23 లక్షల మంది విద్యార్థులకు 75 వంటశాలలు ద్వారా మధ్యాహ్న భోజనాన్ని ప్రభుత్వ ప్రైవేట్ యాజమాన్యాల సహకారంతో గత 24 సంవత్సరాలుగా విజయవంతంగా నిర్వహిస్తున్న విషయాన్ని తెలుసుకున్న జాగృతి యాత్ర నిర్వాహకులు, సభ్యులు అక్షయపాత్ర ఫౌండేషన్ వంటశాల సందర్శనకు వచ్చారు. ఇక్కడ జిల్లాలో 25 వేల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అందిస్తున్న విధానాన్ని అధ్యయనం చేశారు. ఈ అధ్యయనంలో అధునాతన యంత్ర పరికరాలతో భోజనాలు తయారు చేయడం, వాటిని ప్రత్యేక వాహనాలలో సమయానికి పాఠశాలలకు పంపించడం గురించి తెలుసుకున్నారు. వంటశాలలో వినియోగిస్తున్న అధునాతన యంత్ర సామాగ్రిని పరిశీలించారు.పాఠశాల విద్యార్థులతో మాట్లాడి భోజనం యొక్క విశిష్టితను తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో అక్షయపాత్ర ఫౌండేషన్ అధ్యక్షుడు సత్యగౌరచంద్ర దాస, ఫౌండేషన్ విశాఖపట్నం అధ్యక్షుడు నిష్కించిన భక్తదాస, బెంగళూరు ఆపరేషన్ హెడ్ యు. విశ్వాస్, దృశ్య టెక్నాలజీస్ సంస్థ సీఈవో శేషగిరి గుడిపూడి, ఆపరేషన్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

కిశోర బాలికల చదువు, ఆరోగ్యంపై అధికారులు శ్రద్ధ వహించాలి

విశాఖపట్నం, నవంబర్, 22, ప్రభాతవార్త

కిశోర బాలికల ఆరోగ్యం, చదువుపై అధికారులు శ్రద్ధ వహించాలని, వారికి అన్ని విధాలుగా అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. అందరూ బాగా చదువుకునేలా.. ఉన్నత స్థానాలకు చేరుకునేలా తర్ఫీదు ఇవ్వాలని, వారిలో ఆత్మవిశ్వాసం నింపాలని సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కిశోరి వికాసంపై జిల్లా స్థాయి శిక్షణ సదస్సు శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ పలు అంశాలపై మాట్లాడారు. అధికారులు తమ కర్తవ్యాలను విధిగా నిర్వర్తించాలని, కిశోర బాలికలకు అన్ని విధాలుగా రక్షణగా నిలవాలని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలని, వైద్య పరమైన సేవలనందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, ఇతర వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త పహించాలని, ఆరోగ్యపరమైన అన్ని జాగ్రత్తలను వారికి సూచించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ప్రోజెక్ట్ డైరెక్టర్ జి. జయదేవి, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ ఎం.ఆర్.ఎల్.రాధ, జిల్లా బాలల సంరక్షణ అధికారి లక్ష్మీ, మహిళా పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.మల్లీశ్వరి, ఆనందపురం ఎంపీడిఓ జానకి, జి.సి.డి.ఓ కలీషా బేగం, జిల్లా ఒకేషనల్ అధికారి రాధ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సమత, డాక్టర్ జీవన్ రాణి, ఐ.సి.పి.యు ప్రతినిధులు ఆనంద్, అనీజా, మమత, శకుంతల, అప్ హెూల్డ్ సంస్థ ప్రతినిధి డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ చేసుకున్న నాయి బ్రాహ్మణులకు ట్రైనింగ్ క్లాసులు

జగదాంబ, నవంబర్, 22, ప్రభాతవార్త

ఈ మధ్యకాలంలో చేతి వృత్తి దారులను ఉద్దేశించి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు విశ్వకర్మ యువజన పథకం లోన్స్ సెంట్రల్ గవర్నమెంట్ వారు ప్రవేశ పెట్టడం జరిగినది ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవడం కొరకు ఈ మధ్యకాలంలో విశాఖ జిల్లా అధ్యక్షులు నరవ పైడిరాజు సిటీ అధ్యక్షులు ఆతవ సుబ్బారావు వారి కమిటీ ఆధ్వర్యంలో విశాఖ జిల్లాలో ఉన్న సుమారు రెండు వేల మంది నాయి బ్రాహ్మణులు రిజిస్ట్రేషన్ చేసుకున్నరు. నరవ పైడిరాజు మాట్లాడుతూ విశాఖ పార్లమెంట

vsp vaarttha edition 23.11.2024_vsp vaarttha edition 23.11.2024.qxd 11/22/2024 11:01 PM Page 2

అధునాతన పరికరాలతో గీతం దంత వైద్యం

వివరాలు 8లో..

మాజీ వీసీ ప్రసాద్ రెడ్డిపై విచారణ చేపట్టాలి

వివరాలు 8లో..

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శనివారం 23 నవంబర్ 2024

న్యాయ విద్యార్థినిపై సామూహిక అత్యాచారంపై

భగ్గుమన్న న్యాయవాదులు

8 లో..

చంద్రబాబుతో క్రీడలకు..

మహర్దశ

గోపాలపట్నం, నవంబర్, 22, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గద్దెనెక్కడంతో క్రీడలకు మహర్దశ కలిగిందని, క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు అందనుందని అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు, ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుడు పి గణబాబు అన్నారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాలలో భాగంగా ఆయన ప్రసంగిస్తూ గత ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో క్రీడలకు గ్రహణం పట్టిందన్నారు. ముఖ్యంగా ఆడుదాం ఆంధ్ర పేరిట చేపట్టిన క్రీడల వల్ల ఒక్కరంటే ఒక్క క్రీడాకారులు కూడా ప్రయోగం కలగలేదని, క్రీడాకారుల్లోని నైపుణ్యాన్ని వెలికి తీసే ప్రక్రియ చేపట్టలేదన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో నేడు దేశంలోనే ఒక ప్రత్యేక క్రీడా పాలసీని ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. క్రీడా మైదానాలను ఏర్పాటు చేయడం, క్రీడాకాలను గుర్తించడం, తర్ఫీదు నిచ్చే శిక్షకులను కేటాయించడం, అంతర్జాతీయ స్థాయిలో పోటీలను నిర్వహించడం వంటి అంశాలను ప్రవేశపెట్టడం క్రీడలకు ఎంతో తోడ్పాటు ఇస్తుందన్నారు. నేడు చైనా, జపాన్, కొరియా తదితర దేశాల్లో క్రీడలకు ఎనలేని ప్రోత్సాహం అందించడం ద్వారా అక్కడికి క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తుండడం గమనించాల్సి ఉందన్నారు. దేశంలో హర్యానా, పంజాబ్, కేరళ, తమిళనాడు రాష్ట్రాల క్రీడాకారుల కోసం మాట్లాడుకునే వారమన్నారు. అయితే చంద్రబాబు నేతృత్వంలో ప్రవేశపెట్టిన ప్రత్యేక క్రీడా పాలసీతో ఇక ఆంధ్ర రాష్ట్రం కూడా ప్రత్యేక స్థానాన్ని సంతరించుకుంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో పీటీలను గుర్తించి వారి ద్వారా శిక్షణను ఇస్తే ఎంతోమంది క్రీడాకారులకు వెసులుబాటు లభిస్తుంది అన్నారు. గతంలోనే ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో నేషనల్ గేమ్స్ నిర్వహించడం జరిగిందని, వీటిలో భాగంగా విశాఖలో ఎనిమిది అంశాల్లో పోటీలు నిర్వహించమన్నారు. రోలర్ స్కేటింగ్ విభాగంలో అంతర్జాతీయ స్థాయిలో ట్రాక్ ఏర్పాటు చేయడం వల్ల 2027 ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఈవెంట్

8 లో

అసెంబ్లీ లాబీలో ఐటీ శాఖ, విద్యాశాఖ మంత్రి లోకేష్, పౌర విమానయ శాఖ కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుతో సరదాగా ముచ్చటిస్తున్న ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..

(ఎలమంచిలి ప్రభాతవార్త)

...8లో

స్పందనకు వందనం

ఎట్టకేలకు ప్రారంభమైన సీసీ రోడ్డు

నిర్మాణ పనులు

జిల్లా పీడి జోక్యంతో కదిలిన అధికార యంత్రాంగం

8 లో..

పంచ గ్రామాల భూ సమస్య పరిష్కారానికి

బృహత్ ప్రణాళిక అవసరం

ఈలోపు తాత్కాలిక ఉపశమన చర్యలు చేపట్టాలి

దేవస్థానం అధికారులిచ్చిన సమాచారం అస్పష్టంగా ఉంది

అసెంబ్లీలో భీమిలి ఎమ్మెల్యే గంటా

ఏపీ సిఓజిఎఫ్ఎల్ చైర్మన్‌గా

గండి బాబ్జి

ప్రమాణ స్వీకారం

విశాఖపట్నం, నవంబర్, 22, ప్రభాతవార్త

రాష్ట్ర సి ఓ జి ఎఫ్ ఎల్ చైర్మన్ గా నియమితులైన విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి శుక్రవారం విజయవాడ ఆటోనగర్ సి ఓ జి ఎఫ్ ఎల్ కార్యాలయంలో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు విశాఖ పార్లమెంట్ సభ్యులు ఏం శ్రీ భరత్ ఆయనను చైర్మన్ స్థానంలో కూర్చోబెట్టారు ఈ సందర్భంగా రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ రాష్ట్ర రోడ్లు భవనాల చైర్మన్ ప్రగడా నాగేశ్వరరావు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతబ్బాయి ఉమ్మడి జిల్లాల టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు

సీఎంఆర్ఎఫ్‌కు

ఏపీ నరెడ్కో విరాళం

- మిగతా 8 లో..

గాజువాక 67 వార్డులో

డయేరియా సోకి ముగ్గురుకు అస్వస్థత

మంచినీటి పైపులైను కలుషితంపై

కార్యనిర్వాహక ఇంజనీర్ కు సోకాజ్ నోటీసు, వార్డు ఎమినిటీస్ సెక్రటరీ సస్పెన్షన్ .

వివరాలు 8లో..

శెభాష్.... శ్రావణి

క్వాలీ మాఫియా వర్సెస్ పోలీసులు

హెవీ వెయిట్ లారీలపై ఉక్కుపాదం

భారీ సంఖ్యలో నిలిచిన వాహనాలు

డీఎస్పీ పై ప్రశంసల జల్లు

- మిగతా 8 లో..

అభివృద్ధి పథకాల అమలు, పర్యవేక్షణ బాధ్యత

మండల అభివృద్ధి అధికారులదే..

జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్..

వివరాలు 8లో..

vsp vaarttha edition 23.11.2024_vsp vaarttha edition 23.11.2024.qxd 11/22/2024 11:02 PM Page 3

న్యాయ విద్యార్థినిపై సామూహిక అత్యాచారంపై

భగ్గుమన్న న్యాయవాదులు

విశాఖపట్నం, నవంబర్, 22, ప్రభాతవార్త

విశాఖపట్నంలో న్యాయ విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచారంపై న్యాయవాదులు భగ్గుమన్నారు. శుక్రవారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు బెవర సత్యనారాయణ ఆధ్వర్యంలో కోర్టు గేటు ఎదుట న్యాయవాదులు భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. న్యాయ విద్యార్థినిపై జరిగిన అత్యాచారాన్ని న్యాయవాదులు ముక్తకంఠంతో ఖండించారు.ముద్దాయిలకు ఏ ఒక్క న్యాయవాది కూడా బెయిల్ ఇవ్వకూడదని ప్రకటిస్తూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా న్యాయవాదులనుద్దే శించి విశాఖపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు బెవర సత్యనారాయణ మాట్లాడుతూ న్యాయ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరగడం దురదృష్టకరమని ఏ ఒక్క మహిళపై కూడా ఇటువంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం మరియు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.ఇటువంటి సంఘటనల్లో న్యాయవాదులు బాధితులకు అండగా ఉంటారని హామీ ఇచ్చారు. న్యాయ విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచారంపై దాపరికం లేకుండా నిజమైన విచారణ జరగాలని బాధితురాలికి పూర్తి న్యాయం చేయాలని చెప్పారు.గ్యాంగ్ రేప్ ల నుండి మహిళలకు పూర్తి రక్షణ కల్పించాలని దోషులను ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచి పెట్టరాదన్నారు. బార్ అసోసియేషన్ తరపున బాధితురాలి కుటుంబానికి న్యాయపరమైన సాయం అందిస్తామని ఏ ఒక్క న్యాయవాది కూడా ముద్దాయిలకు బెయిల్ ఇవ్వకుండా చూస్తామని తెలిపారు. సమాజంలో మహిళలకు సముచితమైన గౌరవం లభించాలని అత్యాచారాలను ఏమాత్రం ఉపేక్షించరాదని న్యాయ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరగడం బాధాకరమన్నారు. ఆ రోజు ఒక దుర్దినమని,అన్నెం పున్నెం ఎరుగని బాలికపై జరిగిన గ్యాంగ్ రేప్ ను తీవ్రంగా ఖండించారు. ముద్దాయిలు ఎంతటి వారైనా విడిచిపెట్టరాదనివారికి శిక్ష పడాల్సిందేనని అన్నారు.గతంలో ల్యాండ్ టైటిల్ యాక్ట్ పై అడ్వకేట్లు ఆందోళన చేసిన విషయాన్ని బెవర సత్యనారాయణ ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ ఆందోళన కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్లు జె. పృథ్వీరాజ్,పలకా శ్రీరామమూర్తి,రామాంజనేయులు, డి. పద్మారాణి,బి లక్ష్మీ రాంబాబు తదితరులు మాట్లాడారు.

అధునాతన పరికరాలతో

గీతం దంత వైద్యం

విశాఖపట్నం, నవంబర్, 22, ప్రభాతవార్త

సామాన్య ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో అధునాతన దంత వైద్య పరికరాలను ఉపయోగించి చికిత్స అందించడానికి గీతం దంత వైద్య కళాశాల మరియు ఆసుపత్రి లో శుక్రవారం తేది: 22%-11-%2024న ప్రత్యేక వైద్య విభాగాన్ని ప్రారంభించారు. గీతం దంత కళాశాల ప్రజారోగ్య దంత వైద్య విభాగం పర్యవేక్షణలో నిర్వహించే ఈ చికిత్స కేంద్రంలో దంత వైద్యంతో పాటు పొగాకు తదితర ఉత్పత్తుల వాడకం ద్వారా ఎదురయ్యే నోటి ఆరోగ్య సమస్యలకు సహితం కౌన్సిలింగ్‌తో పాటు చికిత్స అందించనున్నారు. ఈ వైద్య విభాగాన్ని జిమ్‌సర్ ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. నోటి ఆరోగ్యం పట్ల ప్రజలలో అవగాహన పెంచడానికి వైద్యులు కృషి చేయాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి.నరసింహారావు మాట్లాడుతూ గీతం దంత కళాశాలకు అనుబంధంగా గల ఆసుపత్రి ద్వారా ఏటా లక్ష మందికి పైగా ప్రజలకు వైద్య అందిస్తున్నట్లు తెలిపారు. సత్వర వైద్య సేవలు అందించడానికి నూతనంగా ఏర్పాటు చేసిన విభాగం ఉపయోగపడగలదన్నారు. గీతం దంత కళాశాల మరియు ఆసుపత్రి ప్రజారోగ్య దత విభాగం అధిపతి డాక్టర్ మనిష్‌కుమార్ మాట్లాడుతూ చిన్న పిల్లలు నుంచి పెద్ద వారి వరకు అన్ని వయస్సుల వారికి ప్రత్యేకించిన వైద్య నిపుణులు చికిత్స అందిస్తారని తెలిపారు. ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి డాక్టర్ నాగజ ప్రియ మాట్లాడుతూ దంత వైద్యం పట్ల పిల్లలలో అవగాహనకు ఇటీవల నగరంలోని పాఠశాలలో ప్రత్యేక వైద్య శిభిరాలు నిర్వహించామని త్వరలో నగరంలో వివిధ ప్రాంతాలలో దంత వైద్య పరీక్షలు, అవగాహన శిభిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు అధ్యాకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోబోటిక్ మోకాలి మార్పిడి

సర్జరీలో రికార్డు

వంద శాతం ఫలితాలు సాధించిన డా.రవిచంద్ర

విశాఖపట్నం, నవంబర్, 22, ప్రభాతవార్త

వృద్ధాప్యానికి సమీపిస్తున్న ప్రతి ఒక్కరూ సాదారణంగా ఎదుర్కొనే ఇబ్బంది మెఆకాలి చిప్పలు అరిగిపోయి నడవడానికి ఇబ్బంది పడతారు మెఆకాలి మార్పిడి శస్త్రచికిత్స మాత్రమే దీనికి పరిష్కారం అయితే సాంప్రదాయ శస్త్రచికిత్సా పద్ధతులు చాలామంది రోగులకు పూర్తిగా విజయవంతం కావడంలేదు సాంప్రదాయ శస్త్రచికిత్స పద్ధతుల కంటే రోబోటిక్ సర్జరీ అద్భుతమైన ఫలితాలు ఇస్తోంది. రోబోటిక్ సర్జరీలో సాటిలేని ఖచ్చితత్వం మెఆకాలి చిప్ప మెరుగైన అమరికతో పాటు రికవరీ వేగంగా జరుగుతుండటంతో ఎక్కువ మంది రోగులు అటువైపే మెఉగ్గు చూపిస్తున్నారు. రోబోటిక్ సర్జరీలో కూఆ అత్యంత ఆధునిక వెలిస్ రోబోటిక్ సర్జరీ ముందు సిటి స్కాన్ అవసరం ఉండదని చికిత్స ప్రక్రియ చాలా సులభంగా ఉండడంతో పాటు రోగులకు రేడియేషన్ ఎక్సపోజర్ తగ్గుతుందని ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డా. రవిచంద్ర వెలిస్ రోబోటిక్ సిస్టమ్ సాయంతో వంద మందికి పైగా రోగులకు మెఉకాలి మార్పిడి శస్త్రచికిత్స చేసి రికార్డు సృష్టించారు. సెమీ ఆటోమేటిక రోబోటిక్ సిస్టమ్ తో వందకు పైగా శస్త్ర చికిత్సలు విశాఖలో చేసిన ఏకైక డాక్టర్ ఆయనే దేటా సరిగ్గా లేకపోతే పూర్తి ఆటోమేటిక్ సిస్టమ్ సర్జరీలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది అదే వెలిస్ సిస్టమ్ లో సర్జికల్ రంపంపై సర్జన్ కు పూర్తి నియంత్రణ ఉంటుందని ఆయన వివరించారు.

గాజువాక 67 వార్డులో డయేరియా సోకి ముగ్గురుకు అస్వస్థత

మంచినీటి పైపులైను కలుషితంపై కార్యనిర్వాహక ఇంజనీర్ కు సోకాజ్ నోటీసు, వార్డు ఎమినిటీస్ సెక్రటరీ సస్పెన్షన్ .

విశాఖపట్నం, నవంబర్, 22, ప్రభాతవార్త

మహా విశాపట్నం నగరపాలక సంస్థ 6 వ జోన్ 67 వ వార్డు సాయినగర్ లో మంచినీరు కలుషితమై కొంతమంది అస్వస్థతకు గురికాగా ముగ్గురకు డయేరియా సోకి ఆసుపత్రిలో చికిత్స చేరడమైనదని, ప్రస్తుతం అందరికీ ఆరోగ్యం బాగుగా ఉందని, ఈ విషయంపై విధులు పట్ల నిర్లక్ష్యం వహించిన జీవీఎంసీ అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్.వెంకట్రావు కు సోకాజ్ నోటీస్ జారీ చేయమని, వార్డు ఎమినిటీస్ సెక్రెటరీ బొడ్డేటి నవీనలక్ష్మిని విధుల నుండి సస్పెండ్ చేయవలసిందిగా జోనల్ కమిషనర్ బిఆర్ఎస్ శేషాద్రి కు ఆదేశించడం అయినదని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. 67వ వార్డు సాయి నగర్ లో జరుగుచున్న రోడ్డు అభివృద్ధి పనులలో భాగంగా మట్టి కాలువలలో అధికంగా పడినందున కాలువలో ఉన్న మంచినీటి పైపులైను మరమ్మతు గురై నీరు కలుషితం చెందడం వలన ఆ ప్రాంతంలో కొంతమంది అస్వస్థత గురయ్యారని అందులో ముగ్గురకు డయేరియా సోకగా బి. త్రివేణి 35 సంవత్సరాలు ఆర్కేఆసుపత్రిలో, పి.పద్మావతి 57 సంవత్సరాలు స్టీల్ ప్లాంట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నారని, రమేష్ అనే వ్యక్తి ప్రైమరీ హెల్త్ సెంటర్లో చికిత్స పొంది డిశ్చార్జి పై ఇంటికి ఆరోగ్యంగా చేరుకోవడం జరిగిందనీ కమిషనర్ తెలిపారు. డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ జగదీశ్వరరావు వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి పర్యవేక్షించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. ఈ సంఘటనకు విధులు పట్ల నిర్లక్ష్యం వహించిన కార్యనిర్వాహక ఇంజనీర్ ఎస్. వెంకటరావు కు సోకజ్ నోటీస్ జారీ చేయవలసిందిగా, వార్డు ఎమినిటీ సెక్రటరీ బొడ్డేటి నవీన లక్ష్మి ని విధుల నుండి సస్పెండ్ చేయవలసిందిగా ఆరవ జోనల్ కమిషనర్ కు ఆదేశించడం అయినదని కమిషనర్ తెలిపారు. వెంటనే సంబంధిత మంచినీటి పైప్ లైన్ కు మరమ్మతులు చేపట్టి యధావిదంగా మంచినీటి సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్కు ఆదేశించడం అయినది కమిషనర్ తెలిపారు.

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ ఆధ్వర్యంలో

అంబరాన్ని తాకిన అంబలం



ఎలమంచిలి, నవంబర్, 22, ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గం, మునగపాక మండలం, మునగపాక గ్రామం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వెనుక ఉన్న గ్రౌండ్ లో గురువారం రాత్రి ఏర్పాటు చేసిన అయ్యప్ప అంబలం పూజ అంబరాన్నంటింది. కర్రి సాయికృష్ణ గారి నేతృత్వం లో నిర్వహించిన పూజకు విశేష స్పందన లభించింది. ఎలమంచిలి, మునగపాక, రాంబిల్లి, అచ్చుతాపురం, పరవాడ, అనకాపల్లి,మాడుగుల నుంచి ఉన్న అన్ని ప్రాంతాల నుంచి స్వాములు భారీగా వచ్చి ఆలపించిన గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ గారు, అనకాపల్లి పార్లమెంట్ మాజీ ఎంపీ పప్పల చలపతిరావు గారు, దాడి జైవీర్ గారు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, సర్పంచులు అన్ని పార్టీల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

అభివృద్ధి పథకాల అమలు, పర్యవేక్షణ బాధ్యత మండల అభివృద్ధి అధికారులదే..

అనకాపల్లి, నవంబర్, 22, ప్రభాతవార్త

అభివృద్ధి పథకాల లక్ష్యాలు పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమవేశంలో డుమా, పంచాయతీరాజ్, జిల్లా పంచాయతీ, రోడ్లు భవనాలు, గ్రామీణాభివృద్ధి, మెప్మా, విద్యుత్ శాఖ, పశుసంవర్ధకశాఖ,హౌసింగు శాఖల అధికారులతో ఆయా శాఖల ద్వారా అమలవుతున్న పథకాల పురోగతిని సమీక్షించారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అభివృద్ధి పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేసినప్పుడు మాత్రమే జిల్లా అభివృద్ధి చెందుతుందని, ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలకు అందించాలని తెలిపారు. మండలంలో అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల అమలు, పర్యవేక్షణ భాధ్యత మండల అభివృద్ధి అధికారులదేనని స్పష్టం చేసారు. గ్రామాలలో పారిశుధ్యం నిర్వహణకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, క్లాప్ మిత్రలకు ప్రతి నెల జీతాలు సక్రమంగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్లాప్ మిత్రలకు జీతాలు చెల్లించని అధికారులకు జీతాలు నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. 10 అంశాలలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రమాణాల వేరకు అమలు చేసిన ఉత్తమ పంచాయతీల సర్పంచులను గణతంత్ర దినోత్సవవేడులకు అతిధిలుగా హాజరగుటకు ఎంపికచేయడం జరుగుతుందని తెలిపారు. లక్ పతి దిది పథకం ద్వారా ప్రతి కుటుంబం నెలకు పదివేల రూపాయలు ఆదాయం పొందేలా ప్రోత్సాహాన్ని అందించాలని తెలిపారు. రోడ్లపై గుంతలు పూడ్చివేత పనులు వెంటనే పూర్తిచేయాలని, మండల అభివృద్ధి అధికారులు వారి మండలంలో జరుగుతున్న పనులను పర్యవేక్షణ చేయాలని తెలిపారు. కొత్తగా నిర్మిస్తున్న ప్రతి ఇంటికి మరుగుదొడ్డి మంజూరుచేయాలని, నిర్మించిన మరుగుదొడ్లు సక్రమంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి భవనాలలో టాయిలెట్స్, సామాజిక మరుగుదొడ్లు నిర్మాణ పనులనుపూర్తి చేయాలని, వాటికి నీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. ప్రతి ఇంటికి సోలారు విద్యుత్ ఏర్పాటు చేసుకొనేలా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎస్.సి., ఎస్.టి. వారికి నూరు శాతం సబ్సిడీతో సోలారు పథకం అందించడం జరుగుతుందని కావున జిల్లాలో గల ఎస్.సి., ఎస్.టి. విద్యుత్ వినియోగదారులందరితో ఈ పదకానికి ధరఖాస్తు చేయించాలని తెలిపారు. పశుసంవర్ధక శాఖ ద్వారా అందిస్తున్న అత్యవసర వైద్య సేవలు పదకాన్ని రైతులందరకు తెలియజేయాలని, పశువులకు అత్యవసర సేవలు పొందుటకు 1962 కు ఫోన్ చేయాలని రైతులకు సూచించారు. పశుగణన సకాలంలో పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గణాంకాధికారి (సి.పి.ఒ.) జి.రామారావు, జిల్లా పశుసంవర్ధకశాఖాధికారి డా.బి. రామమోహనరావు, జిల్లా గ్రామీణాభివృది సంస్థ ప్రోజెక్టు డెరెక్టరు కె. శచీదేవి, హౌసింగు ప్రోజెక్టు డైరెక్టరు వై. శ్రీనివాస్, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.వి.నాయుడు, జిల్లా అధికారులు, మండల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

మాజీ వీసీ ప్రసాద్ రెడ్డిపై విచారణ చేపట్టాలి

విశాఖపట్నం, నవంబర్, 22, ప్రభాతవార్త

మాజీ వీసీ ప్రసాద్ రెడ్డిపై విచారణ చేపట్టాలని కోరుతూ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్‌కి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎమ్మెల్యేలతో విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రా యూనివర్సిటీని భ్రష్టు పట్టించిన మాజీ వీసీ ప్రసాద్ రెడ్డి పై తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరారు. 2019 నుంచి 2024 వరకు జరిగిన అనేక విషయాలపై చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఆంధ్రా యూనివర్సిటీని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కార్యాలయంగా తయారుచేసిన ఘనత అప్పటి వీసి ప్రసాదరెడ్డి గొప్ప తనం అని అన్నారు. ఎన్నికల్లో అభ్యర్థి ఎన్నిక నుంచి, ఎల్లెక్షన్ జరిగేంత వరకు కీలక పాత్ర పోషించిన విషయాన్ని మంత్రి గారికి తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా అనేక కార్యక్రమాలు చేపట్టి , విద్యా వ్యవస్థ కు రాజకీయ రంగు పులిమిన ఇలాంటి వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రివర్యులు శ్రీ రామ్మోహన నాయుడు, ఈస్ట్ ఎమ్మెల్యే రామకృష్ణ బాబు, వెస్ట్ ఎమ్మెల్యే గణబాబు పాల్గొన్నారు...

చంద్రబాబుతో క్రీడలకు.. మహర్దశ

(మొదటి పేజీ నుంచి)

కేటాయించారని పేర్కొన్నారు. భీమిలి నియోజకవర్గంలోని కొమ్మాదిలో పారా అథ్లెట్లకు స్టేడియం నిర్మించేందుకు ఎన్డీఏ ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు గారు స్థలానికి కేటాయించారని, దురదృష్టవశాత్తు గత వైకాపా ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. వీలైనంత త్వరలో స్టేడియం నిర్మాణానికి నిధులు కేటాయించి పారా అథ్లెట్లకు సహకరించాలని కోరారు.

ప్రజా భద్రత ట్రాఫిక్ నిర్వహణలో

ఐడియా ఫోర్డ్ విప్లవాత్మక మార్పులు

విశాఖపట్నం, నవంబర్, 22, ప్రభాతవార్త

డ్రోన్ టెక్నాలజీ అంతర్జాతీయంగా అగ్రగామిగా వెలుగోందుతున్న ఐడియాఫోర్డ్ టెక్నాలజీ లిమిటెడ్ దాని విప్లవాత్మక ఫ్లైట్ పెట్రోల్ డ్రోన్ ను ఒక సేవా పరిష్కారంగా ప్రజా భద్రత చట్ట అమలులో విప్లవాత్మక మార్పులు చేస్తోందని ఆ సంస్థ ప్రతినిధి అజయ్‌సింగ్ తెలిపారు. ఈ వినూత్న యుఏవి పరిష్కారం ట్రిఫిక్ నిర్వహణ అత్యవసర ప్రతిస్పందన నేరాల నివారణలో కొత్త ప్రమాణాన్ని నిర్ధేశించనుందన్నారు. విశాఖ విజయవాడ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలకు నిలయంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ పెరుగుతున్న పట్టణీకరణ కారణంగా అధిక వాహనాల సాంద్రత పెరుగుతున్న రహదారి రద్దీ కారణంగా ట్రాఫిక్ రద్దీ ని నిర్వహించడంలో ప్రజల భద్రతను నిర్దారించడంలో గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటోందని ఐడియా ఫోర్డ్ ఫ్లైట్ పెట్రోల్ సొల్యూషన్ అధునాతన వైమానిక సామర్థ్యాలతో అమర్చపడి నిజ సమయ పర్యవేక్షణ ఏఐ ఆధారిత విశ్లేషణలు చట్టాన్ని అమలు చేసే ఏజెన్సీలకు సహాయం చేయడానికి ఆటోమేటెడ్ నిఘాను అందిస్తుందన్నారు. ఈ ఫ్లాట్‌ఫారమ్ ట్రాఫిక్ ను నిర్వహించడానికి రద్దీని నియంత్రించడానికి అత్యవసర పరిస్థితులకు సమర్థవంతంగా ప్రతిస్పందించడానికిప్రజల భద్రతను మెరుగుపరచడానికి పోలీసులకి సమాయకారిగా ఉంటుందన్నారు.ఉత్తరాఖాండ్ రాజస్థాన్ ఒడిశా పశ్చిమ బెంగాల్ లో విజయవంతంగా అమలు చేయబడిన ఫ్లైట్‌పెట్రోల్ ఇప్పటికే పట్టణ భద్రతను మెరుగుపరచడంలో దాని ప్రభావాన్ని నిరూపించిందన్నారు.

పంచ గ్రామాల భూసమస్య పరిష్కారానికి

బృహత్ ప్రణాళిక అవసరం

అసెంబ్లీలో భీమిలి ఎమ్మెల్యే గంటా

భీమిలి, నవంబర్, 22, ప్రభాతవార్త

పంచ గ్రామాల భూ సమస్యకు నిర్దిష్ట గడువు నిర్దేశించుకుని ఆ సమయంలోగా పరిష్కారమయ్యేలా ప్రణాళిక రూపొందించాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కోరారు. సింహాచలం బి.ఆర్.టి.ఎస్. రోడ్డులో ఇళ్లు కోల్పోయిన బాధితులు వారి కట్టడాల వెనుక ఆనుకుని ఉన్న స్థలాలను కలుపుకుని చేపట్టే నిర్మాణాలకు దేవస్థానం, జి.వి.ఎం.సి. అధికారుల నుంచి అభ్యంతరం లేకుండా చూడాలన్నారు. శాశ్వత నిర్ణయం వచ్చే లోపు ఇళ్ల రిపేర్లకు అనుమతులిచ్చి తాత్కాలిక ఉపశమనం కలిగించే చర్యలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడుతూ 100 గజాల లోపు విస్తీర్ణంలో ఇళ్లు నిర్మించుకున్న వేలాది మందికి చెందిన ఈ సమస్యను 2014 జూన్ 12 న విశాఖలో జరిగిన మొదటి మంత్రివర్గ సమావేశంలో చర్చించామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాధ్యమైనంత త్వరగా పంచ గ్రామాల భూ సమస్య పరిష్కరించాలని ఆదేశించారన్నారు. సమస్య కోర్టులో ఉందన్న అధికారుల సమాధానం అస్పష్టంగా ఉందని అసంతృప్తి వ్యక్తం చేశారు. అయిదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఉన్న పంచ గ్రామాల భూ సమస్య ప్రతి ఎన్నికల్లోనూ ప్రధాన హామీగా ఉంటుందని, ఈసారి కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తుందనే ఆశతో భారీ మెజారిటీలతో గెలిపించారని పేర్కొన్నారు. కోర్టుల్లో వీక్ కౌంటర్లు వేసి ఎకరాల్లో భూములను ప్రైవేట్ వ్యక్తుల పరమయ్యేలా చేశారని చెప్పారు. 50 గజాలు, 100 గజాల్లో ఇళ్లు కట్టుకున్న వారు మరమ్మత్తులు లేక చిన్నపాటి వర్షం కురిసినా భయపడాల్సి వస్తుందన్నారు. పట్టా ఇవ్వడంలో ఒక అధికారి చేసిన తప్పిదం వేల మందికి శాపమైందన్నారు. దేవస్థానం రెగ్యులరైజ్ చేయబోయే 12,419 కట్టడాలకు ప్రత్యామ్నాయంగా ఇవ్వబోయే ప్రభుత్వ భూముల బదలాయింపు కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పందిస్తూ రూ.5,377 కోట్ల విలువైన ప్రత్యామ్నాయ భూములు దేవస్థానానికి ఇస్తున్నట్టు హైకోర్టుకు నివేదించి, 12,419 కట్టడాల రెగ్యులరైజ్ చేస్తామని తెలిపారు. పంచ గ్రామాల భూ సమస్యపై విశాఖలో ఎమ్మెల్యేలు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఖాళీ స్థలాలకు గతంలో రేట్లు నిర్దేశించామని వెల్లడించారు. భూ సమస్య పరిష్కార అంశాలను వంశపారంపర్య ధర్మకర్తల కుటుంబంతో కూడా మాట్లాడతానని చెప్పారు.

స్పందనకు వందనం

వార్త ప్రభావం

ఎట్టకేలకు ప్రారంభమైన సీసీ రోడ్డు నిర్మాణ పనులు

జిల్లా పీడి జోక్యంతో కదిలిన అధికార యంత్రాంగం

గూడెం కొత్తవీధి, నవంబర్, 22, ప్రభాతవార్త

మండలంలో దేవరపల్లి పంచాయితీ గూనవాయిలంక గ్రామంలో సీసీ రోడ్డు పనులు ఎట్టకేలకే ప్రారంభించారు.గ్రామంలో జాతీయ ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్డు మంజూరైనప్పటికీ పనులు ప్రారంభించకుండా అడ్వాన్స్ పేరిట నిధులు స్వాహా చేయడంపై గుత్తేదారుడిపై ఆరోపిస్తూ దేవరపల్లి సర్పంచ్ బుజ్జిబాబు ప్రకటన విడుదల చేశారు.దీంతో పనులే ప్రారంభించలేదు నిధులెలా మార్చేస్తారు అనే కథనాన్ని వార్త పత్రికలో ప్రచురించగా స్పందించిన జిల్లా పీడీ శివయ్య,ఏపీడీ లోకేష్ ఆధ్వర్యంలో తమ బృందంతో విచారణ చేపట్టారు.పనులు ప్రారంభించకుండా అడ్వాన్స్ పేరుతో నిధులు విడుదల చేయడంపై స్థానిక అధికారులపై మండిపడ్డారు. తక్షణమే పనులు ప్రారంభించకుంటే మంజూరు చేసిన నిధులను రికవరీ చేసి గుత్తేదారుడుపై క్రిమినల్ కేసు పెట్టాలని ఆదేశించారు. దీంతో అధికారులు గుత్తేదారుడిని హెచ్చరించడంతో శుక్రవారం 200 మీటర్ల సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. కంప్లైంట్ చేస్తేనే తప్ప అధికారులు స్పందించలేదని జిల్లా అధికారుల చొరవతో సీసీ రోడ్డు నిర్మాణం జరగడం ఆనందంగా ఉందని జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్‌కు ఏపీ నరెడ్కో విరాళం

ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి అందజేసిన ప్రతినిధులు

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అద్భుతమంటూ ప్రశంసలు

అమరావతి, నవంబర్, 22, ప్రభాతవార్త

రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్(నరెడ్కో) ప్రతినిధులు అన్నారు. రాజధాని అమరావతిలో జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిసిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును నరెడ్కో ప్రతినిధులు కలిశారు. నరెడ్కో ప్రతినిధులు శుక్రవారం రూ.75 లక్షల చెక్కును అందజేశారు. గతంలో అందించిన రూ.25 లక్షలతో కలిపి మొత్తం రూ. కోటి విరాళాన్ని నరెడ్కో సీఎంఆర్ఎఫ్ కు అందజేసినట్లయింది. ఈ సందర్భంగా నరెడ్కో ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్రంలో ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని ఉపసంహరించుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. తద్వారా ప్రజల ఆస్తులకు రక్షణ లభించిందని ప్రజలు భావిస్తున్నారన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని అమలుపరచడం ద్వారా రాష్ట్ర నిర్మాణ రంగానికి ఎంతో మేలు చేశారు. రియల్ ఎస్టేట్ రంగం, భవన నిర్మాణ రంగం ఎదుర్కొంటున్న పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రంలో భూముల విలువ పెంచేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని ఏడాదిపాటు వాయిదా వేయాలని విజ్ఞప్తి చేశారు. నరెడ్కో వినతిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయా రంగాలు గాడిలో పడేందుకు అవసరమైన సంపూర్ణ సహకారాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో నిర్మాణ రంగం కీలకమైనదన్నారు. మధ్యతరగతి వారికి అందుబాటు ధరల్లో నాణ్యమైన గృహ నిర్మాణాలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో పెట్టుబడులు. పరిశ్రమలకు వేగవంతమైన అనుమతులు అందించాలన్న ప్రభుత్వ ఆలోచన వినూత్నమైనదని, దీని వల్ల రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి వేగం పుంజుకుని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు భారీగా పెరుగుతాయని నరెడ్కో ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. భవన నిర్మాణాలకు సంబంధించి సింగిల్ విండో అనుమతులు అందించడం ఆ రంగ అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహకాల ద్వారా నిర్మాణ రంగం పునర్వైభవం సంతరించుకుంటుందని పేర్కొన్నారు. నిర్మాణరంగం ఆధారంగా ఎన్నో పరిశ్రమలు ఏర్పాటు అవుతాయి తద్వారా ఉపాధి కల్పన పెరుగుతుంది రాష్ట్ర ఆదాయం కూడా పెరుగుతుందని తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి సీఎంఆర్ఎఫ్ విరాళం అందజేసిన వారిలో నరెడ్కో రాష్ట్ర అధ్యక్షుడు గద్దె చక్రధర్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్లు పరుచూరి కిరణ్ కుమార్, యాగంటి దుర్గాప్రసాద్, తాళ్ళూరి శివాజీ, సెక్రటరీ జనరల్ మామిడి సీతారామయ్య, కోశాధికారి చావా రమేష్ బాబు. అడ్వైజరి కమిటీ చైర్మన్ %జష్ణ. V. పట్టాభిరామ్, తదితరులు ఉన్నారు.

శెభాష్.... శ్రావణి

- క్వారీ మాఫియా వర్సెస్ పోలీసులు
- హెవీ వెయిట్ లారీలపై ఉక్కుపాదం
- భారీ సం

తోట వ్యవసాయ క్షేత్రంలో కార్తీక వన సమారాధన.. తరలి వచ్చిన ప్రముఖులు

నక్కపల్లి,నవంబర్ 22, ప్రభాతవార్త

అదిలీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని అమలాపురం శివారు పార్టీ మీద గ్రామంలో ఉన్న జిల్లా మాజీ గ్రంథాల సంస్థ తోట నగేష్ వ్యవసాయ నిర్వహించిన కార్తీక వనమహోత్సవానికి పెద్ద ఎత్తున ప్రజల తరలివచ్చారు. ఈ ప్రత్యేక కార్యక్రమం మన సంస్కృతిని గౌరవించడం, పర్యావరణ ప్రేమను ప్రోత్సహించడం, సమాజంలో ఐక్యతను బలపరచడంపై ఈ కార్తీక వన సమారాధనలో ప్రత్యేక దృష్టి సారించింది. మాజీ గ్రంథాల సంస్థ మా చైర్మన్ తోట నగేష్ తోపాటు సాంస్కృతిక ప్రదర్శనలు, భారత సంపదను తెలియజేస్తూ. ఆధ్యాత్మిక ప్రసంగాలు, మనసును ఉత్తేజపరుస్తూ. పర్యావరణ చర్యలు, ప్రకృతి సహజీవనానికి ప్రాధాన్యతనిస్తూ. సమాజహిత కార్యక్రమాలు, ఐక్యత సేవను ప్రోత్సహిస్తూ ముందుకు నడిపిస్తున్న. 1997 నుంచి, అదిలీల ఫౌండేషన్ సేవలను కొనియాడారు. భారతీయ సంస్కృతి పరిరక్షణ, సమాజ అభివృద్ధి కోసం పనిచేస్తూ, అనేక ప్రాజెక్టులు చేపట్టింది. ఈ కార్యక్రమం కూడా మన విలువలను గుర్తుచేసుకునే ఒక అద్భుతమైన అవకాశం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ అధినేతను నగేష్ ఆధ్వర్యంలో కాపు కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు.

టీడీపీ కేంద్ర కార్యాలయం గ్రీవెన్స్‌లో అనకాపల్లి జిల్లా నాయకులు

అనకాపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త

విజయవాడ, మంగళగిరి తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న గ్రీవెన్స్ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లాకు చెందిన పార్టీ నాయకులు పాల్గొని సేవలు అందించారు. శాసనమండలి మాజీ సభ్యులు బుద్ధ నాగ జగదీశ్, ఏపీ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ప్రజా సమస్యలపై వచ్చిన వారి నుంచి అర్జీలు స్వీకరించారు. మునగపాక గ్రామ సమస్యలపై పార్టీ సీనియర్ నాయకుడు వెలగా మురళీ, ఎలమంచిలి నుంచి మరి కొందరు నాయకులు గ్రీవెన్స్ లో తమ సమస్యలు చెప్పుకున్నారు.

ఘనంగా శ్రీ సంతోషిమాత అమ్మవారికి పూజలు

అనకాపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త

అనకాపల్లి, గవరపాలెంలో కొలువైన శ్రీ సంతోషిమాత అమ్మవారి దేవస్థానం లో కార్తీక మాసం మూడో శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం దేవస్థానం ఈవో ఉత్సవ కమిటీ సభ్యులు ఆలయ మండపంలో పాలకవర్గం సభ్యుల సమావేశం జరిగింది. డిసెంబర్ నెలలో వచ్చే మొదటి ఏకాదశి ద్వాదశి పర్వదినములలో 45 అమ్మవారి వార్షికోత్సవ కార్యక్రమాల కోసం చర్చ జరిగింది. వార్షికోత్సవంలో భాగంలో అమ్మవారికి 24 గంటలు ఏకం చేసి సుమారు 5000 నుంచి 10000 మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవస్థానం ఆలయ చైర్మన్ మారిశెట్టి భాస్కరరావు, ఈవో టి. రాజా సులోచన శ్రీ జగన్నాథ్ స్వామి దేవస్థానం చైర్మన్ దాడి బుజ్జి, ఆలయ ధర్మకర్తలు బుద్ధ ఈశ్వరరావు, పొలిమేర సన్యాసినాయుడు, ఆళ్ల రవికుమార్, కర్రి మణి, ఆలయ అర్చకులు కామేశ్వర్ , గుమస్తా నాగేశ్వరావు పాల్గొన్నారు.

కొల్లు రవీంద్రను కలిసిన బుద్ధ

అనకాపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త

రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ను శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో తన చాంబర్ లో మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు మర్యాదపూర్వకంగా కలుసుకొని చిత్రపటాన్ని అందించారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా సమస్యలను దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను వివరించారు. త్వరలో అనకాపల్లి జిల్లా పర్యటనకు వస్తున్నానని నాగ జగదీష్ కి తెలిపారు.

ఆసుపత్రిలో రోగులకు పళ్ళు, పాలు, రొట్టెలు పంపిణీ..

నక్కపల్లి,నవంబర్ 22, ప్రభాతవార్త

భగవాన్ సత్యసాయి బాబా 99 వ జన్మదినోత్సవం సందర్భంగా నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిలో శుక్రవారం రోగులను పరామర్శించి వారికి కాలు రొట్లు పళ్ళు పంపిణీ చేశారు. సత్య సాయి బాబా జన్మదినోత్సవ సందర్భంగా కొత్త భగవాన్ ఇంటివద్దన్న బాబా మందిరం వద్ద ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన మండలి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సేవలో కక్కిరాల.సురేష్, కొత్త భగవాన్, ఎన్ వి ఎస్.విశ్వేశ్వరరావు, కొత్త రాము, బండారురాజేశ్వరరావు, అవ్వారి భాస్కర్‌లు పాల్గొన్నారు.

మా భూములలో సర్వేలు చేయవద్దు.. రైతులు డిమాండ్

నక్కపల్లి,నవంబర్ 22, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం పెద్ద తీనార్ల వేంపాడు, నెల్లిపూడి రెవెన్యూ పరిధిలో రెవెన్యూ అధికారులు రైతులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా చేస్తున్న భూములు సర్వే లు వెంటనే నిలిపివేయాలని పెద్ద తీనార్ల ,వేంపాడు, నెల్లిపూడి రెవెన్యూ పరిధిలోని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్టాన్ని ఉల్లంఘిస్తూ రెవెన్యూ అధికారులు ఈ భూములు సర్వేలు చేస్తున్నారని వెంటనే భూ సర్వే నిలుపుదల చేయాలని, లేని పక్షంలో రైతులను సమీకరించి ఆందోళన చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.సత్యనారాయణ, ఎం.రాజేష్, శివాజీ రాజు, ఎం.కొర్లయ్య, బుజ్జి,జబాది రాజు, అయినంపూడి రవిరాజు ,పేరూరి బాబ్జి, అయినంపూడి సురేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

అనకాపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త

జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కైలాసగిరి పోలీస్ పెరేడ్ మైదానంలో నిర్వహించే వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2024 ను ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా క్రీడా పతాకం, పావురాలను ఎగరవేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. పోటీల్లో పాల్గొనే అనకాపల్లి, పరవాడ, నర్సీపట్నం, సబ్ డివిజన్స్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు అధికారులు, సిబ్బంది మార్చ్ పాస్ట్ నిర్వహించారు. అనంతరం స్పోర్ట్స్ మీట్ ప్రారంభ సూచకంగా గాలిలోకి బెలూన్లను ఎగరవేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 22, 23 తేదీలలో జరిగే వ్యక్తిగత జట్టు విభాగాల్లో అథ్లెటిక్స్, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, షటిల్ బ్యాడ్మింటన్, కబడ్డీ మొదలైన ఆటలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్రీడల సమయంలో క్రీడా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ స్పోర్ట్స్ మీట్లో పాల్గొనాలని, పోలీస్ అంటేనే 365 రోజులు మానసిక ఒత్తిడిని అధిగమిస్తూ విధులు నిర్వహించడమని, అటువంటి పోలీస్ సిబ్బందికి క్రీడా పోటీలు మానసిక స్థైర్యాన్ని, ఒత్తిడిని దూరంగా ఉంచి, మానసిక ఉల్లాసం, ఆహ్లాదాన్ని కలిగిస్తాయన్నారు. ఈ క్రీడల ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని ఈ స్పోర్ట్స్ మీట్ ను నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన్ రావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీమతి ఎం.శ్రావణి, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ జి.ఆర్.ఆర్.మోహన్, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్ లు రామకృష్ణారావు, మన్మధరావు, నరసింహమూర్తి, సంజీవరావు జిల్లాలోని సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

గంటా శ్రీనివాసరావును కలిసిన ప్రగడ

ఎలమంచిలి నవంబర్ 22 ప్రభాతవార్త

మాజీ మంత్రివర్యులు భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ఘంటా శ్రీనివాసరావును రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు, విజయవాడలో జరుగు ప్రమాణ స్వీకారానికి రావలసిందిగా ఆహ్వానించారు.

ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి : ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.బాబ్జి

ఎలమంచిలి నవంబర్ 22 ప్రభాతవార్త

అఖిల భారత విద్యార్థి సవఖ్య(ఏఐఎస్ఎఫ్) 49 వ రాష్ట్ర మహాసభలు విజయనగరంలో నవంబర్ 27 నుంచి 30వ తేదీ వరకు జరుగుతున్న తరుణంలో శుక్రవారం స్థానిక మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, బ్రిటిష్ పాలకులను ఈ దేశం నుంచి తరిమి కొట్టాలని లక్ష్యంతో, స్వాతంత్ర సంగ్రామ పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 49వ రాష్ట్ర మహాసభలకు విజయనగరం లో జరుగుతాయని తెలిపారు. విద్య ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ కాషాయకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి లోకం ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కారానికి శ్రీకారం చుట్టాలని తెలిపారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా కాషాయీకరణ చేసే పద్ధతులలో జాతీయ నూతన విద్యా విధానం వల్ల ఇప్పటికే రాష్ట్రంలో చాలా విద్యాసంస్థలు మూతబడడం కూడా జరిగిందని తక్షణమే జాతీయ నూతన విద్యా విధానం రద్దు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్ భవనాలు కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న వాటిని గుర్తించి తక్షణమే సొంత భవనాలు నిర్మించాలన్నారు. ప్రభుత్వ హాస్టల్లో అద్దె భవనాలలో నిర్వహిస్తూ లక్షల రూపాయలు అద్దెలు కడుతున్నారు కానీ వాటికి సొంత భవనాలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ, జగదీష్, శ్రీను ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీకొన్న కారు .. వ్యక్తి మృతి

కసింకోట, నవంబర్ 22, ప్రభాతవార్త

కసింకోటలోని శ్రీ నూకంబిక అమ్మవారి దేవాలయం ఎదురుగా ఆర్ఇసిఎస్ కార్యాలయం దగ్గరలో జాతీయ రహదారి 16 వద్ద గురువారం రాత్రి నడుచుకుంటూ వెళుతున్న గుత్తి తెలియని వ్యక్తిని కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్టు కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు తెలిపారు. మృతుడిని అనకాపల్లి ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుని ఆచూకీ తెలిసినవారు కసింకోట పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని తెలిపారు. ఎస్సై మనోజ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని సిఐ స్వామినాయుడు చెప్పారు.

పోరాటాలను ఉధృతం చేస్తాం "యుటిఎఫ్

నక్కపల్లి,నవంబర్ 22, ప్రభాతవార్త

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటానికి వెనుకడుగు వేయని సంఘం యుటిఎఫ్ అని ఆ జిల్లా కోశాధికారి జె రాజేష్ అన్నారు. నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం సాయంత్రం మండల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యల పైన రాజీలేని పోరాటం చేసే ఏకైక సంఘం ఏదైనా ఉందంటే అది యుటిఎఫ్ అని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వంపై ఉపాధ్యాయుల సమస్యల పైన ఒత్తిడి తీసుకురావడమే కాకుండా కౌన్సిల్లో సైతం గళం విప్పే సంఘం యుటిఎఫ్ అని అన్నారు. నిర్ణ యాతమైన పాత్ర పోషిస్తాదని అందుకే రాష్ట్ర వ్యాప్తంగా అత్యధికమైన సభ్యులు గలిగిన సంఘం యూటీఎఫ్ నిలబడిందని అన్నారు. రానున్న కాలంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన పెద్ద ఎత్తున పోరాటం చేసేందుకు కార్యచరణ సిద్ధం చేస్తున్నామని చెప్పారు. నక్కపల్లి మండలం నూతన కమిటీని ఆయన పర్యవేక్షణలో ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షులు సి హెచ్ ఏ ఎస్ ఎన్ మూర్తి, అధ్యక్షులుగా డి ఆర్ కే శాస్త్రి ,ఉపాధ్యక్షులుగా బి.నాగమణి ,శివయ్య ప్రధాన కార్యదర్శి జి మహేష్, కోశాధికారి కేవీ సత్యనారాయణ, కార్యదర్శులుగా వి.సూరిబాబు, వి. ఆశా భాను, ఎన్ఎస్ఎల్ ప్రశాంతి, పివిఎన్ ఎం రాజేష్, జి రాజు, గణేష్ చంద్ర, జి ప్రవీణ్ కుమార్, ఎస్. హరి ప్రసాద్, ఏ. మోహన్, ఎం.సత్యనారాయణశంకర్రావు, ఏ.శంకర్రావు, పి.దుర్గాప్రసాద్, ఆడిట్ కమిటీలో కె. జయరాజ్ డీజే శ్రీపతి, జిల్లా కౌన్సిలర్లు సభ్యులుగా జి. రాజబాబు, పివి వెంకటరావు, మాడెం సత్యనారాయణ, పి శ్రీకాంత్, వై ఉమాదేవి, ఎం జె నాయక్, టీ నానాజీ, లు ఎన్నికయ్యారు ఎన్నికైన సభ్యులు ఇచ్చే ప్రమాణ స్వీకారం చేయించారు.

ప్రహరీ గోడ పనులు ప్రారంభం..

నక్కపల్లి,నవంబర్ 22, ప్రభాతవార్త

నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ పనులను శుక్రవారం పూజా కార్యక్రమంలో అనంతరం ప్రారంభించారు. ఈ పనులను టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా ప్రారంభమయ్యాయి. 13 లక్ష రూపాయలు తో ఈ ప్రహరీ గోడ పనులు ప్రారంభించడం జరిగిందని వెంకటేష్ చెప్పారు. ఎప్పటినుంచో ప్రహరీ గోడ లేక ఈ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని చెప్పారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు ఈ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు తో పాటు టిడిపి పట్టణ అధ్యక్షులు అడ్డూరి లోవరాజు, నాయకులు దేవవరపు లోవరాజు, కొప్పిశెట్టి వీరబాబు ,నరేష్ తోపాటు పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

రైతులకు గడ్డి కోసే యంత్రాలు పంపిణీ

కసింకోట, నవంబర్ 22, ప్రభాతవార్త

40 శాతం రాయితీపై గడ్డి కోసే యంత్రాలు ప్రభుత్వం అందిస్తుందని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని నర్సింగబిల్లి పశు వైద్య అధికారిణి డాక్టర్ చైతన్య మణి అన్నారు. శుక్రవారం మండలం లోని నూతలగుంటపాలెం గ్రామంలో 3 పాడి రైతులకు సర్పంచ్ కలిగెట్ల నాగరత్నం నాయుడు, కలిగెట్ల సింహాద్రి,ఎలమంచిలి వెంకట్రావు,కూటమి నాయకులు చేతుల మీదుగా 2 హెచ్ పి మోటారు సామర్థం ఉన్న గడ్డి కోసే యంత్రాలని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పశు వైద్య అధికారిణి మాట్లాడుతూ యంత్రంతో గడ్డిని ముక్కలుగా చేయడం ద్వారా మేత వృధా కాకుండా పశువులు పూర్తిగా తినడం , పశువులు 10 నుంచి 15 శాతం ఎక్కువ గ్రాసాన్ని సంగ్రహిస్తాయని , తద్వారా 5 నుంచి 10 శాతం పాల దిగుబడి పెరుగుతుందన్నారు . పాల ఉత్పత్తి వ్యయం తగ్గుతుందని. పశుగ్రాసాలు కాండం పెద్దగా, లావుగా ఆకులు వెడల్పుగా, పొడవుగా ఉంటే పశువులు పూర్తిగా తినలేవు. లేత ఆకులు తిని కాండాన్ని విడిచిపెడతాయన్నారు. 70 శాతం మాత్రమే తింటాయని ఇలాంటి సందర్భంలో చిన్న చిన్న ముక్కలుగా చేస్తే 90 శాతం మేత సద్వినియోగం అవుతుంది మరియు రుచి కూడా పెరుగుతుంది అని తెలిపారు . నాయకులు మాట్లాడుతూ గడ్డి కోసే యంత్రం పూర్తి ధర రూ.33790 కాగా ప్రభుత్వ రాయితీ 40 శాతం పోను రైతు రూ.20,382 చెల్లించాలని నిర్ణయించడం జరిగిందన్నారు . ప్రభుత్వం ఇస్తున్న పథకాలను పాడి రైతులు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నుతలగుంటపాలెం పశు సహాయకుడు తీ.రాజేష్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

చేనేత కాలనీకి నీటి ఉధృతి నివారించేందుకు నిధులు మంజూరు..

నక్కపల్లి,నవంబర్ 22, ప్రభాతవార్త

తుఫాను వస్తే ఎక్కడ కాలనీ ముంపు గురవుతుందని భయంతో ఉన్న చేనేత కాలనీవాసులకు ఆ భయాందోళన తప్పించేందుకు ఉధృతిని నివారించేందుకు పది లక్షల రూపాయలతో రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేపట్టనున్నామని మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ శుక్రవారం తెలిపారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఇచ్చిన హామీ మేరకు ఈ నిధులు మంజూరు అయ్యాయని త్వరలో పనులు చేపడతారని ఆయన చెప్పారు. వర్షాకాలం వచ్చిందంటే కాలనీవాసులు భయాందోళనలతో ఉండేవారిని అటువంటి పరిస్థితి భవిష్యత్తులో రాకుండా ఉండేందుకు శాశ్వత పరిష్కారం లో భాగంగా ఈ నిధులు మంజూరయ్యారని త్వరలో పనులు చేపడతారని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా నక్కపల్లి బాలుర ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం 13. 5 లక్షలతో చేపట్టనున్నామని అందుకు సంబంధించిన పనులు ప్రారంభమయ్యాయి అని ఆయన చెప్పారు. ఆయనతోపాటు టిడిపి నాయకులు అడ్డూరి లోవరాజు, మీసాల ఉమామహేశ్వరరావు, దేవరపు లోవరాజు, కొప్పిశెట్టి వీరబాబు, అల్లాడ తాతారావు, నరేష్, అల్లాడ సన్యాసిరావు, నాగిరెడ్డి వెంకటరమణ తదితరులు ఉన్నారు.

వ్యాపార రంగాలపై విద్యార్థులకు శిక్షణ..

నక్కపల్లి,నవంబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన9.10 తరగతి విద్యార్థులకు వృత్తి విద్య కోర్సు రిటైల్ అమ్మకాలు అనే అంశం పై శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ మేరకు వ్యాపారానికి సంబంధించిన అవగాహన కోసం ఇండస్ట్రియల్ విజిట్లో భాగంగా స్థానిక వేంపాడు టోల్ గేట్ వద్ద గల "శ్రీహర్ష ఫర్నీచర్స్ స్టోర్‌ను సందర్శించారు. విద్యార్థులకు అమ్మకాలు, కస్టమర్ల సర్వీసును గురించి వారికి వివరించారు. రిటైల్ ట్రైనింగ్ శిక్షణ అనంతరం పదవ తరగతి తరగతి విద్యార్థులకు ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షలు నందు ఒకేషనల్ పరీక్షగా జరుగుతుందని తద్వారా పరీక్ష పరీక్ష పాసైన విద్యార్థులకు ఎస్ఎస్ సి బోర్డు ఒకేషనల్ రిటైల్ సర్టిఫికెట్ అందజేస్తుందని, ఈ సర్టిఫికేట్ ద్వారా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉంటాయని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం మూర్తి తెలిపారు. సమగ్ర శిక్షణాభియాన్ ద్వారా అందించే శిక్షణ విద్యార్థులను ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఒకేషనల్ ట్రైనర్. మహేశ్వరి విద్యార్థులను ఫీల్డ్ విజిట్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

నాగన్నదొరపాలెంలో... పాఠశాలపై కప్పు పెచ్చులు ఊడి విద్యార్థికి గాయం

గొలుగొండ నవంబర్ 22, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం నాగన్న దొరపాలెం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పాఠశాల భవనం పై కప్పు పెచ్చులూడి విద్యార్థికి గాయమైంది. శుక్రవారం ఉదయం పాఠశాల తెరచుకున్న కొద్ది సమయానికే ఈ సంఘటన చోటు చేసుకుంది. ఐదో తరగతి చదువుతున్న విద్యార్థి రాయపురెడ్డి లక్ష్మణ్ తోటి విద్యార్థులతో కలిసి వరండాలో ఉపాధ్యాయుడు గణేష్ కంబైన్ క్లాస్ నిర్వహిస్తుండగా పాఠశాల పైకప్పు నుండి లక్ష్మణ్ కు తలకు గాయమైంది. వెంటనే ఫస్ట్ ఎయిడ్ చికిత్స అందించారు. ఈ విషయం తెలుసుకున్న తాహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంఈఓ మూర్తి, ఎంపీపీ గజ్జల మణికుమారి పాఠశాల సందర్శించి విద్యార్థితో మాట్లాడారు. పైకప్పు వరండా భీములు పెచ్చులు ఊడుతున్నాయని మరమ్మతులకు సిఫార్సు చేస్తామని తెలిపారు. గాయం తీవ్రతపై కూడా పరిశీలించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఎంపీపీ తన నిధుల నుండి 2 లక్షల రూపాయలు మరతుకు కేటాయిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ ఐ కొండబాబు సీనియర్ అసిస్టెంట్ నాగరాజు, వీఆర్వోలు అప్పారావు, నారాయణమూర్తి, అప్పారావు స్థానిక గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్‌లో పాల్గొన్న ప్రగడ..

ఎలమంచిలి నవంబర్ 22 ప్రభాతవార్త

మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నాగేశ్వర రావు పాల్గొన్నారు. ప్రజల వద్దనుండి వినతులు స్వీకరించారు. ప్రజా దర్బార్‌లో స్వీకరించిన వినతులు వీలైనంత త్వరగా సమ స్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు..

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలంటూ డిపో వద్ద ధర్నా

అనకాపల్లి, నవంబర్ 22, ప్రభాత వార్త

స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం అనకాపల్లి డిపోలో కార్మికుల సమస్యలపై ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా ని ఉద్దేశించి అనకాపల్లి డిపో అధ్యక్షులు బి.అప్పారావు, కార్యదర్శి పి ఎన్ వీ పరమేశ్వరరావు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ శంకర్రావు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎదురయ్యే కేసులలో పనిష్మెంట్లు ఒక క్రమ పద్ధతిలో ఉండాలని గత ఎండి ఇచ్చిన 1/ 2019 సర్కులర్ విధిగా అమలు చేయాలని, టికెట్ తీసుకునే బాధ్యత ప్రయాణికుల కే ఉండాలని, ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన జీవో నెంబర్ 70,71 లు మార్పు చేయాలని, సస్పెన్షన్ లు ఆపాలని డిమాండ్ చేశారు. డ్రైవర్, కండక్టర్, మెకానిక్, ఏడీసీలు సూపర్వైజర్లు ఆఫీస్ సిబ్బంది తదితర అన్ని కేటగిరీ ల ఉద్యోగులపై వేధింపులు, పనిష్మెంట్లు, ఆపాలని అన్నారు. స్ప్రింగ్, టైర్, యుటిఎస్, టిమ్ము మిషన్ డామేజ్ రికవరీ లు, పని భారాలు ఆపాలని, కొత్త బస్సు లు కొని, అద్దె బస్సు డ్రైవర్లు తో రిక్రూట్మెంట్ లు జరపాలని అన్నారు. అద్దె బస్సులు, ఔట్సోర్సింగ్ కార్మికులకు కాల్ ఆన్ డ్రైవర్లకు టైం స్కేల్ అమలు చేయాలని, ఫైనాన్స్ డిపార్ట్మెంట్ ఇచ్చిన జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఫైర్ బస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పలకా సత్యనారాయణ, ఎస్,ధబ్ల్యూ,ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

నిరంతర ఉపాధ్యాయుల శ్రామికుడు రఘువర్మను గెలిపిద్దాం : ఏపీటీఎఫ్ నేత ధర్మారావు

నక్కపల్లి ,నవంబర్ 22, ప్రభాత వార్త

రాజకీయాలకతీతంగా ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతర శ్రామికుడిగా పనిచేసే ఎమ్మెల్

మామిడి రాజుకు తెలుగుదేశం పార్టీ నాయకుల పరామర్శ

వి.ఆర్.పురం, నవంబర్ 22, ప్రభాతవార్త

ప్రముఖ రైతు, టిడిపి నాయకులు మామిడి రాజును శుక్రవారం తెలుగు దేశం పార్టీ నాయకులు రేఖపల్లిలోని ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల మామిడి రాజు తీవ్రమైన అస్వస్థతకు గురై, తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం నగరంలోని స్థంభద్రి కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది, కోలుకొని ఇటీవల ఇంటికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు రాజు ఇంటికి వెళ్ళి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆచంట.శ్రీనివాస్, ఆ పార్టీ మండల ప్రధాన కార్యాదర్శి బురకా.కన్నారావు, ఎంపిటిసి వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యాదర్శి బొర్ర.నరేష్ కుమార్, మాజీ జెడ్.పి.టి.సి, ముత్యాల రామారావు, నియోజకవర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక.సూర్య ప్రకాష్ రావు, ఐటిడిపి కన్వినర్ ముత్యాల.సిద్ధు, విష్ణు తదితరులు ఉన్నారు.

పర్యాటక ప్రాంతాల్లో పారిశుద్ధ్య మెరుగుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

చింతపల్లి, నవంబర్ 22,ప్రభాతవార్త

పర్యాటక ప్రాంతాల్లో పారిశుద్ధం మెరుగు కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని టిడిపి జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి చల్లంగి లక్ష్మణరావు కోరారు. గురువారం చింతపల్లి ఎంపీడీవో గా నూతన బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీ వో యు ఎస్‌వి శ్రీనివాస్ రావుని టిడిపి నాయకులు పుష్ప గుచ్చం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ, పర్యాటక సీజన్ ప్రారంభం కావడంతో చెరువుల వనం, తాజంగి, లంబసింగి తదితర ప్రాంతాలను సందర్శిస్తారు అన్నారు. దీంతో అపారుద్ధ్య సమస్య ఏర్పడు తుందన్నారు. పర్యాటక ప్రాంతాల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రత్యేక కృషి చేయా లని ఆయన కోరారు ప్రజల నుంచి వచ్చే సమస్యలను సాధ్యమైనంత వేగంగా పరిష్కరించాలన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు, టిడిపి నాయకులు రేమల ఆనందరావు,, అబ్బాయి నాయుడు, లక్ష్మణ్, మహేంద్ర, అర్జున్, మంగు, అప్పారావు, గంగరాజు, పడాల సతీష్, చిన్న కాసిం వల్లి, బేతాళుడు, సర్పంచ్ సాగిన వరలక్ష్మి పాల్గొన్నారు.

మన్యంలో వరి కోతలు ప్రారంభం

చింతపల్లి,నవంబర్22,ప్రభాతవార్త

మన్య ప్రాంతంలో వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. వరి సాగు ప్రారంభ దశలో అల్పపీడన ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురవడంతో పంట నష్టం జరుగుతుందని అల్లాడిన గిరి రైతులు ఆ వరి పంట ఆశించిన రీతిలో చేతికి అంది రావడతో రైతులు వరి కోతలకు సమాయత్తం అయ్యారు. ఈ దశలో గడచిన కొద్దిరోజుల క్రితం అల్పపీడనం ఏర్పడే ఆకాశం ఉండి మేఘావృతం కావడమే కాక మన్య ప్రాంతంలో ఒకటి రెండు రోజులు వర్షాలు కురిసాయి. దీంతో అక్కడక్కడ వరి పంట కోత కోసిన గిరి రైతాంగం చేసేదేమీ లేక తలలు పట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. మిగిలిన రైతాంగం పంట పండినప్పటికీ అల్పపీడన ప్రభావం తగ్గాక కోతలకు ఉపక్రమించవచ్చు అని భావించారు. ఈ తరుణంలో అల్పపీడన ప్రభావం తొలగిపోయి చలి ప్రభావం పెరగడంతో గిరి రైతులు వరి కోతలకు ఉపక్రమించారు. గడచిన రెండు రోజులుగా చింతపల్లి, జీకే వీధి,కొయ్యూరు మండలాలతో సహా మన్యంలోని అన్ని మండలాలలో వరి కోతలు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి.

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బెంచీల వితరణ

చింతపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త

చింతపల్లి ప్రభుత్వ వసతి గృహ వార్డెన్ పి. వినాయక రావు, జి.తిరుపతిరావు, అతిథి అధ్యా పకులు కలిసి విద్యార్థులు కూర్చోవడానికి వీలుగా ఏడు సిమెంటు బెంచీలను వితరణ చేసినట్లుగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయభారతి తెలిపారు. విద్యార్థులకు అలాగే కళాశాలకు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు అతిథులకు అసౌ కర్యం కలగకుండా ఇలా బెంచీలను వితరణ చేయడం మంచి పరిణామమని ఇటువంటి కార్యక్రమాలు కలశాలలో మరిన్ని జరిగి మన కళాశాల అల్లూరి జిల్లాలో మంచి పేరును సంపాదించుకోవాలని హామీ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ . కేజియా, కె.సంతోషి, జగదీష్ బాబు, గ్రంథాలయ అధికారి జగతరాయ్, వి. ఈశ్వరరావు, ఎం నాగేంద్రబాబు, పూర్ణ, శ్రీనివాస్ రవీంద్రబాబు, సాగిన నాగరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

అందరి సహకారంతో ఏకలవ్య క్రీడా పోటీలు

అరకులోయ, నవంబర్ 22, ప్రభాతవార్త

అరకలోయ ఏపీ గురుకుల క్రీడా పాఠశాల మైదానంలో గత మూడు రోజులుగా జరిగిన 4వ రాష్ట్రస్థాయి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠ శాలల క్రీడా పోటీలు మరియు ఎంపిక అందరి సహకారంతో విజయ వంతంగా ముగిసాయని గురుకులం కోఆర్డినేటర్, అరకులోయ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్ పి ఎస్ ఎన్ మూర్తి తెలిపారు. శుక్రవారం స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ముగింపు సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగిన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో రాష్ట్రంలోని 28 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ నుంచి 1187 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి 4వ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో 22 విభాగాల్లో పోటీలు జరిగాయని, విజేతలకు మెమొంటోలు, బహుమతులు అంద జేయడం జరిగిందన్నారు. ఇదిలా ఉండగా అరకులోయ లో జరిగిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగిందని, వారందరూ వచ్చే నెలలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలియజేశారు. కాగా ఈ పోటీల నిర్వహణకు తమకు పూర్తిస్థాయిలో సహాయ, సహకారాలు అందించిన గురుకులం, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఐటీడీఏ పీవో అభిషేక్, మోనటరింగ్ అధికారి ఏ రఘునాథ్, సహాయ కార్యదర్శి రాఘవాచారి, కన్వీనర్ ఎంవి రమణారావు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అలాగే క్రీడా పోటీల విజయవంతానికి, వసతి సదుపాయం కల్పించిన స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు కు తన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

ఎన్‌పిసీఐ లింకు కోసం పోస్ట్ ఆఫీస్‌ను సంప్రదించండి

కొయ్యూరు నవంబర్ 22 ప్రభాతవార్త

ఎన్ పిసీఐ లింకు కోసం తమ పరిధిలోని ఖాతాదారులం తా తమ పోస్ట్ ఆఫీస్ను సంప్రదించాలని కొయ్యూరు సబ్ పోస్ట్ మాస్టర్ బి.వీరభద్రరావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. కేంద్ర రాష్ట్ర పథకాలు తప్పకుండా పొందాలంటే తప్పనిసరిగా ఎన్‌పిసిఐ మ్యాపర్‌లో ఆధార్ను బ్యాంక్ అకౌంట్ కు లింక్ చేయకపోతే వెంటనే తమ పోస్ట్ ఆఫీస్‌కి వచ్చి ఐపీపీబి అకౌంట్ ఓపెన్ చేయించుకోవాలని ఆయన కోరారు. ఈ అకౌంట్ ఓపెన్ చేసుకునేందుకు కేవలం ఆధార్ నెంబర్, సెల్ ఫోను ఉంటే సరిపోతుంది అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను డిబిటి ద్వారా పొందాలంటే తప్పనిసరిగా ఈ అకౌంట్ ను ఓపెన్ చేసుకోవాలని సబ్ పోస్ట్ మాస్టర్ వీరభద్రరావు వివరించారు. దీనివలన ఉపాధి హామీ పథకం, తల్లికి వందనం తదితర పథకాలతో పాటు ఫోన్ పే తదితర సౌకర్యాలను పొందేందుకు ఉపయోగ పడుతుం దని పోస్ట్ మాస్టర్ వివరించారు. ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిబ్బంది నాగూరు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రెషర్స్ డే

అరకులోయ, నవంబర్ 22, ప్రభాతవార్త:

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంకు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె భరత్ కుమార్‌నాయక్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రథమ సంస్థ సంవత్సరంలో చేరిన జూనియర్ విద్యార్థులను సీనియర్స్ ఆహ్వానించడమనే సత్ సంప్రదాయాన్ని విద్యార్థులు చాలా చక్కగా పాటిస్తున్నారని అన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని వారు ఆశించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బేతా రాజా రావు మాట్లా డుతూ సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తూ సోదర భావం తో మెలగాలన్నారు. మరొక ముఖ్యఅతిథి దండకారణ్య కళాశాల ప్రిన్సిపల్ కె శ్రీనుబాబు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఎదగాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సంస్క్ రృతిక కార్యక్రమాలు ఆహ్లాద కరంగా జరిగాయి. కార్యక్రమంలో కళాశాలల అధ్యాపకులు, హాస్టల్ వార్డెన్స్, అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

వరిలో మెడ విరుపు తెగులు నివారణకు చర్యలు చేపట్టండి

రాజవొమ్మంగి, నవంబరు 22, ప్రభాతవార్త

చలి ఉధృతంగా పెరిగిన కారణం గా వరి పొలాల్లో మెడ విరుపు (తెల్ల వెన్ను) తెగులు పెరుగుతున రీత్యా తగు నివారణ చర్యలను చేపట్టాలని ఇన్‌చార్జి వ్యవసాయాధికారి చక్రధర్ రైతులకు సూచిస్తున్నారు. యం.టి.యు..1061 రకంలో ఈ తెగులు ముఖ్యముగా గింజలు పాలు పోసుకుని గింజలు గట్టిపడే దశలో వస్తుందని అన్నారు.ఈ తెగులు వల్ల గింజలకు సరిగా పోషకాలు అందక గింజలు తాలు (చచ్చు) గింజలుగా అయ్యిపోతాయన్నారు.పొలంలో తెల్ల కంకెలు పాలుపోసుకునే దశ లో గాని, గింజగట్టి పడే దశలో గాని పంట ఉంటే కనుక తెగులు సోకకుండా నివారణను చేపట్టాలన్నారు. మిశ్రమ మందులు అయిన ట్రైఫ్లోక్సిస్ట్రోబిన,టెబుకోనజోల్ 80గ్రాములు లేధా ట్రైసైక్లాజోల్, పికోక్సిస్ట్రోబిన్ 400 మిల్లీ లీటర్లు లేధా అజోక్సిస్ట్రోబిన్ , డిఫెనోకోనజోల్ 200 మిల్లీ లీటర్ల మందును ఎకరా పొలం కి 200 లీటర్లు నీటి లో కలిపి పిచికారి చెయ్యాలని వ్యవసాయ అధికారి పి చక్రధర్ తెలియజేసారు.

పిఎం జన్మాన్ పక్కాఇళ్ల నిధులు పెంచాల్సిందే

కొయ్యూరు నవంబర్ 22 ప్రభాతవార్త

పీఎం జగన్ పథకంలోని పివిడిజి గ్రామాల్లో మంజూరైన పక్కాఇళ్ల నిర్మాణాలకు గాను నిధులు పెంచాల్సిన అవసరం ఉందని సిపిఎం మండల కమిటీ సభ్యుడు తాంబేలి ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని డౌనూరు పంచాయతీ, తులబాడ, నిమ్మలపాలెం గ్రామాలకు చెందిన పీఎం జన్మన్ పథకంలో భాగంగా పివిటిజి హౌసింగు లబ్ధిదారులతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూపీఎం జన్మన్ పథకంలో హౌసింగ్ కి రూ.2. 30 లక్షలు ఏమాత్రం సరిపోవని, ఇటుక, సిమ్మెంటు, మేస్త్రి కూలి, ఇతర సామాన్లు ధరలు భారీగా పెరిగాయన్నారు. దీనివలన తమ సొంతఇల్లు కల నెరవేరుతుందా? లేదా? అని పీవీటిజిలు ఆందోళనలో పడ్డారని, ఈ నిధులుతో ఇల్లు కట్టడం చాలా కష్టమని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీసం రూ.ఐదు లక్షలు వరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఇళ్లు కట్టుకోవాలన్న ఉద్దేశంతో, జీడితోటలు తాకట్టు పెట్టి, స్థిరాస్తు లైన మేకలు, గొర్రెలు, ఆవులు,దూడలు అమ్ముకొని అలాగే వడ్డీ వ్యాపారుల దగ్గర డబ్బులు తీసుకుని ఇబ్బందులు పడుతూ అతి కష్టం మీద ఇల్లు పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులు ప్రయత్నం చేస్తున్నా రన్నారు. కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో స్పందించి పీవీటీజీలకు కనీసం రూ.ఐదు లక్షలు హౌసింగ్ గ్రాంట్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ లబ్ధిదారులు సీందరి మల్లేష్, తాంబేలు అప్పారావు, కొర్ర బాలయ్య, సీందరి నాని బాబు, జాను, అర్జున్, గేమ్మెల రాజు, టి.చిట్టిబాబు, సత్తిబాబు, అచ్చి బాబు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

మారేడుబాకలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం

రాజవొమ్మంగి, నవంబరు 22, ప్రభాతవార్త

శుక్రవారం మారేడుబాక గ్రామంలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరిగింది. జడ్డంగి పి.హెచ్.సి డా.నాగార్జున 64 మందికి వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. చలి తీవ్రత పెరుగుతున్న రీత్యా చలిని తట్టుకోవడానికి రాత్రి వేళల్లో స్వటర్లు, నిద్రించే. సమయంలో రగ్గులను కప్పు కొవాలన్నారు. మంచులో తిరిగే సమయంలో జాగ్రత్తలను పాటించకుండా తిరిగితే జలుబు, దగ్గు వంటి రోగాలు బారినపడే అవకాశం ఉందన్నారు. వేడి పదార్థాలను ఆహారంగా తీసుకోవాలని సూచించారు.డా.జి.నాగార్జున, హెచ్.వి చిన్నయ్యమ్మ, ఏ. ఎన్.ఎం.లు నూకరత్నం, రాజులమ్మ, 104 డి.ఇ.ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలిచ్చి, రూ.5 లక్షల నిధులివ్వాలి

కొయ్యూరు నవంబర్ 22 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో అర్హులకు మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో లబ్ధిదారులకు రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించి, గృహ నిర్మాణాలకు రూ.ఐదులక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, సీనియర్ నాయకులు శివలంక కొండలరావు, పార్టీ మండల మాజీ కార్యదర్శి గండేపల్లి నూకరాజు, రైతు సంఘం నాయకులు వియ్యపు నానాజీ, దర్శి సతీష్, మాదల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గుమ్మ రాంబాబు, మహిళా అధ్యక్షురాలు కె.లక్ష్మి, సుర్ల వెంకన్నదొర తదితరులు పాల్గొని తాసిల్దార్ ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. నేతలు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి రేట్లు కూడా విపరీతంగా పెరిగిపోయాయని, ఇళ్ల నిర్మాణ సామాగ్రి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, ఇటువంటి తరుణంలో ఇళ్ల నిర్మాణాలకు రూ. 5 లక్షల వరకు ప్రభుత్వం నిధులు ఇచ్చి, తద్వారా పేదవారి సొంతింటి కలను సాకారం చేయాలని వారు కోరారు.

పోలీసుల సంకల్పంతో డ్రగ్స్ నిర్మూలనకై చైతన్యం : డొంకరాయి ఎస్సై శివకుమార్

మోతుగూడెం, నవంబరు 22, ప్రభాతవార్త

మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహన కల్పించుటలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్గర్ చేపట్టిన సంకల్పం అనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించుటలో డొంకరాయి ఎస్సై శివకుమార్ శుక్రవారం డొంకరాయి ఆశ్రమ హైస్కూల్ బాలికలతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ సంకల్పం అనే ప్రోగ్రామ్ ద్వారా జిల్లా లో గంజాయి అనే డ్రగ్ లేకుండా చేయాలనే ఉద్దేశంతో ఈ సంకల్పం అనే ప్రోగ్రాంను రూపొందించినట్లు తెలియజేశారు. చింతూరు ఏ.ఎస్.పి పంకజ్ కుమార్ మీనా సంకల్పం అనే కార్యక్రమం నిర్వహించుట ద్వారా విద్యార్థుల్లో గంజాయి వంటి డ్రగ్స్ పై అవగాహన పెంపొందించేలా చేయాలని సూచించినట్లు తెలిపారు. గంజాయి పండించడం గంజాయి రవాణా చేయడం వంటి సమాచారం తెలిస్తే వెంటనే 9381123100 నెంబర్ కు తెలియచేయాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి వారికి తగిన పారితోషకం అందజేస్తామని తెలిపారు. అనంతరం విద్యా హక్కు చట్టం, జువనైల్ జస్టిస్ చట్టంపై అవగాహన కల్పించారు.

పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత

చింతూరు, నవంబర్ 22 ప్రభాతవార్త

చింతూరు డివిజన్లోని శ్రమదాన కార్యక్రమంలో ఈ ప్రాంత ప్రజలు భాగస్వాము లు కావాలని చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భారత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భారత్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రజలందరూ భాగస్వాములు అవ్వాలని అంటు వ్యాధులు ప్రబలకుండా అందరం కలిసికట్టుగా వ్యక్తిగత శ్రమదానం చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. చింతూరు డివిజన్ కేంద్రంలో సంత మార్కెట్ కు వచ్చే గిరిజనులకు అంటు వ్యాధులు ప్రబలకుండా అందరం కలిసికట్టుగా శ్రమదాన కార్యక్రమంతో పరిసరాలు పరిశుభ్రత ఏర్పాటు చేసుకునే బాధ్యత మన ప్రాంత ప్రజలపై ఉందని ఆయన అన్నారు. చింతూరు డివిజన్లోని నాలుగు మండలాల్లో ప్రతి గ్రామంలో పరిసరాలు పరిశుభ్రత చేసుకొని ఎక్కడికి అక్కడ జంగిల్ క్లియరెన్స్ చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ నాలుగు మండలాల్లో వివిధ ప్రభుత్వ కార్యాలయా ల్లో పరిసరాలు పరిశుభ్రత శ్రమదానం ద్వారా ప్రతి శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పర్యటక ప్రాంతాల కు వచ్చే పర్యటకులు తినేసి పారేసే చెత్తాచెదారం ఎక్కడబడితే అక్కడ వేయకుండా ఎక్కడికక్కడ పర్యాటక ప్రాంతాలలో చెత్త కుండీలు ఏర్పాటు చేయడం జరుగు తుందని ఆయన తెలిపారు. పర్యటక ప్రాంతాలకు వచ్చే పర్యటకులు వాటర్ ఫాల్స్ లో సెల్ఫీల కోసం దిగకుండా వాటర్ ఫాల్స్ ఒడ్డున ఉండి ఫోటోలు తీసుకోవాలని ఆయన అన్నారు. సోకులేరు పర్యటక ప్రాంతంలో భద్రత వలయాల గురించి హెచ్చరికల ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. పర్యటక ప్రాంతాలకు వచ్చే పర్యటకులు ప్రమాదాల జరక్కుండా చాలా జాగ్రత్తగా ఉండాలని పర్యటకులకు తెలియజేయడం జరిగింది. పర్యాటక ప్రాంతాలలో ముఖ్యమైన ప్రదేశాలలో పర్యటకుల భద్రత ఏర్పాట్లు జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. చింతూరు మండలం అధికారులు, వివిధ లైన్ డిపార్ట్మెంట్ స్టాఫ్ హాజరు అవ్వడం జరిగింది

వెంకటాపురం గ్రామస్తులకు దుప్పట్ల పంపిణి

చింతూరు నవంబర్ 22 ప్రభాతవార్త

చింతూరు మండలంలోని మారుమూల ఆదివాసీ గ్రామాన్ని శుక్రవారం చింతూరు పోలీసులు సందర్శించి గ్రామస్తులతో సమావేశం అయ్యారు. అల్లూరి జిల్లా ఎస్ పి అమిత్ బార్ధార్, ఏ ఎస్ పి పంకజ్ కుమార్ మీనా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్టు సి ఐ దుర్గా ప్రసాద్ తెలిపారు. ఆదివాసీ గ్రామాలకు కొత్త వారు వస్తే ఆశ్రయం ఇవ్వ వద్దని, అనుమానం వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులకు తెలిపారు. అనంతరం గ్రామస్తులకు దుప్పట్లు పంపిణి చేసినారు.

అధానితో కుదుర్చుకున్న హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందాలను రద్దు చేయాలి

అరకులోయ, నవంబర్ 22, ప్రభాతవార్త

పాడేరు ఏజెన్సీ అనంతగిరి, చింతపల్లి మండలాల పరిధిలోకి వచ్చే ఎర్రవరం, పెదకోట, చిట్టంపాడు, గుజ్జెలి ప్రాంతంలో గత వైసిపి రాష్ట్ర ప్రభుత్వం, ఆధానితో కుదుర్చుకున్న హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందాలను తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని శుక్రవారం ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిలో సురేంద్ర మాట్లాడుతూ గత వైసిపి రాష్ట్ర ప్రభుత్వం ఆదానితో చేసుకున్న హైడ్రో పవర్ ప్రాజెక్టు ఒప్పందాలను తక్షణమే ఓటమి ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.సోలార్ విద్యుత్ ఒప్పందాలలో అవకతవకలకు పాల్పడి, వేల కోట్లు అధికారులకు లంచాలు ఎరవేసి అమెరికా లో కేసు నమోదైన ఆధాని ని వెంటనే అరెస్టు చెయ్యాలన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం పాడేరు ఏజెన్సీలో ఎర్రవరం,పెధకోట, చిట్టంపాడు,గుజ్జెలీ ప్రాంతంలో సుమారు 5500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కోసం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తామని, 2022 డిసెంబర్ 13న జరిగిన రాష్ట్ర క్యాబినెట్ లో నిర్ణయించిందన్నారు. దీని వలన ఆదివాసీలు అన్ని విధాలుగా నష్టపోతారని చెప్పారు. ఆదివాసుల చట్టాలు, హక్కులు, జీవన విధానం కు నష్టం కలిగించే అదానీ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందం ను తెలుగుదేశం కూటమి ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని అయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పొద్దు బాలదేవ్, మండల అధ్యక్షులు జి బుజ్జిబాబు, మండల నాయకులు పి రామన్న పాల్గొన్నారు.

104 ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

ముంచంగిపుట్టు నవంబర్ 22 ప్రభాతవార్త

104 ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ముంచంగిపుట్టు మండల 104 ఉద్యోగులు సమరెడ్డి గణపతిరాజు, కే కృష్ణవేణిలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఈ సందర్భంగా వారి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని శుక్రవారం ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, మండల ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ పాటు బాయి. సత్యనారాయణ లకు అందజేశారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 104 ఉద్యోగులుగా పనిచేస్తున్న తాము సుమారు 16 సంవత్సరాల నుండి ప్రజలకు సేవలు అందిస్తున్నామని, గతంలో ప్రభుత్వ ఆధీనంలో పనిచేస్తున్న తమను వైసీపీ ప్రభుత్వం అరబిందో ప్రైవేట్ యాజమాన్యానికి అప్పగించిందని ఈ నాలుగున్నర సంవత్సర కాలంలో డ్రైవర్ మరియు డీఈవో గా తామంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. రాష్ట్రంలో ఇతర ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల కంటే తక్కువ వేతనంతో పని చేస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ అన్యాయానికి గురవుతున్నామన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎన్నిసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినప్పటికీ తమ సమస్యలు పరిష్కరించటం లేదన్నారు. 104 సేవలు అందిస్తున్న తామంతా ప్రభుత్వంలోని ఒక భాగమైన ని కాబట్టి సమస్యలను తక్షణమే పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అరబిందో సంస్థతో చర్చించి తమకు రావలసిన బకాయిలను పూర్తిస్థాయిలో ఆర్థిక ప్రయోజనాలను తక్షణమే ఇప్పించాలని వారు కోరారు. ఇప్పటికే గతంలో 14 రోజులపాటు నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ అరబిందో యాజమాన్యం కనీసం తమతో చర్చలు కూడా జరప లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కనుక నవంబర్ 30 వరకు గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు వైద్య సేవలో ఎటువంటి అంతరాయం కలగకుండా వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటామని వారన్నారు. అప్పటివరకు అరబిందో యాజమాన్యం నిర్వహించే గ్రూపుల్లో చేరబోమని , అదేవిధంగా ఎటువంటి సమాచారం , డేటాను అందజేయమని వారు తెలిపారు. నవంబర్ 30 వ తారీకు లోపు సమస్యలు పరిష్కారం కాని పక్షంలో 104 ఉద్యోగుల ఆందోళన కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఇప్పటివరకు అక్రమంగా వసూలు చేసిన యాజమాన్యం వాటా తమకు ఇప్పించాలని గతంలో 104 లో ఎప్ప

ప్రజాసమస్యల పరిష్కారానికై అధికారులు చొరవ

మీకోసంకు 98 అర్జీలుజిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

పాడేరు, నవంబరు22, ప్రభాతవార్త

ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ, ఐటిడిఏ పి.ఓ. వి.అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్ తో కలిసి 98 అర్జీలను స్వీకరించారు.రహదారులు నిర్మాణాలు, తాగునీటి సదుపాయాలు, ఉపాధి అవకాశాలుకోసం, భూముల పట్టాలు, రేషన్ డిపోలు ఏర్పాటు కోసం వినతులు అందాయి. పాడేరు మండలం గుడివాడ కాలనీకి చెందిన బి.పి. సింహాచలం తన సాగు భూమికి పట్టా మంజూరు చేయాలని కోరారు. కొయ్యూరు మండలం తీగల మెట్ట గ్రామానికి చెందిన అమర్ రంజిత్ ఉపాధి అవకాశం కల్పించాలని వినతి పత్రం సమర్పించారు. అనంతగిరి మండలం బొర్రా పంచాయతీ పూలుగూడ గ్రామస్తుడు ఓ. పరమేశ్వరరావు, ఎస్. కోటేశ్వరరావు తదితరులు సీసీ రోడ్లు మంజూరు చేయాలని కోరారు. హుకుంపేట మండలం పాత కోట పంచాయతీ పి. చింతలూరు ఎంపిపి పాఠశాలకు ఉపాధ్యాయుడిని నియమించాలని పాఠశాల విద్యార్థులు, తలిదండ్రులు వినతిపత్రం సమర్పించారు. హుకుంపేట మండలం బూర్జ ఎంపిటిసి మజ్జి హరి జాకర వలస నుండి ఎగ సల్తాంగి మీదగా పాంటరిపాడు వరకు రోడ్డు నిర్మించాలని కోరారు. కొయ్యూరు మండలం బూదరాళ్ల సర్పంచ్ ఎస్. ముత్యాలమ్మ పిట్టలపాడు, వంత మర్రి గ్రామాల మధ్య కల్వర్టు నిర్మించాలని కోరారు. కొయ్యూరు మండలం గుమ్మ రేవుల పంచాయతీ కాకనూరు, కొల్లూరుకోట, బోరుకులు గొంది, నేలజర్తి గ్రామాలకు ప్రత్యేకంగా రేషన్ డిపో ఏర్పాటు చేయాలని కోడా బొంబుబాబు, వినతి పత్రం అందజేసారు.

విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్‌టాప్లు పంపిణీ

జిల్లా కలెక్టర్ చేతుల మీదగా ఇద్దరు విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్ టాప్లు పంపిణీ చేసారు. ల్యాప్టాప్లను సద్వనియోగం చేసుకోవాలని సూచించారు. ట్రాన్స్ జెండర్ల స్వయం సహాయక సంఘాన్ని ప్రారంభించారు. ట్రాన్స్ జెంటర్లతో మాట్లాడుతూ ఏంపని చేస్తుంటారని అడిగి తెలుసు కున్నారు. స్వయం ఉపాధి రంగాలలో ట్రాన్స్ జెండర్లకు తగిన శిక్షణ అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. యాచన మానేసి ఉద్యోగాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి. ఆర్. ఓ. పద్మలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ బాషా, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందర బాబు, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ లు కె. వేణు గోపాల్, జి. దేవిడ్ రాజు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ జవహర్ కుమార్, గిరిజన సంక్షేమ శాఖ ఇంచార్జి డి.డి. ఎల్. రజని, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్. కుమార్, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఎడి మాధవి, పాడేరు తాహశీల్దార్ వి. త్రినాధరావు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నాడు దారెల పంచాయతీ పరిధిలో మట్టి రోడ్డు నిర్మాణం చేసింది మాజీ సర్పంచ్ మండి పెంటయ్య

ముంచంగి పుట్టు నవంబర్ 22, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ చివ్వుకూచింత గ్రామంలో మాజీ సర్పంచ్ మండి పెంటయ్య ఇటీవల స్వర్గస్తులైన సందర్భంగా సంస్మరణ సభలో దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి పాల్గొని మండి పెంటయ్య చిత్రపటానికి ఘన నివాళి అర్పించిన అనంతరం సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ మాజీ సర్పంచ్ మండి పెంటయ్య దారేలా పంచాయతీ సుమారుగా 15 సంవత్సరాలుగా ఏకాదటిగా సర్పంచ్ పదవి చేసిన గొప్ప ప్రజా నాయకుడని పంచాయతీ పరిధిలో మట్టి రోడ్డు నిర్మాణం చెప్పట్టిన ఘనత మాజీ సర్పంచ్ మండి పెంటయ్యదేనని ప్రజల మన్ననలు పొందిన గొప్ప నాయకుడని అహర్నిశలు పంచాయతీ పరిధిలో అభివృద్ధి కోసం కష్టపడ్డారని ప్రస్తుతం ఆయనను ఆదర్శంగా తీసుకుంటూ పంచాయతీ గ్రామాల్లో అభివృద్ధి చేస్తున్నామని మండి పెంటయ్య పంచాయతీ అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిదని దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు. బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ వలసీ శశి భూషణం నాయుడు, మాజీ సర్పంచ్ నరంజి ప్రసాద్, గ్రామస్తులు నాగేశ్వ రారావు, క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్, అరకు అసెంబ్లీ ఎస్టి సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ కర్జ అచ్చిబాబు,టీడీపీ నాయకులు మండి కిషోర్, రాజారావు,కిల్లో లైకోన్, బుక్క జగదీశ్,మండి నాగేశ్వరరావు మాస్టరు,కూడా ఈశ్వరారావు మాస్టర్,నానీబాబు మాస్టర్, కుటుంబా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు పీతలకు సన్మానం

డుంబ్రిగూడ, నవంబర్ 22 (ప్రభాతవార్త)

అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబిరి గూడ మండలం కొసోమ్ గూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు పీతల విలియం కేరి నీ గ్రామస్తులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ నెల 30వ తేదీన ఉపాధ్యాయుడు పీతల విలియం కేరి పదవీ విరమణ చేయనుండడంతో ఆయన పనిచేసిన కాలంలో విద్యార్థుల అభ్యున్నతికి చేసిన కృషిని మరిచిపోలేని గ్రామస్తులు ఆయనకు ముందస్తుగా సన్మానం చేయాలని భావించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు విలియం కేరి గిరిజన విద్యాభివృద్ధికి చేసిన సేవలను కొనిఆడారు. ఈ సన్మాన కార్యక్రమం లో మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైయస్సార్ టిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి కమ్మిడి సుబ్బారావు మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి విద్య అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తూ ఎందరో విద్యార్థినీ విద్యార్థులను నాణ్యమైన విద్య విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దిన పీతల విలియమ్స్ కేరిని మైదాన ప్రాంత ప్రజలే కాకుండా ఏజెన్సీ ప్రాంత గిరిజనులు కూడా ఎన్నటికీ మరువలేరన్నారు. మైదాన ప్రాంతాల్లో పనిచేసిన రోజుల్లో విద్యార్థుల విద్య అభ్యున్నతే లక్ష్యంగా పెట్టుకొని విలియం కేరి పనిచేశారని అలాగే ఏజెన్సీ ప్రాంత పాఠశాలల్లో కూడా గిరిజన విద్యార్థులను అత్యున్నత విద్యా స్థాయిలో చూడాలన్న సంకల్పంతో ఎంతగానో తపన పడడమే కాకుండా అందుకు తగిన విధంగా పనిచేశారని కమ్మిడి సుబ్బారావు ప్రశంసించారు. ఆయనకు ఈరోజు గ్రామస్తులు ముందస్తుగా సన్మానించడం ఈ కార్యక్రమంలో తాను కూడా ఓ భాగస్వామిగా ఉండటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సుందర రావు, కించమండ సర్పంచ్ విన్సెంట్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పరశురాం, గ్రామ పెద్ద ఆనందరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో అన్నసంతర్పణ

పాడేరు నవంబర్ 22 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. పాడేరు డిఇఓ ఆఫీస్ ఉద్యోగస్తులు అడపా శ్రీనివాసునాయుడు, ఎం. శ్రీనివా సురావు, పగడ శ్రీనివాసుడు, మట్టం మోహన్ కృష్ణ పడాల్, వై.వి.వెంకటరావు మొదలగువారి సహాయంతో అన్నప్రసాద కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వరరాజు సోదరుడు మత్స్యరాస ప్రసాదరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని, అన్నప్రసా దాన్ని స్వీకరించారు. ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు, ఆలయకమిటీ సభ్యులు బోనంగి వెంకటరమణ, చల్లా రామకృష్ణ, లకే రత్నాబాయ్, బి.హరిబాబు, కారం దేవుడు తమర్బ ఈశ్వరరావు దంపతులు, ఇ.కుమార్, కె.రాము డ్రైవర్ వర్తన పద్మ, పి.రమణ, వీరభద్రం, దిలీప్ కుమార్, గుమస్తాలు సూర్య ప్రకాష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందు అమ్మవారి ఆలయంలో పనిచేస్తున్న మహిళలకు క్రమశిక్షణ కొరకు ఆలయ కమిటీ డ్రెస్ కోడ్ నిమిత్తం విధిగా ప్రతి మూడు రోజులు ఆలయానికి వచ్చే సమయంలో ఏక రంగు చీరలు కట్టుకోవాలని ఆలయ కమిటీ చెప్పడంతో శుక్రవారం డ్రెస్ కోడ్ తో మహిళలు గుడికి రావడం జరిగింది.

అరకులోయలో ఘనంగా ముగిసిన ఏకలవ్య క్రీడా పోటీలు

అరకులోయ, నవంబర్ 22, ప్రభాతవార్త

అరకలోయ ఏపీ గురుకుల క్రీడా పాఠశాల మైదానంలో గత మూడు రోజులుగా జరుగు తున్న 4వ రాష్ట్రస్థాయి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల (ఈఎం.ఆర్.ఎస్) స్పోర్ట్స్ అండ్ గేమ్స్ శుక్రవారంతో ఘనంగా ముగిశాయి. గురుకులం కోఆర్డినేటర్, అరకులోయ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్ పి ఎస్ ఎన్ మూర్తి అధ్యక్షతన జరిగిన ఏకలవ్య క్రీడా పోటీల్లో రాష్ట్రంలోని 28 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ నుంచి 1187 మంది విద్యార్థిని విద్యార్థులు జరిగిన పోటీల్లో పాల్గొన్నారు. ఏకలవ్య క్రీడా పోటీల మోనటరింగ్ అధికారి ఏ రఘునాథ్ మాట్లాడుతూ అరకలోయ ఏపీ గురుకుల క్రీడా పాఠశాల మైదానంలో మూడు రోజులపాటు రాష్ట్రస్థాయి 4వ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల క్రీడా పోటీలు క్రమశిక్షణతో జరిగాయని, ఈ పోటీల్లో రాష్ట్రంలోని 28 ఏకలవ్య పాఠశాలలకు చెందిన 1187 మంది విద్యార్థినీ విద్యార్థులు 22 విభాగాల్లో పాల్గొన్నారని, విజేతలకు మెమెంటోలు, బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. అరకులోయలో జరిగిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగిందని, వారందరూ వచ్చే నెలలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలియజేశారు. కాగా ఈ పోటీల విజయవంతనికి సహాయ సహకారాలు అందించిన ఉన్నతాధికారులు, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్స్, పిడి లు, పి ఈ టి లకు, వసతి సదుపాయం కల్పించిన ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావుకు తమ ప్రత్యేక ధన్యవాదాలును ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్‌గా మారుతి నియామకం

పాయకరావుపేట, నవంబర్ 22,ప్రభాతవార్త

పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా దివంగత మాజీ ఎమ్మెల్యే మారుతి ఆదియ్య తనయుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మారుతి నారాయణ చక్రవర్తి నియమితుల య్యారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చక్రవర్తిని నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా నియమిస్తూ అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మీసాల సుబ్బన్న కార్యాలయం నుంచి ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం సోనియా గాంధీ,రాహుల్ గాంధీ ఆశీస్సులతోపాటు ఏపీసీసీ చీఫ్ షర్మిల రెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ నేత మారుతి నారాయణ చక్రవర్తిని నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త నియమించినట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా నియమితులైన చక్రవర్తి పార్టీ అభ్యున్నతితో పాటు కాంగ్రెస్ పార్టీ ఔన్నత్యాన్ని మరింతగా ఇనుమడింప చేస్తారన్న ఆశాభావాన్ని డిసిసి అధ్యక్షులు మీసాల సుబ్బన్న వ్యక్తం చేశారు.ఇటీవల వరకు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన మారుతి నారాయణ చక్రవర్తిని అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా నియ మించడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడగలదన్న ఆశాభావాన్ని పార్టీ శ్రేణులు వ్యక్తం చేస్తున్నాయి.

జిసిసి సేవల విస్తరణకు సహకరించండి...!

టిడబ్ల్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీతో జిసిసి చైర్మన్ శ్రావణ్ కుమార్ భేటీ

పాడేరు నవంబర్ 22 ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కన్నబాబును జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అమరావతి రాజధాని విజయవాడలో రాష్ట్ర కూటమి ప్రభుత్వం నియమించిన రాష్ట్ర నూతన జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ శుక్రవారం గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కన్నబాబును కలిసి పుష్పగుచ్చంతో పలకరించారు. రాష్ట్ర జీసీసీ చైర్మన్, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ లో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలాగే జీసిసిని ఆధునీకరించి, అభివృద్ధి బాట వైపు నడిపించి, తద్వారా ఏజెన్సీ వాసులకు జిసిసి సేవలు మరింత చేరువ చేసేందుకు తగు సహకారం అందించాలని టి డబ్ల్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ ని జీసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కోరారు.

లంబసింగిలో పలు ప్రారంభోత్సవాలు

చింతపల్లి నవంబర్ 22, ప్రభాతవార్త

లంబసింగి ట్రైబల్ ప్రొడక్ట్స్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ పేరిట రాజుపాకల సమీపంలో ఏర్పాటు చేసిన లంబసింగి ఎఫ్‌పిఓ కలెక్షన్స్ సెంటర్, కోల్డ్ స్టోరేజ్, అవుట్ లెట్స్ ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయాలని లంబసింగి ట్రైబల్ ప్రొడక్ట్స్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వారు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2021 లో స్థాపించిన ఈ కంపెనీ నాబార్డ్ సహకారంతో గిరిజనులను ప్రోత్సహించడంతో మన్య ప్రాంతంలో సహజ సిద్ధంగా లభించే గిరిజన సేంద్రీయ ఉత్పత్తుల ద్వారా వివిధ రకాల చిరుధాన్యాలు, పండ్ల రసాలు, వివిధ రకాల పచ్చళ్ళు తయారు చేయడం, వాటి నాణ్యత, శీతల గిడ్డంగి ద్వారా ఉత్పత్తుల రక్షణకు ఏర్పాటుచేసిన కోల్డ్ స్టోరేజ్, అవుట్ లెట్స్, ఎఫ్ పీ ఓ కలెక్షన్ సెంటర్లను నేడు ఐఐఎంఆర్ ఐసిఏఆర్ డైరెక్టర్ డాక్టర్ సి తార సత్యవతి, ఏపీ ఎఫ్ పి ఎస్ సి ఈ ఓ డాక్టర్ గెడ్డం శేఖర్ బాబు, అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, పాడేరు ఐటీడీఏ పీవో వి అభిషేక్ ల చేతుల మీదుగా శనివారం ప్రారంభోత్సవం జరగనున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఇంటింటికి తాగునీరు .. కూటమి లక్ష్యం

కొయ్యూరు, నవంబర్ 22, ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మంజూరైన జలజీవన్ మిషన్ కుళాయిలను ప్రజలందరూ సద్వినియోగ పరుచుకోవాలని నడింపాలెం సర్పంచ్ పనసల వెంకటలక్ష్మి, భర్త పనసల రాము అభిప్రాయపడ్డారు. శుక్రవారం నడింపాలెంలో జలజీవన్ మిషన్ ద్వారా మంజూరైన కుళాయిలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ మంచినీళ్లు అందించి ఆరోగ్యవంతంగా ఉండాలన్నదే కూటమిప్రభుత్వం యొక్క ఉద్దేశమని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా అధ్యక్షురాలు గాం రమాదేవి, గాం చిన్నబ్బాయి, గాం బుజ్జి బాబు, జి.రాజు, ఎస్.సింహాచలం, జి.బోడి బాబు, ఎం.కృష్ణ, ఎం. బాలరాజు, జి వెంకటేష్, వార్డు మెంబర్ బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

థాంగ్ టా మార్షల్ ఆర్ట్స్‌లో ఐశ్వర్య ఉత్తమ ప్రతిభ

అరకులోయ, నవంబర్ 22, ప్రభాతవార్త

పాడేరు జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన థాంగ్ టా మార్షల్ ఆర్ట్స్ లో మండలంలోని మాడగడ పంచాయతీకి చెందిన బోసు బెడ గ్రామ నివాసి సొనాయి కృష్ణారావు ద్వితీయ కుమార్తె సొనాయి ఐశ్వర్య ఉత్తమ ప్రతిభ కనబరిచింది. థాంగ్ టా మార్షల్ ఆర్ట్స్ లో అండర్ 17 అంతర్ జిల్లాల పోటీలో ఐశ్వర్య పాల్గొని మొదటి స్థానంలో నిలిచి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించింది. కాగా త్వరలో మణిపూర్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో ఐశ్వర్య పాల్గొన్న నుంది. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన ఐశ్వర్య ను శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోహన్ రావు, పి డి సూరిబాబు, పాఠశాల సిబ్బంది, తండ్రి సొనాయి కృష్ణారావు, పెదనాన్న సొనాయి సోమేశ్వరరావు, కుటుంబ సభ్యులు, మిత్రులు అభినందించారు.

సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించిన డి.ఎస్.పి సాయి ప్రశాంత్

రంపచోడవరం నవంబర్ 22 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ ఆదేశాల మేరకు రంపచోడవరం డిఎస్పి సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా ఒడియా కొప్పులకోట గ్రామంలో పలు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం వైరామవరం మండలం ఎగువ ప్రాంతానికి చెందిన పాతకోట పంచాయతీలో మారు మూల ప్రాంతాలైన ఒడియాకొప్పులకోట, రెడ్డి కొప్పులకోట, జనమగుడా మరియు గంగనూరు గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. డిఎస్పీ సాయి ప్రశాంత్ మాట్లాడుతూ యువత అందరూ గంజాయికి దూరంగా ఉండాలని గంజాయి సాగు మరియు రవాణా జోలికి ఎట్టి పరిస్థితుల్లోని వెళ్ళవద్దు అని కోరారు. గంజాయి రవాణా వల్ల ఎదురయ్యే సమస్యలను వివరించారు. అనంతరం వారి ప్రధాన సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరిస్తామని తెలిపారు. గిరిజన యువతతో కలిసి క్రీడల్లో పాల్గొన్నారు. గిరిజనులకు బ్లాంకెట్స్ ఆకుకూరలు విత్తనాలు పంపిణీ, పిల్లలకు పుస్తకాలు, యువతకు వాలీబాల్ ఇట్లు పంపిణీ చేశారు. మారేడుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ, గుర్తుతెడు సబ్ ఇన్స్పెక్టర్ సాయికుమార్ గురుతేడు మరియు పాతకోట సర్పంచులు పోలీస్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వై.గొందిపల్లి గ్రామంలో శ్రమదానం

గూడెంకొత్తవీధి నవంబర్ 22 ప్రభాతవార్త

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉండొచ్చని ఈవోపీఆర్డి పాపారావు అన్నారు. శుక్రవారం జీకేవీధి పంచాయితీ వై.గొందిపల్లి గ్రామంలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. రోడ్డుకు ఇరువైపులు ఉన్న తుప్పలను తొలగించారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉండాలని శుభ్రతతో అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండొచ్చని గ్రామస్తులకు సూచించారు. నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. కార్యదర్శి బాలకృష్ణ, సచివాలయ సిబ్బంది వినోద్, శాంతి, పద్మ, దుర్గరాణి, పరమేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఇన్చార్జి వంపూరి గంగులయ్యకు సముచితస్థానం కల్పించాలి

గూడెంకొత్తవీధి నవంబర్ 22 ప్రభాతవార్త

పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించిన అరకు పార్లమెంట్ ఇన్చార్జి వంపూరి గంగులయ్యకు కూటమి ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమని కూటమి ప్రభుత్వ పెద్దలు పునరాలోచన చేసి ఆయనకు సముచిత స్థానాన్ని కల్పించాలని కోరారు.జిల్లా స్థాయి నేతకు మండల స్థాయి పదవిచ్చి అవమానించడం సమంజసం కాదని పార్టీ శ్రేణులుగా తామెంతో చింతిస్తున్నామన్నారు. పాడేరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి గంగులయ్య ఎంతగానో కృషి చేశారని ఆది నాయకత్వం ఆయన సేవలను గుర్తించాలన్నారు.ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకొని పార్టీ దిన దినభివృద్ధికి ఆయన ఎంతగానో కీలకంగా వ్యవహరించారన్నారు. జీకేవీధి జనసేన పార్టీ మండల అధ్యక్షులు కొయ్యం బాలరాజు,ఉపాధ్యక్షులు సిద్ధార్థ మార్క్, అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లే వీర వెంకట్, జనసేన మండల నాయకులు గడుతూరి పరమేశ్వరరావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్, పెదవలస సర్పంచ్ వంశీకృష్ణ, మాజీ ఏఎంసీ డైరెక్టర్ విరోజి త్రిమూర్తులు పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

నర్సీపట్నం, నవంబర్ 22 ,ప్రభాతవార్త:

డిసెంబర్ 20 నుండి 21వ తేదీ వరకు జరుగు సీపీఎం పార్టీ జిల్లా 24వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ బృందం శుక్రవారం నర్సీపట్నం మున్సిపాలిటీ రామారావుపేటలో ఇంటింటికి విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సీపీఎం పార్టీ జిల్లా మహాసభలు నర్సీపట్నంలో మొదటిసారిగా జరుగుతున్నాయన్నారు. నిత్యావసర ధరలు, కరెంట్ చార్జీలు పెంపు, స్మార్ట్ మీటర్ల బిగింపు, ఉద్యోగ, కార్మిక సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిపిఎం మహాసభలు మూడేళ్ళకు ఒకసారి జరుతాయన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు మంచి ఆదరణ ఇస్తున్నారని చెప్పారు. ప్రజాసమస్యలపై భవిష్యత్ ఉద్యమాలకు మహాసభలు దోహదపడతాయని చెప్పారు. కావు ఈ సభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ ఆర్.దేముడునాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు ఎల్.గౌరి, కేవి. సూర్యప్రభ, నాగిరెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలతో పాటు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇవ్వాలి

నర్సీపట్నం, నవంబర్ 22 ,ప్రభాతవార్త:

పేదలకు ఇళ్ల స్థలాలతో పాటు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇవ్వాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబడ్డేపల్లి మరిడమ్మ కాలనీ వార్డు సచివాలయం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామునాయుడు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో కాకి లెక్కలతో 32 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాల పట్ల సముకుత చూపలేదని, పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం రూ.1,80లక్షలు మాత్రమే ప్రకటించారు. ఆ ఆర్థిక సహాయంతో పువాదులు కూడా పూర్తి చేయలేమని పేదలేవరు కూడా ఇంటి నిర్మాణం చేపట్టలేదన్నారు. వైసిపి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు పట్టాలు నిరుపయోగంగా మారాయన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు పెంట్లు చొప్పున హామీ ఇచ్చారని, అదే విధంగా ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షలు చొప్పున ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఇంటి స్థలం కేటాయింపు పట్ల చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలమే అయితే సిమెంటు, ఇసుక, ఇటుక, ఇనుము, కంకర తదితర సామాగ్రి ధరలు పెరిగిన రీత్యా 5 లక్షల పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిసిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి. గురుబాబు, వ్యవసాయ సంఘం గౌరవ అధ్యక్షులు శివలంక కొండలరావు, రాంబాబు, మస్తాన్, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నర్స

పరిశ్రమలశాఖ మంత్రి భరత్‌ను కలిసిన ఎమ్మెల్యే బేబినాయన

రామభద్రపురం, నవంబరు 22 ప్రభాతవార్త

వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రిని టి.జి భరత్ పేషీలో ఎమ్మెల్యే బేబినాయన కలిశారు. ఈ సందర్భంగా బొబ్బిలి గ్రోత్ సెంటర్లో మౌళిక సదుపాయాల అభివృద్ధి, నూతన పరిశ్రమల అవకాశాలు, స్థానిక యువతకు పరిశ్రమలలో ఉద్యోగ కల్పన, కార్మికుల కోసం న్యాయపరమైన చర్యలు పారిశ్రామిక విధానాలపై మంత్రితో చర్చించారు.

కొత్త కాన్సెప్ట్‌తో కంటైనర్ ఆసుపత్రి : మంరతి సంధ్యారాణి

సాలూరు, నవంబరు 22 ప్రభతవార్త

సాలూరు మండలం గిరిశిఖర గ్రామాల గిరిజనులు అనారోగ్యం గురైనప్పుడు అలాగే గర్భిణీలు ప్రసవాల కోసం డోలీ మోతలతో కొండకోసనలు దాటుకుంటూ ఆసుపత్రికి తీసుకురావాల్సిన పరిస్థితి గతంలో ఉండేది. కూటమి ప్రభుత్వంలో దీనికి స్వస్తి చెబుతూ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు గిరి ఆరోగ్య కేంద్రం కాన్సెప్ట్‌తో కంటైనర్ ఆసుపత్రులు ఏర్పాటు చేస్తున్నారు. శుక్రవారం ఆ వివరాలు మంత్రి సంధ్యారాణి చరవాణి ద్వారా స్థానిక విలేకర్లకు తెలిపారు. మొదటిసారిగా మండల తోణాం గ్రామంలో కంటైనర్ ఆసుపత్రికి గిరి ఆరోగ్య కేంద్రం అని నామకరణం చేశారని తెలిపారు. ఇందులో వైద్యుడి గది ఇంకా రోగులకు చికిత్స అందించడానికి నాలుగు బెడ్లతో కూడిన గది అలాగే టీవీ బాల్కనీ ఉన్నాయన్నారు. అంతేకాకుండా 15 రకాల వైద్య పరీక్షలు చేస్తారని ఈ ఆసుపత్రి ద్వారా పది గ్రామాల గిరిజనులకు సేవలు అందుతాయని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు.

మంత్రి అచ్చెంనాయుడును కలిసిన వబ్బిన

శృంగవరపుకోట, నవంబరు 22 ప్రభాతవార్త:

అమరావతిలోని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడును తన క్యాంపు కార్యాలయంలో ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిసి దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రహదారి అధ్వాన్నం

వేపాడ, నవంబరు 22 ప్రభాతవార్త

ఎంపిపి స్వగ్రామంలోనే రహదారి అధ్వాన్నంగా, మురికి నీటితో గోతులమయంగా మారిపోవడంతో రాకపోకలు సాగించడానికి స్థానికులతో పాటు వాహన చోదకులు, అనేక అవస్థలు పడుతున్నారు. గ్రామంలో సమస్య ఉన్నా స్థానిక సర్పంచ్‌గాని, ఎంపిపిగాని కనీసం పట్టించుకోవడం లేదని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ప్రజలు కట్టబెట్టిన పదవులు ద్వారా గ్రామాలను బాగుచేసుకోవాలని ప్రజల మన్ననలు పొందగలగాలి ప్రజా ప్రతినిధులు అంకిత భావంతో పనిచేసే అవసరమైన నిధులను వెచ్చించి గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించగలగాలి అలాంటప్పుడే అలకరించిన పదవులకు వెన్నె తెచ్చిన వారతవుతారు. అటువంటి చక్కట అవకాశం మండలంలోని కుమ్మపల్లి గ్రామానికి చెందిన ఎంపిపి దొగ్గ సంత్యవంతుడు, గ్రామ సర్పంచ్ అరుకు దక్కింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికిఆరంలో ఉండగా వారిద్దరూ ఎంపిపి, సర్పంచ్ పదవులు అలకరించారు. అవసరమైన నిధులను మంజూరు చేసి గ్రామంలోని సమస్యలను గుర్తించి పరిష్కరించే అవకాశం కలిగింది. రగామంలో మిగిలిన సమస్యలను పక్కనపెడితే గ్రామంలో శ్రీ సీతారాముల ఆలయం వెనుక బాగం రోడ్డులో ఏర్పడిన గోతుల కారణంగా మురికి నీరు నిల్వ ఉండటం రాకపోకలు సాగించేందుకు నిత్యం నరకం చూడటం షరా మామూలుగా మారింది. కనీసం సీసీ రోడ్డుగా మార్చేందుకు కొద్దిపాటు నిధులను అటు మండల పరిషత్ నుంచి లేదా పంచాయతీ నుంచైనా కేటాయించే అవకాశం ఉంది. కానీ వారిద్దరూ ఎందుకు పట్టించుకోవడం లేదో ఎవరికి అర్థం కాదు. ఇప్పటకైన సమస్యలపై దృష్టిపెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆర్ఇసిఎస్ హామీని నిలబెట్టుకోవాలి : ఎమ్మెల్యే

చీపురుపల్లి, నవంబరు 22 ప్రభాతవార్త

ఆర్ఇసిఎస్‌పై మన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని ఎమ్మెల్యే కళా వెంకట్రావు ప్రభుత్వాన్ని కోరారు. జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో ఆయన చీపురుపల్లిలో ఉన్న ఆర్ఈసిఎస్ సమస్య కోసం అసెంబ్లీలో స్థానిక చీపురుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు ప్రస్తావించారు. లాభాల్లో ఉనన ఆర్ఈసిఎస్‌ని ఏపిఈపిడిఎస్‌లో కలిపినప్పటికీ నేటికీ కూడా ఆర్ఈసిఎస్‌లో ఉందన్నారు. అదే ఉద్యోగులు పనులు ఆర్ఇసిఎస్‌లో చేస్తున్నారన్నారు. ఏపి రెగ్యులేటరీ కమిషల్లో చీపురుపల్లి ఆర్ఈసిఎస్‌కు సంబందించిన సమస్య పెండిగ్‌లో ఉందని ఆయన అన్నారు. గత ప్రబుత్వం హయాంలో ఆర్ఈసిఎస్‌ని ఎపిఈపిడిసిఎల్ కలిసిపోయింది. తరువాత వారు అక్కడ ప్రజా ప్రతినిదులు కూడా మళ్ళీ ఆర్ఈసిఎస్‌కోసం ప్రయత్నాలు చేసిన మారలేదన్నారు. కూటమి ప్రభుత్వం వస్తే మళ్ళీ ఆర్ఈసిఎస్‌గా చేస్తామని మాట ఇచ్చామన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని సంబందిత మంత్రిని కళా వెంకట్రావు ఈ సందర్భంగా కోరారు.

ధాన్యం కొనుగోలుకి ఏర్పాట్లు సిద్ధం

గరివిడి, నవంబరు 22 ప్రభాతవార్త

రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకి ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు గరివిడి మండల వ్యవసాయ అధికారి శైలజ తెలిపారు. రైతుభరోసా కేంద్రాలు ద్వారా ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు ఆమె చెప్పారు. వాహనాలుకి రిజిస్ట్రేషన్ ప్రక్రియ, జిపిఎస్ చేపట్టామన్నారు. క్వాంటా దాన్యం 2300కి రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నామన్నారు. దళారుల బారిన పడొద్దని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వం 2300 క్వింటా ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ నేపథ్యంలో దళారులు మాయమాటలకు మోసపోవద్దన్నారు. తక్కువ రేటుకి అమ్ముద్దని రైతులకు ఆమె హితవు పలికారు. పౌర సరఫరాశాఖ, వ్యవసాయ ఇతర శాఖల సమన్వయంతో దాన్యం సేకరణ చేపడుతున్నామని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కాగా ఇప్పటికే గ్రామాల్లో ధానయం కొనుగోలుకి సంబందించి రైతులకు అవగాహన కార్యక్రమం చేపట్టామని స్పష్టం చేశారు.

నేల పాలైన తారు.. యాభై వేల నష్టం

మక్కువ, నవంబరు 22 ప్రభాతవార్త

మండలంలోని మార్కొండపుట్టి, కన్నంపేట పరిసర ప్రాంతాలలో ఆరు తారు డబ్బాలను గుర్తు తెలియని వ్యక్తులు తిరగవేయడంతో తారు మొత్తం నేల పాలు అయిందని కాంట్రాక్టర్ ఆవేదన చెందుతున్నారు. ఆర్అండ్‌బి రోడ్డు మరమ్మ టతుల కోసం తెచ్చి ఉంచిన తారు డబ్బాలు నేలపాలవ్వడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఇప్పటికే పెట్టుబడులు పెట్టి బిల్లులు కోసం ఎదురు చూస్తునన తమకు ఇలాంటి నష్టాలు మరినిన ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆయన అన్నారు.

రహదారి ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టాలి

దత్తిరాజేరు, నవంబరు 22 ప్రభాతవార్త :

రహదారి ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. మండలంలోని ఎస్.బూర్జవలస పోలీస్టేషన్ శుక్రవారం సందర్శించారు. స్టేషన్ పరిసరాలు లాకప్ సెల్స్ ప్రాపర్టీ రూమ్‌ను పరిశీలించారు. స్టేషన్ ప్రాంగణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్టేషన్ ప్రాంగణంలో సీజ్ చేసి ఉన్న ద్విచక్ర, ఇతర వాహనాలను పరిశీలించి ఏ నేరములో ఏ తరహ వాహనాలను సీజ్ చేసి ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను సాధ్యమైనంత వరకు డిస్పోస్ చేసే విధంగా చూడాలని అధికారులు ఆదేశించారు. మహిళా సంరక్షణ పోలీసులు పోలీస్ సిబ్బందితో మమేకమై వారికి దత్తతగా అప్పగించిన గ్రామాల్లో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు గొడవలు వివిధ రాజకీయ పార్టీల తగువులు పాల నేరస్తులు హిస్టిరీ సీట్లు కలిగిన వ్యక్తుల గంజాయి నియంత్రణకు చర్యలు చేపట్టాలని మాదక ద్రవ్యాల వలన కలిగే అనార్థాలను రవాణా నియంత్రాలు వినియోగంపై సమాచారం సేకరించి ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు, గజపతినగరం సిఐ జిఏవి రమణమూర్తి, బూర్జువలస ఎస్.ఐ రాజేష్, పెరమాన పరమేశ్వరి ఆర్.జయంతి ఇతర పోలీసులు అధికారులు ఎంఎస్పీలు పాల్గొన్నారు.

ఇంటి పన్ను బకాయి వసూళ్ళు వేగవంతం చేయాలి

గరుగుబిల్లి, నవంబరు 22 ప్రభాతవార్త

గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్ను బకాయి వసూళ్లు వేగవంతం చేయాల్సి ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి జి.పైడితల్లి వెల్లడించారు. మండల పరిధిలోని పెద్దూరు గ్రామ సచివాలయంలో శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయంకు సంబందించిన పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎంపిడివో పైడితల్లి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ఇంటి పన్ను బకాయిలు వసూళ్ళు శతశాతం చేపట్టాల్సి ఉందని ఈ సందర్భంగా గ్రామ సచివాలయంకు సంబందించిన పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎంపిడివో పైడితల్లి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ఇంటి పన్ను బకాయిలు వసూళ్ళు శతశాతం చేపట్టాల ఇస ఉందని ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావుకు సూచించారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల పనితీరును మధ్యాహ్నభోజన పథకం పనితీరును పరిశీలించి భోజన వంటలను రుచి చూశారు. పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంను మెనూ ప్రకారం అమలు చేయాల్సి ఉందని ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఈ పరిశీలనలో మండల ఈవోపిఆర్‌డి ఎల .గోపాలరావు, పంచాయతీ కార్యదర్శి అప్పారావు, ఉపాధ్యా యులు బొత్స రవికుమార్, ఎం.శ్రీనివాసరావు, పూడి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

26న గుర్తింపు కార్డుల కోసం హాజరు కావాలి

పాచిపెంట, నవంబరు 22 ప్రభాతవార్త

దివ్యాంగులకు సీనియర్ సిటిజన్‌లకు అవసరమైన ఉపకరణాలు పొందుట కోసం వికలాంగులు సీనియర్ సిటిజన్లో సాలూరు మండల పరిషత్ కార్యాలయానికి ఈ నెల 26వ తేదీ ఉదయం 10 గంటల నుంచి గుర్తింపు కార్డులు కోసం తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపిడివో జనార్ధన్ పాత్రో తెలిపారు. పాచిపెంట మండలంలో గల అన్ని గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బంది పంచాయతీ క్యార్యులు అందరూ ప్రసార మాద్యమాల ద్వారా దండోరాల ద్వారా మైకుల ద్వారా మండలంలో గల ప్రజలకు ప్రజాప్రతినిధులకుకి, నాయకులకు స్వయం సహాయక గ్రూపులకు సదరు విషయం విస్తృతంగా ప్రచారం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర ఆదేవ్యాలు జారీ చేశారు. అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎంపిడివో తెలిపారు.

దోమల నిర్మూలన డ్రైడే వల్ల సాధ్యం

పార్వతీపురం, నవంబరు 22 ప్రభాతవార్త

దోమల నిర్మూలన డ్రైడే వల్ల మాత్రమే సాధ్యమని జిల్లా సహాయ మలేరియా అధికారి సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం ఆయన ఫ్రైడే డ్రైడే కార్యక్రమం పరిశీలనలో భాగంగా విక్రంపురం, సంత సందర్శించి డ్రైడే నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటి ఆవరణలో నీటి నిలువలు ఉండటం వల్ల దోమల చేరి మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. అలాగే ప్రతి ఇంటిలో ఉన్న ఫ్రిజ్ వెనుక ఉన్న ట్రేలో చేరిన నీటిలో దోమల లార్వా పెరుగుతుందని దానిని ప్రతి గృహిణికి తెలియజేసి వారం వారం దానిని ఖాళీ చేసేలాగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతీ ఇంటి చుటూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులు రాకుండా జాగ్రత్త పడొచ్చని తెలియజేశారు. అధికారులు చేస్తున్న దోమల నివారణ కార్యక్రమంలో ప్రజలు కూడా తమ చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని తమవంతు సహకారాన్ని అధికారులకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆరోగ్య కార్యకర్త అప్పలనాయుడు, ఎ.ఎన్.ఎం ప్రమీల ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల పని వేళల్లో మార్పు ఉపసంహరించుకోవాలి

మెరకముడిదాం, నవంబరు 22 ప్రభాతవార్త

ఉన్నత పాఠశాలలో ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పాఠశాలలు పని చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఉపసంహరించుకోవాలని పిఆర్‌టియు అసోసియేట్ అధ్యక్షుడు ఆల్తి రాంబాబు కోరారు. పైలెట్ ప్రాజెక్టుగా విజయనగరం జిల్లాలో ప్రతి మండలంలో ఒక ఉన్నత పాఠశాలలో ఈ పని వేళలు అమలు చేయాల్సిందిగా ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. దీంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే మహిళా ఉపాధ్యాయినులు, బాలికలు సాయంత్రం సమయంలో నానా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు అంతేకాకుండా విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతారన్నారు. ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం పాత పనివేళలే ఉన్నత పాఠశాలకు కొనసాగించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టియు జిల్లా క్యాదర్శి ఆల్తి శ్రీహరి, పిఆర్‌టియు మండల అధ్యక్షుడు ఆర్.సింహాద్రి, జిల్లా అధ్యక్షుడు తాలాడ మహేష్, ఉపాధ్యాయులు, శ్రీదేవి, త్రివేణి, మోహనరావు, రమేష్, ముత్యాలప్పడు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో ఎనిమిది లక్షల ఆస్తినష్టం

గుర్ల, నవంబరు 22 ప్రభాతవార్త

మండలంలో గుజ్జింగివలస గ్రామంలో శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఎనిమిది లక్షల రూపాయలు ఆసి ్తనష్టం వాటిల్లింది. బాదితులు తెలిపిన వివరాలు మేరకు కొల్లాటి ఈశ్వరరావు తన మామగారు ఊరైన గుజ్జింగివలస గ్రామంలో గత కొంత కాలంగా కుటుంబంతో అద్దె పెంకుటిల్లులో నివాసముంటున్నారు. ప్రతిరోజూలాగే భార్యభర్తలు ఇద్దరూ కూలి పనికి వెళ్ళిపోగా పిల్లలు చదువుకోవడానికి వెళ్ళిపోయారు. సుమారు 9.30 గంటల సమయంలో వారి ఇంటి నుంచి పొగలు అలుముకున్నాయి. చుట్టుపక్క వారు చూసి ఇంటి దగ్గరకి వచ్చేసరికి తలుపులేసి ఉన్నాయి. దీంతో ఏం జరిగిందేమోనని చుట్టుపక్కల వారందరికీ తెలియజేశారు. అప్పటికే ఇళ్లంతా కాలిపోతూ కనిపించింది. వారంతా అర్పే ప్రయత్నం చేశారు. అక్కడ వారు మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నించారు. గరివిడి ఫైర్ ఆఫీస్‌కి తెలియజేయడంతో వారు వచ్చేసరికి అపపటికే ఇంట్లో సామాగ్రి నగదు పూర్తిగా ఖాళీ బూడిదైంది. ఇల్లు కూడా శుభ్రంగా కాలిపోయి పై బాగం అంతా పడిపోయింది. ఇంట్లో దాచుకునన నగదు నాలుగు లక్షల రూపాయల నగదు, టి.వి ఫ్రిడ్జ్ ఇన్వర్టర్, తదితర వస్తువులన్నీ కాలి బూడిదయ్యాయి. నాలుగు లక్షలు రూపాయలు అగ్నికి ఆహుతి కావడంతో బాదితులు గోడును చూసి అక్కడ వారంతా కన్నీరు పర్యంతమయ్యారు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామసుతలంతా కోరుతున్నారు. ప్రమాద విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా ప్రమాదం వాటిల్లిందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

24న ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పుట్టినరోజు వేడుకలు

విజయనగరం,నవంబర్ 22 ప్రభాతవార్త ప్రతినిధి

విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పుట్టినరోజు వేడుకలు ఈనెల 24వ తేదీ ఆదివారం జరుగనున్నాయి.. ఆమె పుట్టినరోజు సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పలు సామాజిక, సేవా కార్యకమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే రక్త దాన శిబిరం నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం నుంచే ఇలాంటి సేవా కార్యక్రమాలు మొదలవుతాయి.

కిశోర్ బాలికలను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దాలి

పార్వతీపురం, నవంబరు 22 ప్రభాతవార్త

జిల్లాలోని కిశోర్ బాలికలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ అన్నారు. వారు మానసికంగా శారీరకంగా పరిపూర్ణ మహిళగా ఎదిగితేనే అన్ని రకాలుగా ఆరోగ్ యకరమైన బావితరాన్ని, సమాజాన్ని అందివ్వగలరని ఆయన అభిప్రాయపడ్డారు. కిశోర్ వికాసంపై జిల్లాస్థాయి శిక్షకుల శిక్షణా కార్యక్రమం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సబ్ కలెక్టర్ ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ బాలిక దశ నుంచి మహిళ దశకు పరిణితి చెందే దశను కిశోర్ బాలికలుగా పరిగణించడం జరుగుతుందని, ఈ వయసు బాలికల్లో శారీరకంగా మానసికంగా సామాజికంగా అనేక మార్పులను ఎదుర్కొవలస ఉంటుందని వారు అన్ని రకాలుగా ఆరోగ్యకరంగా ఉంటేనే రేపటి తరం. సమాజం అన్ని రకాలుగా ఆరోగ్యకరంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ క్యాక్రమంలో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారి ఎం.ఎస్.రాణి, డిసిపిఒ సత్యనారాయణ, సర్వ్ ఐసిడిఎస్ విద్య, ఇంటర్మీడియట్ వద్య, వైద్య ఆరోగ్యం పంచాయతీరాజ్, ఇతర శాఖాధికారులు సిబ్బంది ఎన్జీఒలు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

నాణ్యతలో రాజీపడోద్దు : ఎంపిడివో

మక్కువ, నవంబరు 22 ప్రభాతవార్త

శంబర గ్రామంలో రెండు కోట్ల 40 లక్షలు అంచనా విలువతో ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరైన అభివృద్ధి పనులలో భాగంగా పోలమాంబ గుడి వద్ద జరుగుతున్న సిమెంటు కాంక్రీట్ పనులు పరిశీలించి అక్కడునన ఇంజనీరింగ్ సహాయకులను ఎంపిడివో డిడి స్వరూపారాణి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యత నాణ్యలతో ఎటువంటి రాజీ పడవద్దని ఇంజనీరింగ్ సహాయకులను ఆమె ఆదేశించడం జరిగింది. అనంతరం ఉపాధి హామీ పథకం ప్రత్యేక గ్రామ సభలో పాల్గొని జాబ్ కార్డులు పరిశీలన చేశారు. మరణించిన వారి జాబ్‌కార్డు నిబంధనలు మేరకు తొలగించడం ఫీల్డ్ అసిస్టెంట్‌కు ఆదేశించారు. అనంతరం జల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి పిల్లల స్టాండర్ట్‌ను పరిశీలించి సిలబస్ త్వరగా పూర్తి చేయాల్సిందిగా ప్రధానోపాధ్యాయులకు సూచించడమైంది. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

గిరి ప్రదక్షిణ రోడ్డుకు మహర్దశ

రూ.2 కోట్ల నిధులు మంజూరు చేసిన ఎంఎల్ఎ నాగమాధవి -త్వరలోనే తారు రోడ్డు నిర్మాణం - బోడికొండకు వచ్చే భక్తులకు మహాదవకాశం

నెల్లిమర్ల,నవంబరు 22 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం పక్కనే ఉన్న నీలాచలం కొండ (బోడి కొండ) చుట్టూ గిరి ప్రదక్షిణ రోడ్డుకు మహర్దశ కలిగింది.ఏళ్ల తరబడి అభివృద్ధి లేక రాళ్లు, రప్పలు తేలియాడుతు ఉన్న ఆ రోడ్డు తారు రోడ్డు నిర్మాణానికి ఎట్టకేలకు ఎంఎల్ఎ లోకం నాగమాధవి రెండు కోట్ల రూపాయిల నిధులు మంజూరు చేయడంతో ఆ రోడ్డు దశ తిరిగింది.వందలాది సంవత్సరాలుగా బోడికొండపై కోదండ రాముని ఆలయంతో పాటు ఎన్నో చారిత్రక ఆధారాలు ఉన్నప్పటికి కొండ ఎక్కేందుకు గాని, కొండ చుట్టూ తిరిగేందుకు గాని ఎప్పుడూ అభివృద్ధి చేయాలన్న ఆలోచన గత పాలకులకు గాని, అధికారులకు గాని ఇంత వరకు రాలేదు. ఏటా ముక్కోటి ఏకాదశి పర్వదినాన ఈ కొండ చుట్టూ వేలాది మంది భక్తులు గిరి ప్రదక్షిణ చేయడం గత 8 ఏళ్ల కాలం నుంచి ఆనవాయితీగా వస్తున్నది. అయితే అప్పటికీ ఈ మార్గం రాళ్లతో నిండి ఉండడంతో అప్పటి టిడిపి ప్రభుత్వం కంకర రోడ్డు వేసింది. ఆ కంకర రోడ్డుకూడా తక్కువ కాలంలోనే పాడయింది. అయినప్పటికి భక్తులు విశ్వాసంతో ఏటా ముక్కోటి ఏకాదశి నాడు గిరి ప్రదక్షిణ నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వ ఉపాధి హామీ నిదుల్లో సుమారు 2 కోట్ల రూపాయిల నిధులను కొండ చుట్టూ తారు రోడ్డు నిర్మాణానికి ఎంఎల్ఎ లోకం నాగమాధవి కేటాయించడంతో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతున్నది. ఈ రోడ్డు నిర్మాణానికి ఇటీవల ఎంఎల్ఎ నాగమాధవి ఓ మంచి ముహూర్తాన తన చేతుల మీదుగా శంకుస్తాపన, భూమి పూజ కూడా నిర్వహించారు. ఇక తారు రోడ్డు నిర్మాణమే మిగిలి ఉంది. ఈ నేపథ్యంలో పంచాయితీ రాజ్ ఇంజినీరింగ్ (పిఐయు) డిఇ శ్రీనివాసరావు ఆధ్వర్ యంలో సిబ్బందితో పాటు స్థానిక జనసేన నాయకులు నవుగట్ల పైడిరాజు, కరుమజ్జి గోవిందరావు,ఎల్లంకి శ్రీహరి తదితరులు ఆ రోడ్డును పరిశీలించారు. తారు రోడ్డు నిర్మాణానికి చర్యలు వేగవంతం చేస్తున్నారు. వీటితో పాటు మంజూరైన మిగిలిన పనులను సంక్రాంతి నాటికి పూర్తిచేయాలని అటు ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఇటు ఎంఎల్ఎ లోకం నాగమాధవి పదే పదే పనులను చేపట్టే వ్యక్తులకు ఇప్పటికే గట్టి గా ఆదేశించారు. ఈ పరిస్థితుల్లో రానున్న ముక్కోటి ఏకాదశి నాటికి తారు రోడ్డు అదృష్టవశాత్తు పూర్తయితే భక్తుల ఆనందానికి అవధులే ఉండవు.ఈ రోడ్డు తారు రోడ్డుగా మారితే నేరుగా కొండచుట్టూ ద్విచక్ర వాహనాలతో పాటు పెద్ద వాహనాలు కూడా రాకపోకలు సాగించే వీలు ఉంటుంది. కొండ కింద వరకు వాహనాలు వస్తే భక్తులు కూడా అధిక సంఖ్యలో వచ్చి కొండపైకి ఎక్కి కోదండరామునితో పాటు అలనాటి చారిత్రక ఆధారాలు చూసే వీలు ఉంటుంది. కొండ చుట్టూ భారీ లోయ, పక్కనే మరో భారీ గురుభక్త కొండ, ఆ కొండపై బౌద్ధ ఆరామాల చిహ్నాలు ఉండడంతో రామతీర్థం ఆధ్యాత్మిక కేంద్రంతో పాటు పర్యాటక ప్రాంతంగా కూడా విరాజిల్లే అవకాశం ఉంది.

గంజాయి వ్యాపారంతో సంపాదించిన ఆస్థులను సీజ్ చేస్తాం : జిల్లా ఎస్పి వకుల్ జిందల్

గజపతినగరం, నవంబరు 22 ప్రభాతవార్త

గంజాయి వ్యాపారం, అక్రమ రవాణా చేసి ఎవరైనా ఆస్థులు సంపాదించినట్లుగా గుర్తిస్తే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు వారి ఆస్థులను జప్తు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పి వకుల్ జిందల్ హెచ్చరిం చారు. స్థానిక పోలీస సర్కిల్ కార్యాలయాన్ని ఆయన శుక్రవారం సందర్శించి పరిశీలించారు. రికార్డులను పరిశీలించారు. నేర నియంత్రణ, కేసులపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పి జిందల్ మాట్లాడారు. గంజాయి నియంత్రణ విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నామని వెల్లడించారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు సంకల్పం కార్యక్రమం ద్వారా అవగాహన కలి ్పస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా అన్ని కళాశాలలు, పాఠశాలలు సందర్శించి మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తున్నామని అన్నారు గ్రామాల్లో బెల్ట్ షాపులు లేకుండా చేసేందుకు ముమ్మరంగా దాడులు చేస్తున్నామని అన్నారు. బెల్ట్ షాపుల కోసం కొన్ని గ్రామాల్లో వేలం పాటలు జరిగినట్లుగా గుర్ ్తించి ప్రాథమిక స్థాయిలోనే వాటిని నియంత్రించామని అన్నారు డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ మోసగాళ్లు ప్రజలను మోసగిస్తున్నారని ,పోలీసుల దర్యాప్తులో డిజిటల్ అరెస్టులు ఉండవని అన్నారు. దూర ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని కొంత మంది సైబర్

శ్రీసత్యసాయి బాబా జయంతి సందర్భంగా దుస్తులు పంపిణీ

రాజాం, నవంబర్ 22 ప్రభాతవార్త

రాజాం పట్టణంలో అమ్మవారు కాలనీ మెంతిపేటలో ఉన్న శ్రీసత్యసాయిబాబా సుందర మందిరంలో స్వామి 99వ జయంతిని పురస్కరించుకుని పేద ప్రజలకు దుస్తులు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ స్వామి వారి జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా పేద ప్రజలకు దుస్తులు పంపిణీ చేపడతామని తెలిపారు. అలాగే ఈ ఏడాది కూడా 150 మంది పేద ప్రజలకు, సాధువులకు దుస్తులు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్య క్రమంలో కన్వీనర్ ముప్పుడి శ్రీనివాసరావు, మానం, వెంకటేష్, గోవిందరావు, సత్యం, సాయిరాం భక్తులు పాల్గొన్నారు.

నేడు అన్నదాన ప్రసాద వితరణ..

శనివారం మెంతిపేటలో సుందరం మందిరం వద్ద శ్రీసత్యసాయిబాబా 99వ జయంతిని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ ముప్పిడి శ్రీనివాసరావు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమానికి పట్టణంలో ఉన్న భక్తులు, స్థానికులు వచ్చి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించవల్సిందిగా కోరారు.

మంత్రి నారా లోకేష్‌ను కలిసిన జామి లక్ష్మీనారాయణ

వీరఘట్టం, నవంబర్ 22 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తనయుడు మంత్రి నారా లోకేష్‌ను సీనియర్ తెలుగుదేశం నాయకులు వీరఘట్టం పట్టణ టీడీపీ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణను శుక్రవారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వీరఘట్టం పట్టణంలో ఉన్న ముఖ్యమైన సమస్యలను లోకేష్ దృష్టికి ఆయన తీసుకు వెళ్లారు. అంతేగాకుండా పార్టీ అభివృద్ధితో పాటు పార్టీకి తాము చేస్తున్న సేవలను కూడా ఆయనకు వివరించారు. అలాగే ఎన్నికల ముందు లోకేష్ పర్యటనలో భాగంగా వీరఘట్టం మీదుగా వెళ్లిన సందర్భంలో పరమ అధ్వాన్నంగా ఉన్న రహదారిపై స్వయంగా తీసుకున్న సెల్ఫీ విషయాన్ని లోకేష్‌కు గుర్తు చేశారు. జామి లక్ష్మీనారాయణ చెప్పిన అన్ని విషయాలు సానుకూలంగా విన్న లోకేష్ వీరఘట్టం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన అభయమిచ్చారు. వీరఘట్టం సమస్యల్ని మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకు వెళ్లడంతో వీరఘట్టం పట్టణ ప్రజలు జామి లక్ష్మీనారాయణకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

విద్యాప్రమాణాలు మెరుగుకు కృషి చేయండి

వీరఘట్టం, నవంబర్ 22 ప్రభాతవార్త

విద్యాప్రమాణాలను మెరుగుపర్చి విద్యార్థులను రాణింపు వచ్చే విధంగా తీర్చిదిద్దాలని డిప్యూటీ డీఈఓ పర్రి కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం మండలంలోని కంబరవలస హైస్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం పోటీతత్వం ఉందని అందుకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. పని వేళలు ఖచ్చితంగా పాటించాలని అలాగే వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారు. ప్రతి పాఠశాలలో శతశాతం ఉత్తీర్ణత అయ్యే విధంగా విద్యార్థులకు తర్ఫీదును ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఆయన ఈ పాఠశాల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో పాటు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వై.లక్ష్మి, ఉపాధ్యాయులు అన్ను వెంకటరావు తదితరులు ఉన్నారు.

సోంపేట రైల్వేస్టేషన్‌లో రిజర్వేషన్ కౌంటర్ రెండో షిఫ్ట్ పునఃప్రారంభించాలి

కంచిలి, నవంబర్ 22 ప్రభాతవార్త

సోంపేట రైల్వేస్టేషన్‌లో రిజర్వేషన్ కౌంటర్ రెండో షిఫ్ట్ రద్దు చేయబడింది. కావున మరల పునఃప్రారంభించుటకు గాను పార్లమెంట్ సభ్యులు, విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఇచ్ఛాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే బెందాళం అశోక్, జెడ్ఆర్‌యుసిసి రంగా రౌళో, సీనియర్ డీసీఎం ఖుర్దా, సీఎంఐ, ఎస్ఎంఆర్ సోంపేట రైల్వేస్టేషన్ కన్సల్టింగ్ కమిటీ సభ్యులు బొండాడ పురుషోత్తం యాదవ్, టిల్లు శర్మ, షావుకారి తిరుపతిరావు, నాగేంద్ర పట్నాయక్, పూన రవికుమార్‌ల ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు.

హరితాంధ్రప్రదేశ్‌కు విద్యార్థులు చేయూత

కంచిలి,నవంబర్ 22 ప్రభాతవార్త

హరితాంధ్రప్రదేశ్‌కు విద్యార్థులు చేయూత నివ్వాలని ఇన్‌చార్జ్ ఉపాధ్యాయులు రోజారాణి అన్నారు. బూరగాం ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులు మొక్కలు నాటి పరిరక్షించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి విద్యార్థి తన పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడే దిశలో విద్యార్థి దశ నుంచి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఏడవ తరగతి విద్యార్థులు తన జన్మదినోత్సవ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వృక్షాన్ని నేను వృక్షాన్నిరా మానవాళికి ప్రాణబిక్షాన్నిరా సంపోద్దు రా నన్ను సంపుద్దురా మిమ్ములను నేరు ప్రాణ స్నేహితునిరా అంటూ గేయాన్ని ఆలపించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకరరావు, ధర్మారావు, జగన్, కాంతారావు, నిరంజన్, బెహరా మోహన్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంకిలి ఈఐడి ప్యారిస్ షుగర్ ఫ్యాక్టరీలో అప్రెంటీస్‌కు ఎంపికలు

రాజాం, నవంబర్ 22 ప్రభాతవార్త

సంకిలి ఈఐడి ప్యారిస్ షుగర్ ఫ్యాక్టరీలో అప్రెంటీస్ చేసేందుకు గాను ఐటిఐ పూర్తి చేసిన అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు స్థానిక ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ బి.బండారు భాస్కరరావు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ అప్రెంటీస్ మేళాలో పాల్గొనే అభ్యర్థులు ఐటిఐలో ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, అలాగే వెల్డర్ ట్రేడ్‌లో ఉత్తీర్ణత కలిగి ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు 25న సోమవారం ఇంటర్వ్యూలకు అసలు ధృవపత్రాలతో హాజరు కావాలని కోరారు. అలాగే ఎంపికైన అభ్యర్థులకు కంపెనీలో ఒక ఏడాది శిక్షణతో పాటు స్టైఫండ్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు వినియోగించుకోవల్సిందిగా కోరారు.

మాలల మహాగర్జన, భారీ ర్యాలీ ఆహ్వాన కరపత్రం ఆవిష్కరణ

కవిటి, నవంబర్ 22 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ల వర్గీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో భాగంగా ఈ నెల 29న శ్రీకాకుళం పట్టణంలో జరుగుతున్న మాలల మహాగర్జన భారీ ర్యాలీ, బహిరంగ సభకు ఆహ్వాన కరపత్రంను శుక్రవారం ఉదయం కవిటి మండలం డి.గొనపపుట్టుగ గ్రామం అంబేద్కర్ వాడలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత మాల నాయకులు, అంబేద్కర్ సమతా సైనిక్ దళ్ మార్షల్స్ పందిరి లోకేష్, పందిరి కేశవరావు, బోనెల కర్ణారావు, తెంబ రామ్మూర్తి, తెంబ శంకర్, బడియా రాము, బడియా దుర్యోధన, బడియా కృష్ణారావు, కొక్కొరి మోహనరావు, చుక్క తాతారావు, బూడిద ఉమామహేష్, తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సైని కలిసిన యువజన సంఘం సభ్యులు

కవిటి, నవంబర్ 22 ప్రభాతవార్త

కవిటి మండలం పోలీస్‌స్టేషన్‌కు విశాఖ జిల్లా నుంచి బదిలీపై వచ్చిన ఎస్సై రవివర్మను ఉషోదయ యువజన సంఘం ఉషోదయ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఎస్సైకు పుష్పగుచ్చం అందజేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా మహాసభలు పోస్టర్ విడుదల

కంచిలి, నవంబర్ 22 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా మహాసభలు మందస మండలం హరిపురంలో 24, 25 తారీఖుల్లో జరగనున్నాయి. మహాసభల పోస్టర్‌ను మండల విద్యాశాఖ అధికారులు శివరాంప్రసాద్, చిట్టిబాబుల ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నల్లాన రవి, కోశాధికారి త్రినాథ్, గౌరవ అధ్యక్షులు త్రిలోచన ప్రధాన్, జిల్లా కౌన్సిలర్లు పురుషోత్తంరెడ్డి హేమసుందర్, ఆడిట్ కమిటీ కన్వీనర్ జె.భగవతిరావు, త్రినాథ్‌సాహు, కృష్ణచంద్ర బెహరా, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

జగనన్నకు కృతజ్ఞతలు

ఆముదాలవలస, నవంబర్ 22 ప్రభాతవార్త

ఆముదాలవలస వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా చింతాడ రవికుమార్‌ను నియమించడం పట్ల జగనన్నకు కృతజ్ఞతలు చెప్పే కార్యక్రమాన్ని స్థానిక ప్రజాసేవా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవల ఆముదాలవలస నియోజకవర్గానికి సంబంధించి సీనియర్ నాయకులు, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంను శ్రీకాకుళం పార్లమెంట్ పరిశీలకులుగా నియమించారన్నారు. అదే విధంగా చింతాడ రవికుమార్‌ను నియోజకవర్గ సమన్వయకర్తగా మరో సీనియర్ నాయకులు కిల్లి వెంకట సత్యనారాయణను వైకాపా రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం హర్షనీయమన్నారు. చింతాడ రవికుమార్ మాట్లాడుతూ తనను ఆముదాలవలస నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించేందుకు పార్టీ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డికి, పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డికి పార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్‌కి, ఇతర పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అనతికాలంలోనే ప్రజల నుంచి వ్యతిరేకత మూట గట్టుకొంటుందని విమర్శించారు. ఈ విషయాన్ని ప్రశ్నిస్తున్న కార్యకర్తలను, సామాన్య ప్రజలను సైతం తప్పుడు కేసులతో వేధిస్తున్నారన్నారు. పార్టీ కార్యకర్తలపై దాడులకు దిగుతున్నారని, ఇలాంటి దారుణ ప్రవృత్తితో పార్టీ కార్యకర్తలను ప్రజల తరపున గొంతెత్తనీయకుండా అణచివేతకు గురి చేస్తున్నారన్నారు. ఈ పరిస్థితులను పార్టీ కార్యవర్గం అంతా సమిష్టిగా ఎదుర్కొని పార్టీని బలోపేతం చేస్తూ ప్రజల తరపున పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ ప్లోర్‌లీడర్, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు, మాజీ ఏఎంసీ చైర్మన్‌లు, వైస్ ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మున్సిపల్ వార్డు ఇన్‌చార్జ్‌లు, ఇతర సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించిన సీఐ

సంతబొమ్మాళి, నవంబర్ 22 ప్రభాతవార్త

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని టెక్కలి రూరల్ సీఐ కె.శ్రీనివాసరావు అన్నారు. సంకల్పం కార్యక్రమంలో భాగంగా సంత బొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు పట్ల సీఐ అవగాహన కల్పించారు. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలకు ఎక్కువగా యువత మోసపోతున్నారన్నారు. విద్యార్థుల ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే ముఖ్యంగా క్రమశిక్షణతో చదువు పట్ల శ్రద్ధ వహించాలని ఎస్సై సూచించారు. ముఖ్యంగా విద్యార్థినిలు గుడ్ టచ్ బాడ్ టచ్ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో సంతబొమ్మాళి ఎస్సై సింహాచలం, ఉపాధ్యాయులు, పోలీసులు విద్యార్థులు పాల్గొన్నారు.

బెల్ట్‌షాపులు నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవు

రేగిడి, నవంబర్ 22 ప్రభాతవార్త

అక్రమంగా బెల్ట్‌షాపులు నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని సీఐ ఉపేంద్రరావు హెచ్చరించారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ రాజాం నియోజకవర్గంలో గల రాజాం, రేగిడి, వంగర, సంతకవిటి మండలాల్లో గల ప్రజలు ఏ ఒక్కరైనా బెల్ట్‌షాపులు నిర్వహిస్తే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం తథ్యమని హెచ్చరించారు. ఏ ఒక్కరైనా బెల్ట్‌షాపులు నిర్వహిస్తే స్థానిక ఎస్సైకు వెంటనే సమాచారం అందించాలని తెలిపారు. గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు దృష్టి సారించడం జరగుతుందని ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా మారుతీనగర్ సుబ్రమణ్యం

అరసవిల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త

విలక్షణ నటుడు రావు రమేష్ ప్రధానపాత్రలో నటించిన మారుతీనగర్ సుబ్రమణ్యం సినిమాని ఈ ఆదివారం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా జీ తెలుగు ప్రసారం చేస్తోందని మీడియా ప్రతినిధి తెలిపారు. కడుపుబ్బా నవ్విస్తూనే ఆలోచింపజేసే కామెడీ అండ్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను మెప్పించిన మారుతీనగర్ సుబ్రమణ్యం, నవంబర్ 24 ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రసారమవుతుందన్నారు. మారుతినగర్ సుబ్రమణ్యం సినిమా మారుతినగర్‌లో నివశించే సుబ్రమణ్యం అనే వ్యక్తికి సంబంధించినది. సుబ్రమణ్యం (రావు రమేష్) ప్రభుత్వ ఉద్యోగం వస్తుందని ఆశిస్తాడు. కానీ రోజుల గడుస్తున్న కొద్దీ అతని భార్య కళారాణి (ఇంద్రజ) ఇంటి నిర్వహణ బాధ్యత తీసుకుంటుంది. వారి కొడుకు అర్జున్ (అంకిత్‌కొయ్య) కూడా నిరుద్యోగి. ఓ రోజు అనుకోకుండా సుబ్రమణ్యం బ్యాంకు ఖాతాలో రూ.10లక్షలు జమయ్యాయి. ఆ డబ్బు ఎవరిది? సుబ్రమణ్యం తనకు వచ్చిన సమస్య నుంచి ఎలా బయటపడ్డాడు? అనేది తెలియాలంటే వరుస ట్విస్టులు, కామెడీతో సాగుతుందన్నారు. లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రావు రమేష్, ఇంద్రజ ప్రధానపాత్రల్లో నటించగా, అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి అజయ్, ప్రవీణ్, హర్షవర్ధన్ కీలకపాత్రలు పోషించారు.

మొక్కలను బాధ్యతతో పెంచండి

వీరఘట్టం, నవంబర్ 22 ప్రభాతవార్త

నర్సరీ ద్వారా తీసుకు వెళ్లే మొక్కలను బాధ్యతతో పెంచాలని ఉపాధి హామీ పథకం ఏపీఓ జి.సత్యంనాయుడు అన్నారు. శుక్రవారం మండలంలోని కిమ్మి గ్రామంలోని నర్సరీ నుంచి మునగ మొక్కలను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 7000 మునగ మొక్కలు అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. ఈ మొక్కలను 91 అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వ కార్యాలయాలకు ప్రభుత్వ పాఠశాలకు హాస్టల్‌కు ఎస్.హెచ్.జి గ్రూప్ సభ్యులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గురాన రామ్మోహన్‌రావు పంచాయతీ కార్యదర్శి జి.తిరుపతిరావు, టెక్నికల్ అసిస్టెంట్ బి.హరిబాబు, వెలుగు సీసీ ఏ.శ్రీనివాసరావు, కె.రామకృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు సత్యసాయిబాబా 99వ జయంతి వేడుకలు

సీతంపేట, నవంబర్ 22 ప్రభాతవార్త

సత్యసాయిబాబా 99వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ ఆవరణలో నిర్వహించనున్నారు. భక్తులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు జి.నరసింహులు, డి.శ్రీరాములు, నారా భీమారావు, కృష్ణమూర్తి, ఫకీర్‌నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

అంచనాల కమిటీ సభ్యునిగా నిమ్మక జయకృష్ణ

వీరఘట్టం, నవంబర్ 22 ప్రభాతవార్త

అంచనాల కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యునిగా పాలకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఎన్నికయ్యారు. ఇదే విషయాన్ని స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు శుక్రవారం అసెంబ్లీలో ప్రకటించారు. జయకృష్ణ మొదటి సారిగా ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం ఇటువంటి గౌరవ ప్రదమైన పదవి లభించడం ఈ ప్రాంతానికి ఎంతో గర్వకారణం. ఈ పదవి ఇచ్చిన కారణంగా కూటమి ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని ఎంతో గౌరవించినట్లు అయ్యిందని ఆయన అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. తనపరిపాలనలో తండ్రిని మించిన తనయుడుగా పేరు గాంచాలని ఈ ప్రాంత ప్రజలు గంపెడాశతో ఎదురు చూస్తున్నారు. జయకృష్ణకు పదవి లభించడం పట్ల మాజీ ఏఎంసీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు మండల టీడీపీ అధ్యక్షుడు ఉదయాన ఉదయభాస్కర్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు గొర్లె గౌరునాయుడు, వీరఘట్టం పట్టణ శాఖ అధ్యక్షుడు జామి లక్ష్మీనారాయణ, మాజీ నీటి సంఘం అధ్యక్షులు బల్ల హరిబాబు, తెలుగు యువత అధ్యక్షులు పారిచర్ల వెంకటరమణ, మాచర్ల అనిల్‌బాబు, సాధికారిక సమితి అరకు పార్లమెంట్ కన్వీనర్ దల్లవలస శ్రీనివాసరావు, పప్పల మహేష్, జనసేన నాయకులు, జనసేన జాని, మచ్చ పుండరీకం, సరిపల్లి అచ్యుతరావు, సాయి తదితరులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

స్తంభం చుట్టున్న చెట్లు తొలగింపు

వార్త ప్రభావం

రాజాం, నవంబర్ 22 ప్రభాతవార్త

రాజాం మున్సిపాలిటీ పరిధిలో బుచ్చంపేట సమీపంలో గల శ్రీకృష్ణనగర్‌లో విద్యుత్ స్తంభంతో పొంచి ఉన్న ప్రమాదం అన్న శీర్షికతో ప్రచురితమైన కథనానికి స్పందించి స్తంభం చుట్టూ ఉన్న చెట్లను తొలగించారు. అలాగే స్తంభాన్ని కూడా మార్చి వేసే పనిలో నిమగ్నం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

శ్రీకాకుళం వార్త

రోటరీ ఆధ్వర్యంలో వాలీబాల్, కబడ్డీ పోటీలు

ఇచ్ఛాపురం, నవంబర్ 22 ప్రభాతవార్త

రోటరీ క్లబ్ న్యూ జనరేషన్ మాసంలో భాగంగా సురంగిరాజా మైదానంలో కబడ్డీ పోటీలు బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. వాలీబాల్ పోటీ విజేతగా బాలుర విభాగంలో పురుషోత్తపురం మున్సిపల్ ఉన్నత పాఠశాల రన్నర్లుగా ఈదుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిలిచారు. కబడ్డీ పోటీ విజేతలుగా దొంకూరు రాజు జట్టు, రన్నర్‌లుగా ఈదుపురం మోహనరావు జట్టు నిలిచింది. ఈ కార్యక్రమంలో కె.రామారావు, దక్కత కృష్ణమూర్తిరెడ్డి, రామకోటి, సురేష్‌కుమార్, నవీన్‌కుమార్, మధు, గోపీ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఇచ్ఛాపురం, నవంబర్ 22 ప్రభాతవార్త

దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఐ ఎం.చిన్నంనాయుడు కోరారు. పట్టణపోలీస్ స్టేషన్ పరిధి బెల్లుపడలో గాంధీ మండపం వద్ద ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై చిన్నంనాయుడు పాల్గొన్నారు.

పర్యాటకులకు అరకు కాఫీ అందని ద్రాక్షనే

సీతంపేట, నవంబర్ 22 ప్రభాతవార్త

సీతంపేట మన్యంలో పర్యాటక అందాలను తిలకించడానికి సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న పర్యాటకులకు అరకు కాఫీ రుచులు అందని పరిస్థితి నెలకొంది. అరకు కాఫీ పర్యాటకులకు అందుబాటులో ఉండేవిధంగా పూర్వపు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కాఫీ స్టాల్‌ను సీతంపేటలో ఏర్పాటు చేస్తామని గతంలో ప్రకటించారు. ప్రస్తుతం జీసీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నప్పటికీ అరకు కాఫీ అందని ద్రాక్షగానే మిగిలిపోయాయి. కనీసం మండల కేంద్రమైన సీతంపేటలో అరకు కాఫీ దొరుకుతుందనే ఆశతో ఉన్న పర్యాటకులకు ఆ పరిస్థితి లేకపోవడం విదేశాలలో అరకు కాఫీ లభ్యం అవుతున్నప్పటికీ ఈ ప్రాంతంలో అరకు కాఫీ లభ్యం కాకపోవడం పర్యాటకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అరకు కాఫీ స్టాల్స్‌ను సీతంపేట కేంద్రంగా ఏర్పాటు చేయాలని పర్యాటకులు కోరుతున్నారు.

24, 25తేదీల్లో యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు

జలుమూరు/నరసన్నపేట, నవంబర్ 22 ప్రభాతవార్త

యుటిఎఫ్ సంఘం ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 24, 25 తేదీల్లో మందస మండలం హరిపురంలో స్వర్ణోత్సవ మహాసభలు జరుపుతున్నామని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామ్మూర్తి పేర్కొన్నారు. అదే విధంగా నరసన్నపసేట మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ఆవరణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గడచిన 50 సంవత్సరాల్లోత యుటిఎఫ్ సాధించిన విజయాలను, విద్యారంగంలో ఏర్పడిన మార్పులను చర్చిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పి.దాలినాయుడులకు మహాసభలకు ఆహ్వానిస్తూ పోస్టర్లును ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కోరాడ వైకుంఠ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రాజాపు దమయంతి, నరసన్నపేట మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.సుధీర్‌కుమార్, కె.ఆదినారాయణ, ఆర్.బాబూరావు, మన్మథరావు పాల్గొన్నారు. వీరితో పాటు విద్యాశాఖ సిబ్బంది, సిఆర్ఎంటిలు మహాసభలకు ఆహ్వానించడం జరిగింది.

108 కాంట్రాక్ట్ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలతో నిరసన

రాజాం, నవంబర్ 22 ప్రభాతవార్త

రాజాం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 108 కాంట్రాక్ట్ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులకు జీఓ నెంబర్ 49 ప్రకారం నేరుగా తమ ఖాతాల్లో జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే రోజుకి 8 గంటలు మూడు షిఫ్టులలో పని చేసే విధానాన్ని అమలు చేయాలని తెలిపారు.

వార్త VAARTHA CLASSIFIEDS వార్త

కావలెను

★ గంట్యాడ టోల్ ప్లాజా నందు పని చేయుటకు మాజీ సైనికుల నుండీ దరఖాస్తులను కోరుచున్నాము. వివరముల కొరకు మొబైల్ నెంబర్ 918318993915 తో సంప్రదించండి.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రీజనల్ ఆఫీస్, ఇ.నెం.8, సింహద్వారం అర్చ్ దగ్గర, వెంకటాపురం, శ్రీకాకుళం జిల్లా. ఫోన్ : 08942 - 270919.

స్వాధీనత ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8 (1) ప్రకారం నోటీసు (స్థిరాస్తుల కొరకు)

దిగువ సంతకందారుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారి. సదరు అధికారి వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం 2002 యొక్క 54) మరియు 2002 నాటి సెక్యూరిటీ ఇం

23-11pg10exM.qxd:23-11pg10exM.qxd 1/1/02 6:14 AM Page 1

గావస్కర్ ట్రోఫీతో.. సీనియర్ల కెరీర్ ఖతం!

రోహిత్ శర్మ

విరాట్ కోహ్లీ

అశ్విన్

జడేజా

గౌతం గంభీర్

రోహిత్, కోహ్లీ, అశ్విన్, జడేజాకు పరీక్షే

హెడ్ కోచ్ గంభీర్ పదవికీ ఎసరు

ప్రమాదంలో టీమిండియా ఫ్యూచర్

న్యూఢిల్లీ: బోర్డర్ గావస్కర్ ట్రోఫీ 2024-25, ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ టీమిండియాకు అత్యంత కీలకం అయింది. ఈ టోర్నమెంట్‌లో తమ ఆధిపత్యాన్ని కొనసాగించడం భారత్ ఆటగాళ్ల బాధ్యత. అదే సమయంలో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు కూడా ఈ సిరీస్ ద్వారానే నిర్ణయించబడుతుంది. దీంతో పాటు ఈ సిరీస్‌లో కొంతమంది ఆటగాళ్లు, చివరకు టీమిండియా హెడ్ కోచ్ పదవి కూడా ప్రమాదంలో పడింది. తొలి రోజు శుక్రవారం జరిగిన మొదటి మ్యాచ్‌లో భారత్ జట్టు పేలవ ప్రదర్శన ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరడమే కాకుండా, భారత్ జట్టు పరువు, ప్రధానంగా ఐదురుగురు టీమిండియా సీనియర్ ప్లేయర్ల భవిష్యత్ గవాస్కర్ ట్రోఫీపైనే ఆధారపడి ఉన్నాయి. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విని, రవీంద్ర జడేజాల టెస్టు కెరీర్‌కు బోర్డర్ గావస్కర్ ట్రోఫీ విషమ పరీక్షలాంటిది. ఈ ఆటగాళ్లతో పాటు, హెచ్ కోచ్ గౌతం గంభీర్‌కు కూడా ఇది పెద్ద సిరీస్. అతను ఇప్పటికే చాలా విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ సిరీస్ తర్వాత గంభీర్ టెస్టు జట్టుకు కోచ్‌గా ఉంటాడా లేదా అనేది కూడా గావాస్కర్ ట్రోఫీ ద్వారా నిర్ణయించబడుతుందనేది ఇప్పటికే స్పష్టమైంది.

బోర్డర్ గావస్కర్‌ట్రోఫీ-2015 నుండి టీమిండియా ఒక్కసారి కూడా ఓడిపోలేదు. గత రెండు ఆస్ట్రేలియా పర్యటనల్లో కంగారూ జట్టును వారి స్వదేశంలో ఓడించడంలో కూడా విజయం సాధించింది. కానీ ఈ సారి పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. యువ ఆటగాళ్లతో అలరించిన టీమిండియా తాజాగా న్యూజిలాండ్‌తో 3-0తో క్లీన్ స్వీప్‌తో టెస్టు సిరీస్‌ను కోల్పోవడం అంత తేలికగా మర్చిపోవడం కష్టమే. ఇటువంటి పరిస్థితుల్లో టీమిండియాతో పాటు, భారత్‌కు ఈ సిరీస్‌లో గెలవడంతోనే పరువు ప్రతిష్టలు ముడిపడి ఉన్నాయి. ఇక ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్‌లో టీమిండియా వరుసగా మూడోసారి ఫైనల్‌కు చేరుకుంటుందా లేదా అనేది కూడా ఈ 5 టెస్టు మ్యాచ్‌ల ఫలితాలే తేల్చనున్నాయి. ఈ సిరీస్‌లో భారత్ 4-0 లేదా 5-0తో విజయం సాధిస్తే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో చోటు దక్కించుకోవడం ఖాయం. అయితే ఒక్క మ్యాచ్‌లోనైనా ఓడిపోతే ఇతర జట్లపై ఆధారపడాల్సి ఉంటుంది. ఒక వేళ భారత్ 4-1తో గెలిస్తే, ఇంగ్లండ్, న్యూజిలాండ్‌తో కాతో జరిగేటెస్టులో శ్రీలంకఓడిపోవాల్సి ఉంటుంది. అంతేకాకుండా శ్రీలంకతో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఆస్ట్రేలియా ఓడిపోవాల్సి వస్తుంది. వీటన్నింటినీ ఎదుర్కోవాలంటే గావస్కర్‌ట్రోఫీని సాధించడం ఒక్కటే టీమిండియా భవిష్యత్‌కు మార్గమైంది.

కనీసం ఒక టెస్టు మ్యాచ్‌ను డ్రా చేసుకోవాల్సి ఉంటుంది. లేదా దక్షిణాఫ్రికాతో జరిగే మ్యాచ్‌లో శ్రీలంక, పాకిస్థాన్‌లు డ్రా చేసుకోవాల్సి ఉంటుంది. గావస్కర్ ట్రోఫీలో భారత్ 3-2 సిరీస్‌తో గెలిస్తే, ఇంగ్లండ్ తప్పనిసరిగా న్యూజిలాండ్‌తో ఒక టెస్టు గెలవాల్సి వస్తుంది. అంతేకాకుండా శ్రీలంక కనీసం ఒక టెస్టు మ్యాచ్‌లో ఆస్ట్రేలియాను ఓడించాలి. దక్షిణాఫ్రికా, పాకిస్థాన్‌తో పాటు, శ్రీలంకతో ఆడిన 4 మ్యాచ్‌లలో రెండు ఓడిపోవాలి. ఇవన్నీ జరిగితేనే టీమిండియా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకోగలదు. ఇది కాకుండా 2-2తో సమంచేస్తే ఇంగ్లండ్‌తో న్యూజిలాండ్, దక్షిణాఫ్రి


సాత్విక్ సింధు మాళవిక అనుపమ

చైనా మాస్టర్స్ వరల్డ్ టూర్‌లో....

మిశ్రమ ఫలితాలు

సింగిల్స్, డబుల్స్‌లో పలువురు నిష్క్రమణ

న్యూఢిల్లీ: పారిస్ ఒలింపిక్స్ తర్వాత ఆడుతున్న తొలి టోర్నమెంట్ చైనా మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ ప్లేయర్లు మిశ్రమ ఫలితాలు వస్తున్నాయి. మహిళ, మిక్స్‌డ్ విభాగంలో పలువురు క్రీడాకారులు ఓటమి పాలవడంతో వారి పోరాటం ముగిసింది. భారత్ స్టార్ పీవీ సింధు, రైజింగ్ స్టార్స్ మాళవిక బన్సోద్, అనుపమ ఉపాధ్యాయ్ ప్రిక్వార్టర్ ఫైనల్లోనే ఓటమిపాలయ్యారు. ప్రపంచ 19వ ర్యాంకర్ సింధు 16-21, 21-17, 21-23తో సింగపూర్‌కు చెందిన యె జియా మిన్ చేతిలో పరాజయం చవిచూసింది. ఇద్దరూ ప్రతీ పాయింట్‌కూ నువ్వానేనా అన్నట్లు పోరాడినా చివరకు జియా మిన్ కొట్టిన బాడీ స్మాష్‌కు సింధు జవాబివ్వలేకపోవడంతో ఆమె ఓటమి ఖరారైంది. ఇక ఇతర ప్రిక్వార్టర్ ఫైనల్లో మాళవిక 9-21, 9-21తో థాయ్‌లాండ్‌కు చెందిన సుపనిద చేతిలోను, అనుపమ 7-21, 14-21తో జపాన్‌కు చెందిన నత్సుకి నిదైరా చేతిలో ఓడిపోయారు. అలాగే మహిళల డబుల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ ద్వయం 16-21, 11-21తో రెండో సీడ్ చైనాకు చెందిన లియు షెంగ్ షు-టాన్ నింగ్ జోడీ చేతిలో ఓడింది. మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో ప్రిక్వార్టర్ ఫైనల్లో టాప్ సీడ్ చైనాకు చెందిన ఫెంగ్ యాన్ జె-హువాంగ్ డాంగ్ పింగ్ జోడీకి సిక్కిరెడ్డి-సుమితరెడ్డి జంట వాకోవర్ ఇచ్చింది. కాగా డబుల్స్ విభాగంలో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జంట డిఫెండింగ్ ఛాంపియన్ జోడీ ముందంజ వేసింది. పురుషుల డబుల్స్ ప్రీక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 9వ ర్యాంక్ జంట సాత్విక్-చిరాగ్ 21-19, 21-15తో ప్రపంచ 15వ ర్యాంక్ ద్వయం డెన్మార్క్‌కు చెందిన రెస్‌ముస్ జార్-ఫ్రెడెరిక్ సోగార్డ్‌పై గెలిచింది. తొలి గేమ్ చివర్లో సాత్విక్-చిరాగ్ పై చేయి సాధించారు. రెండో గేమ్‌లో స్కోరు 13-12 వద్ద భారత్ జంట వరుసగా నాలుగు పాయింట్లు నెగ్గి 17-12తో ఆధిక్యంలోకి వెళ్లింది. అదే జోరులో రెండో గేమ్‌నూ సొంతం చేసుకుని విజయాన్ని ఖరారు చేసుకుంది. ఇక పురుషుల సింగిల్స్‌లో భారత్ నంబర్ వన్ లక్ష్య సేన్ క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. డెన్మార్క్‌కు చెందిన రస్‌ముస్ గెమ్కేతో జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో లక్ష్య సేన్ 21-16, 21-18తో అలవోకగా గెలిచాడు. పలుమార్లు ఇద్దరి స్కోర్లు సమమయ్యాయి. అయితే కీలక దశలో లక్ష్య సేన్ పాయింట్లు గెలిచి విజయాన్ని ఖరారు చేసుకున్నాడు.

ఐపిఎల్-2025 షెడ్యూల్ రిలీజ్

న్యూఢిల్లీ: అభిమానులను అలరింప చేసేందుకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025 సిద్ధమవుతోంది. ఈ నెల చివరి వారంలో ప్రారంభమయ్యే ఐపిఎల్ వేలానికి ముందే షెడ్యూల్ విడుదల చేయడం విశేషం. ఇదే కాకుండా మరో రెండు సీజన్లకు కూడా తేదీలను ఖరారు చేస్తూ ఇండియన్ ప్రీమియర్ లీగ్ నిర్వహకులు నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగం ఐపిఎల్-2025 సీజను మార్చి 14న ప్రారంభమై మే 25వ తేదీతో ముగియనుంది. అలాగే ఐపిఎల్-2026 సీజనుకు సంబంధించి అ ఏడాది మార్చి 15 నుండి మొదలై మే 31వ తేదీతో ముగుస్తుంది. ఇక ఐపిఎల్-2027 సీజనులో అ సంవత్సరం మార్చి 14న ప్రారంభమవుతుంది. ఈ సీజన్ మే 30వ తేదీతో ముగుస్తుంది. కాగా గతంలో ఐపిఎల్ షెడ్యూల్‌ను చివరి నిముషంలో విడుదల చేసే వారు. అయితే ఆ ఆనవాయితీకి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు స్వస్తి పలికింది. మెగా వేలానికి ముందే ఐపిఎల్ షెడ్యూల్‌ను మాత్రమే కాకుండా తదుపరి రెండు సీజన్ల షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది.దీనిపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు వివరణ ఇస్తూ ఇతర అంతర్జాతీయ షెడ్యూల్ టోర్నమెంట్లతో ఐపిఎల్ షెడ్యూల్ క్లాష్ కాకుండా ఇది తోడ్పడుతుందని స్పష్టం చేసింది. ఇక ఈ నెలలో జరగబోయే మెగా వేలానికి ఇంగ్లండ్ స్టార్ పేసర్ జోఫ్రా అర్చర్ అందుబాటులో ఉంటాడని బిసిసిఐ తెలిపింది. అర్చర్ ఐపిఎల్-2025తో పాటు మిగిలిన రెండు సీజన్లకు కూడా అందుబాటులో ఉంటాడని వెల్లడించింది. మెగా వేలంలో అర్చర్ 575వ అటగాడిగా జాయిన్ అవుతాడు. అతనితో పాటు, మెగా వేలంలో అమెరికాకు చెందిన సౌరభ్ నేత్రావల్కర్, భారత్‌కు చెందిన హార్ధిక్ తమోర్ వేలంలో తమ పేర్లను రిజిస్టర్ చేసుకుని, 576, 577 నంబర్ అటగాళ్లుగా బరిలో ఉంటారు.

ఒలింపిక్స్ ఆతిథ్య రేసులో ఆగ్రా

న్యూఢిల్లీ: ఒలింపిక్స్-2036 ఆతిథ్యానికి ఇప్పటికే ఆసక్తి వ్యక్తీకరణ బిడ్ దాఖలు చేసిన భారత్ అందు కోసం ప్రయత్నాలను ముమ్మరం చేసింది. మరో వైపు ఒలింపిక్స్ ఆతిథ్య నగరంగా ఇప్పటికే అహ్మదాబాద్ రేసులో ముందు నిలిచింది. అలాగే ముంబై పేరు కూడా తెరపైకి వచ్చింది. అయితే తాజాగా ఢిల్లీ జాతీయ రాజధాని ప్రాంతం ఆగ్రా ఆతిథ్య నగరంగా ఉండనుందనే వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. ఇందుకు దేశంలోని పలు ప్రధాన పర్యాటక కేంద్రాలకు సమీపంలో ఉండటం, ఢిల్లీ-ఆగ్రాల సమీపంలో విమానాశ్రయాలు ఉండటం, నిర్మాణానికి అవసరమైన భూమి అందుబాటులో ఉండటం, ఆగ్రా నగరం బిడ్డింగ్ రేసుకు మరింత విలువ తెస్తుందని భావించడంతో దీనికి ప్రాధాన్యతన ఏర్పడింది.

83 పరుగుల ఆధిక్యంలో భారత్

గావస్కర్ ట్రోఫీ బ్యాటింగ్‌లో ఫెయిల్యూర్, బౌలింగ్‌లో సెక్సెస్

న్యూఢిల్లీ: టీమిండియాకు అత్యంత కీలకమైన బోర్డర్ గావస్కర్ ట్రోఫీ తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌లో ఫెల్యూర్ అయినా బౌలింగ్‌లో రాణించడంతో ఆస్ట్రేలియాపై 83 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. గావస్కర్ ట్రోఫీలో భాగంగా 5 టెస్టుల్లో బాగంగా పెర్తులో శుక్రవారం తొలి రోజు జరిగిన మొదటి టెస్టులో పేసర్ల విజృంభణ కారణంగా పటిష్ట స్థితిలోనిలిచింది. టాస్‌గెలిచిన టిమిండియా తాత్కాలిక కెప్టెన్, ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అయితే భారత్ బ్యాటర్లు క్రీజులో నిలదొక్కుకోవడంలో వైఫల్యం చెందారు. ఇదే సమయంలో ఆస్ట్రేలియా పేసర్లు ఆది నుండే చెలరేగారు. మిచెల్ స్టార్క్ టీమిండియా ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను డకౌట్ చేసి ఆసీస్‌కు శుభారంభం అందించాడు. అదే విధంగా క్రీజులో నిలదొక్కుకున్న మరో ఓపెనర్ కేఎల్ రాహుల్ 26 పరుగుల వద్ద స్టార్క్ వెవిలియన్‌కు పంపాడు. అలాగే జోష్ హాజిల్‌వుడ్ వన్‌డౌన్ బ్యాటర్ దేవ్‌దత్ పడిక్కల్‌ను ఒక్క పరుగు చేయకుండా ఔట్ చేసి ఖాతా తెరిచాడు. అంతేకాకుండా విరాట్ కోహ్లీని 5 పరుగుల వద్దే ఔట్ చేసి ఆ వికెట్‌ను కూడా దక్కించుకున్నాడు. అయితే రిషబ్ పంత్ 37 పరుగులు, నితీశ్‌రెడ్డి 41 పరుగులతో ఆస్ట్రేలియా పేసర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ భారత్ స్కోరును ఒక మోస్తరకు తీసుకెళ్లారు. మిగిలిన వారిలో డ్రువ్ జురెల్ 11 పరుగులు, వాషింగ్టన్ సుందర్ 4 పరుగులు, హర్షిత్ రాణా 7 పరుగులు, కెప్టెన్ బుమ్రా 8 పరుగులు చేసి పేలవ ప్రదర్శన చేశారు. దీంతో భారత్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 150 పరుగలకు ఆలౌట్ అయింది. తదుపరి తొలి ఇన్నింగ్స్ మొదలు పెట్టిన ఆస్ట్రేలియాకు బుమ్రా తొలి నుంచే చుక్కలు చూపించాడు. ఓపెనర్, అరంగేట్ర బ్యాటర్ నాథన్ మెక్‌స్వీనీ 10 పరుగుల వద్ద ఔట్ చేసి వికెట్ల వేట మొదలు పెట్టాడు. ఆ తర్వాత ఒకే ఓవర్లో ఒకనపరుగు కూడా చేయని స్టీవ్ స్మిత్, 8 పరుగులు చేసిన ఉస్మాన్ ఖవాజాలను ఔట్ చేసి సత్తా చాటాడు. ఈ క్రమంలో 19 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి ఆసీస్ కష్టాలో పడిన వేళ వన్ డౌన్ బ్యాటర్ మార్నస్ లబుషేన్ పరుగులు చేయకపోయినా, వికెట్ పడకుండా జాగ్రత్త పడుతూ భారత్ బౌలర్ల సహనాన్ని పరీక్షించాడు. మొత్తంగా 52 బంతులు ఎదుర్కొన కేవలం 2 పరుగులు చేసిన లబుషేన్‌ను సిరాజ్ ఔట్ చేశాడు. అంతకు ముందు మార్ష్ 6 పరుగలకు ఔట్ చేసి తన ఖాతాలో 2 వికెట్లు వేసుకున్నాడు. ఇక ట్రావిస్ హెడ్ 11 పరుగులకు హర్షిత్ రాణా బౌల్డ్ చేయగా, కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌ను 3 పరుగుల వద్ద బుమ్రా దక్కించుకున్నాడు.

ఇన్వెస్టర్లకు రూ.7 లక్షల కోట్ల లాభం

ముంబై, నవంబరు 22: దేశీయ స్టాక్ మార్కెట్లు చాలా రోజుల తర్వాత కొనుగోళ్ల ఉత్సాహం కనిపించింది. వరుస నష్టాలతో సూచీలు 5 నెలల కనిష్టానికి చేరిన వేళ, అనూహ్యంగా వచ్చిన కొనుగోళ్ల మద్దతుతో సూచీలు శుక్రవారం కళకళలాడాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, బ్యాంకింగ్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు భారీ లాభాల్లో ముగిసాయి. ఓ దశలో సెన్సెక్స్ 2వేల పాయింట్లకుపైగా లాభపడగా, నిఫ్టీ కూడా 550 పాయింట్లకుపైగా లాభపడింది. దాదాపు రూ.7 లక్షల కోట్లకుపైగా పెరిగి రూ.432లక్షల కోట్లకు చేరింది. చివరికి సెన్సెక్స్ 19,61.32 పాయింట్లు లాభపడి 79,117.11 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 557.35 పాయింట్లు పెరిగి 23,907.25 పాయింట్ల వద్ద నిలిచింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభపడడం విశేషం. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, టిసిఎస్, ఐటిసి, టైటాన్ కంపెనీ, ఇన్ఫోసిస్ వంటి షేర్లు ముఖ్యంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.39 వద్ద కొనసాగింది. బంగారం మళ్లీ ఔన్సు 2700 డాలర్ల ఎగువన ట్రేడయింది. అమెరికాలో కేసు నమోదు నేపథ్యంలో గురువారం భారీగా పతనమైన అదానీ గ్రూప్ కంపెనీ షేర్లు శుక్రవారం కోలుకున్నాయి. కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతు కారణంగా కొన్ని షేర్లు లాభాల్లో ముగిసాయి. అదానీ గ్రీన్, అదానీ పవర్, అదానీ విల్మర్ స్టాక్స్ మాత్రం నష్టాల్లో ముగి సాయి. అమెరికాలో వెలువడిన నిరుద్యోగ డేటా కారణంగా శుక్రవారం ఐటి స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. నవంబరు నెలలో ఉద్యోగాల్లో వృద్ధి మెరుగ్గా నమోదవడం దేశీయ ఐటి స్టాక్స్‌కు కలిసొచ్చింది. నిఫ్టీ సూచి దాదాపు 3 శాతం మేర లాభపడింది. రియాల్టీ సూచి 3 శాతం మేర పుంజుకుంది. గురువారం అమెరికా మార్కెట్లతో పాటు శుక్రవారం ఆసియా మార్కెట్లు కూడా పాజిటివ్‌గా ట్రేడవ్వడం మన మార్కెట్లు రాణించడానికి మరో ప్రధాన కారణం. ఆసియాలో హాంకాంగ్, షాంఘై మినహా మిగిలిన మార్కెట్లు లాభాల్లో ముగిసాయి. మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధించొచ్చన్న అంచనాలు కూడా ప్రధాన భూమిక పోషించాయి. మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ రెండు రాష్ట్రాల్లోనూ ఎన్డీయే విజయం సాధించొచ్చని పేర్కొన్నాయి.

తక్కువ ప్రీమియంతో జింకా లాజిస్టిక్స్ లిస్టింగ్

ముంబై, నవంబరు 22: జింకా లాజిస్టిక్స్ సొల్యూషన్స్ లిమిటెడ్ కంపెనీ షేర్లు నేడు దేశీయ స్టాక్ మార్కెట్లలో జాబితా అయిన సంగతి తెలిసిందే. అయితే లిస్టింగ్ రోజున పెట్టుబడిదారులు మంచి లిస్టింగ్ గెయిన్స్ పొందుతారని గ్రేమార్కెట్ ప్రీమియం చూసి అందరూ భావించారు. కానీ కథ పూర్తిగా అడ్డం తిరిగింది. కంపెనీ షేర్లు కేవలం 2.89శాతం ప్రీమియం రేటుతో మ్యూటెడ్ లిస్టింగ్ నమోదు చేయటంతో పెట్టుబడిదారులు పూర్తిగా నిరాశకు గురయ్యారు. ఎన్ఎస్ఈలో కంపెనీషేర్లు ఒక్కొటి 2.89శాతం ప్రీమియంరేటురూ.280.90 వద్ద ఉండగా, బీఎస్ఈలో 2.2 శాతం ప్రీమియంధర రూ.279.05 వద్ద జాబితా అయ్యాయి. మెయిన్ కేటగిరీలో వచ్చిన కంపెనీ ఐపీవో దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.1114.72 కోట్లను సమీకరించింది. ఇందులో రూ.550 కోట్లకు తాజా ఇష్యూ ఉండగా మిగిలిన మెత్తాన్ని కంపెనీ ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయానికి ఉంచింది. అలాగే ఉద్యోగుల కోసం రిజర్వు చేసిన షేర్లను ఒక్కోటి రూ.25 తగ్గింపు ధరకు అందుబాటులో ఉంచింది. కంపెనీ సాధారణ పెట్టుబడిదారుల కోసం ఐపీవోను నవంబర్ 13నుంచి 18వరకు అందుబాటులో ఉంచింది. అలాగే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి కంపెనీ రూ.501 కోట్లను రైస్ జేసింది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం షేరును రూ.18.57 చొప్పున కొనుగోలుచేశారు. ప్రస్తుతం ప్రీమియం ధరకు జాబితా కావటంతో 1370 శాతం లాభంగా పొందనున్నారు. అలాగే క్విక్‌రూట్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ 2015లో ఒక్కో షేరుకు రూ.52.04 చొప్పున షేర్లను కొనుగోలు చేసింది. లిస్టింగ్ సమయంలో 424 శాతం కంటే ఎక్కువ లాభం పొందినట్లు తేలింది. ఇదే క్రమంలో యాక్సెల్ ఇండియా కంపెనీ షేర్లను ఒక్కో షేరుకు రూ.62.71 చొప్పున కొనుగోలు చేసింది. లిస్టింగ్‌తో 335 శాతానికి పైగా లాభాన్ని అందుకున్నారు. ఐపీవో రిటైల్ కేటగిరీలో 1.70 రెట్లు, అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారుల విభాగంలో 2.72రెట్లు, 24 శాతం నాన్‌ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కేటగిరీలో సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఏప్రిల్ 2015లో స్థాపించబడిన జింకా లాజిస్టిక్స్ సొల్యూషన్ లిమిటెడ్ ట్రక్‌ఆపరేటర్ల కోసం డిజిటల్ ప్లాట్‌ఫారమ్, బ్లాక్‌బక్ యాప్‌ను అందిస్తుంది. 2024 ఆర్థిక సంవత్సరంలోదేశంలోని 963,345 ట్రక్ ఆపరేటర్లు ప్లాట్‌ఫారమ్ ద్వారా తమ వ్యాపారాన్ని నిర్వహించారు.

ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ ఓవర్

న్యూఢిల్లీ, నవంబరు 22: ప్రభుత్వ రంగ సంస్థ ఎన్‌టిపిసి అనుబంధ ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీ ఐపీఓ పూర్తిగా సబ్‌స్క్రిప్షన్ అయ్యింది. చివరి రోజైన నేటితో సబ్‌స్క్రిప్షన్ గడువు ముగిసినందున మధ్యాహ్నానికే పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకోవడం, మొత్తం రూ.10వేల కోట్ల ఐపీఓలో మధ్యాహ్నం 12.30 గంటల సమయానికి అందుబాటులో ఉంచిన 56 కోట్ల షేర్లకుగానూ 68కోట్ల షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. మొత్తంగా 1.22రెట్లు సబ్‌స్క్రిక్రైబ్ అయ్యింది. 16 లక్షల దరఖాస్తులు వచ్చాయి. క్యూబాబీ కోటా 1.02రెట్లు సబ్‌స్క్రైబ్ అవగా, ఎన్ఐఐ కోటా 48 శాతం మాత్రమే సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. ఇక రిటైల్ కేటగిరీలో అత్యధికంగా 2.98 రెట్లు బిడ్లు దాఖలయ్యాయి. ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.3,960 కోట్లను కంపెనీ సమీకరించింది. పూర్తి తాజా షేర్ల జారీ ద్వారా ఈ పబ్లిక్ ఇష్యూలో ధరల శ్రేణిని రూ.102రూ.108గా కంపెనీ నిర్ణయించింది. ఈఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను రుణాలు, ముందస్తు చెల్లింపులకు వినియోగించనున్నారు. మరికొంత మొత్తం సాధారణ అవసరాలకు వినియోగించబడిన కంపెనీ ప్రదర్శన.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.